జగనన్న అమ్మ ఒడి
వరుసగా నాలుగో ఏడాది... 2022-23 విద్యా సంవత్సరానికి..
పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000 ఆర్థిక సాయం..
10 రోజులపాటు పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,392.94 కోట్లు జమ..
తద్వారా 1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న 83,15,341 మంది విద్యార్థులకు లబ్ధి..
నేడే పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం లో బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



జగనన్న అమ్మ ఒడి
నేడు అందిస్తున్న రూ.6,392.94 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "జగనన్న అమ్మఒడి" అనే ఈ పథకం క్రింద మాత్రమే జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి రూ.26,067.28 కోట్లు..



epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, , KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148, పేజీలు : 12 వెల : 6.50


చదువులే పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి..
చదువులకు చేసే ఖర్చంతా రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడే..
పిల్లలను మీరు బడులకు పంపండి.. వారిని చదివించే బాధ్యత నాది.. - మీ ముఖ్యమంత్రి

వరుసగా నాలుగో ఏడాది... 2022-23 విద్యా సంవత్సరానికి..

# జగనన్న అమ్మ ఒడి

...బతుకులు మార్చే గుడి

10 రోజులపాటు పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,392.94 కోట్లు జమ..
తద్వారా1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న 83,15,341 మంది విద్యార్థులకు లబ్ధి ..
నేడే పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం లో బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..

1. పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000 ఆర్థిక సాయం.. 1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ..

2. నేడు అందిస్తున్న రూ.6,392.94 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "జగనన్న అమ్మఒడి" అనే ఈ పథకం క్రింద మాత్రమే జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి రూ.26,067.28 కోట్లు..



3. పేదరికమే అర్హతగా కుల, మత, ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఏ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకైనా పారదర్శకంగా, లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో లబ్ధి..

4. అదే రాష్ట్ర బడ్జెట్, అదే అధికార యంత్రాంగం.. మారిందల్లా పాలకుడే.. నాయకుడు చిత్తశుద్ధి కలవాడైతే పాలన ఎంత మెరుగ్గా ఉంటుందో నిరూపిస్తూ.. ఒక్క విద్యా రంగంలో కేవలం ఆ విద్యా సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో చేసిన వ్యయం అక్షరాలా రూ. 66,722.36 కోట్లు..

5. పాఠశాలల్లో డ్రాపౌట్స్ సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే మంచి ఉద్దేశ్యంతో అమ్మ ఒడి పథకానికి కనీసం 75% అటెండెన్స్ ఉండేలా నిబంధన.. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపి, కనీసం 75% హాజరు ఉండేలా తల్లులు బాధ్యత తీసుకోవాలి.. అప్పుడే విద్యా రంగంలో మన ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాల లక్ష్యం నెరవేరుతుంది..

6. 2018లో ప్రాథమిక విద్యా స్థాయిలో జీఈఆర్ జాతీయ సగటు 99.21 శాతంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లో ఇది 84.48 శాతానికి పరిమితమైన దుస్థితి.. అప్పుడు దేశంలోని 29 రాష్ట్రాలలో అట్టడుగు స్థానం మనది.. అయితే నాలుగేళ్లలో జగనన్న ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిన సంస్కరణల వల్ల 84.48 శాతంగా ఉన్న జీఈఆర్ 100.8 శాతానికి చేరింది. 10 -12వ తరగతిలో ఉత్తీర్ణత సాధించని వారు తిరిగి క్లాసులకు అటెండ్ అయ్యే అవకాశం కల్పిస్తూ వారికి సైతం అమ్మఒడి అందించేందుకు నిర్ణయం.. తద్వారా జీఈఆర్ మరింత మెరుగుపడే అవకాశం..

మన బడి "నాడు-నేడు" ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలు చిరకాలం విద్యార్థులకు అందాలన్న తపనతో... A stitch in time saves nine - అన్న సామెతను స్ఫూర్తిగా తీసుకొని ఏవైనా చిన్న రిపేర్లు సమయానికి వెంటనే పట్టించుకోకపోతే మరింత పెద్దవై కల్పించిన మంచి సౌకర్యాలు పనికిరాకుండా పోతాయని, ఆ పరిస్థితి రాకుండా అప్పటికప్పుడే సరిచేయాలనే సదుద్దేశ్యంతో అమ్మ ఒడి నిధుల నుండి నాడు-నేడులో అభివృద్ధి చెందిన ఆ తల్లుల పిల్లలు వెళ్లే స్కూళ్ల బాగుకోసం "స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్" (SMF) కు రూ.1,000 జమ చేస్తున్నాం..





స్కూళ్లలో మంచి టాయిలెట్స్ లేక ఆడపిల్లలు బడులు మానేసే దుస్థితి మారుస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ "నాడు-నేడు" ద్వారా నిర్మించిన బాలికల ప్రత్యేక టాయిలెట్‌లు, ఇతర టాయిలెట్ల మెయింటెనెన్స్ కొరకు.. డ్రాపౌట్స్‌ను తగ్గించడంతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మ గౌరవం నిలబెట్టాలనే మంచి ఉద్దేశ్యంతో అమ్మ ఒడి పథకం నిధుల నుండి మన పిల్లలు చదివే మన బడుల "టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్" (TMF) కు రూ.1,000 జమ చేస్తున్నాం.. ఈ టాయిలెట్లు ఎప్పుడూ ఇదే విధంగా మెయింటెన్ అయ్యేలా ఉండాలన్న తపనతో..

..నిర్వహణలో ఏవైనా లోపాలుంటే హక్కుగా అడిగే పరిస్థితులను తల్లులకు కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో జవాబుదారీతనం పెరిగేలా "స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్", "టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్"ల నిర్వహణ బాధ్యత కూడా హెడ్ మాస్టర్లు, పేరెంట్స్ కమిటీలకే అప్పగింత..

"జగనన్న అమ్మ ఒడి" లబ్ధి అందుకోవడంలో ఏమైనా ఇబ్బందులుంటే
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి →

దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాలుగో విడత "జగనన్న అమ్మ ఒడి" నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని 28 జూన్, 2023 ఉదయం 10 గంటలకు కురుపాంలో బటన్ నొక్కి ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# దేశంలో ఎక్కడా లేని విధంగా, దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలు..



## కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా..

## డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ..

**బైజూస్ కంటెంట్‌తో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (IFP), స్మార్ట్ టీవీలు..**



- డిజిటల్ విధానంలో బోధన దిశగా నాడు- నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన /చేస్తున్న పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా, బైజూస్ కంటెంట్ తో కూడిన 62,000 పైచిలుకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ తో డిజిటల్ క్లాస్ రూమ్స్.. ఇంగ్లీష్ ల్యాబ్‌లు నిర్మిస్తూ, 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఉండేలా 3 దశల్లో దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు కూడా ఏర్పాటు దిశగా అడుగులు..




**ఉచిత టాబ్‌లు, బైజూస్ కంటెంట్ తో..**

- పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్ లైన్‌లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత టాబ్ ల పంపిణీ.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది ఉపాధ్యాయులకు రూ. 685.87 కోట్ల ఖర్చుతో 5,18,740 టాబ్ ల పంపిణీ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న..
- 4 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా బైజూస్ కంటెంట్.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా బైజూస్ కంటెంట్.. బీఎస్ఎన్ఎల్, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా 45,000 పాఠశాలల్లో ఇంటర్‌నెట్ అందించేందుకు చర్యలు..

**టోఫెల్ సర్టిఫికెట్లు..**

- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో దీన్ని ప్రవేశపెడుతూ తర్ఫీదు ఇస్తూ టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్, ఇంటర్ లో టోఫెల్ సీనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..




## ఇంగ్లీషు మీడియం విద్య
**CBSE సిలబస్ తో అనుసంధానం**



పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన.. సీబీఎస్ఈ తో సిలబస్ అనుసంధానం..
ఇంగ్లీష్ ల్యాబ్స్ ఏర్పాటు..
బైలింగువల్ టెక్స్ట్ బుక్స్ (ఒక పేజీలో తెలుగు, మరో పేజీలో ఇంగ్లీష్),
ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు - తెలుగు డిక్షనరీ..

## 3వ తరగతి నుండి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ ..

గతంలో 1 నుండి 5వ తరగతి వరకు 18 సబ్జెక్టులు ఒకే టీచర్ బోధించే దుస్థితి..
1 నుండి 5 తరగతుల వరకు చదివే అందరు పిల్లలని ఒకే దగ్గర కూర్చోబెట్టి పాఠాలు చెప్పే పరిస్థితి..
నేడు ఆ పరిస్థితిని సమూలంగా మారుస్తూ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం
3వ తరగతి నుండే ప్రతి సబ్జెక్టును ప్రత్యేక టీచర్ బోధించే విధంగా ఏర్పాటు..

# తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్లలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
| **జగనన్న అమ్మ ఒడి**<br>పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067.28 | లేదు |
| **జగనన్న విద్యా కానుక**<br>ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్‌బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,366.53 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| **జగనన్న గోరు ముద్ద** (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..)<br>సంవత్సరానికి దాదాపు రూ.1,800 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్.. ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| **పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ / రెండో దశ**<br>మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్)<br>22,344 (స్కూల్స్) | 3,669.00<br>8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| **వైఎస్సార్ సంపూర్ణ పోషణ**<br>ఏటా రూ.1,800 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| **స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)**<br>ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32.00 | లేదు |
| **డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ...**<br>8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో టాబ్‌లు.. | 5,18,740 | 685.87 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ<br>**జగనన్న విద్యా దీవెన**<br>పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 10,636.67 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| **జగనన్న వసతి దీవెన**<br>వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,275.76 | |
| **జగనన్న విదేశీ విద్యా దీవెన**<br>వరల్డ్ QS, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్లు ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| **వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా**<br>చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 16,668 | 125.50 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్లు వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | | రూ. 66,722.36 కోట్లు | |

శ్రీ. బొత్స సత్యనారాయణ. విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హాయ్ గత వారం రోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148, పేజీలు : 12 వెల : 6.50


ఢిల్లీ సీఎం భవనం ఖర్చుపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు 5లో

దీపావళిని సెలవుదినంగా ప్రకటించిన న్యూయార్క్

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

## పసిపిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నియంత్రణకు కార్యాచరణ

## తొమ్మిది వ్యాక్సిన్‌లకు మరొకటి అదనం

## న్యుమోనియా నుండి రక్షణకు చర్యలు: సీఎం జగన్



**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** చిన్న పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. విలేజీ క్లినిక్‌లనుంచి పిల్లలకు టీకా మందులు అందించేందుకు క్రమ పద్దతులు పాటిస్తుంది. అప్పుడే పుట్టిన శిశువుకు సైతం రోగనిరోధకశక్తిని వృద్ధిత చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమం ఆరోగ్యకార్యకర్తలు, ఇతర నిర్దేశిత సిబ్బంది అంకితభావంతో నిర్వహించాలని సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. ముఖ్యంగా ఇటీవల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తున్న న్యూ మోనియా నియంత్రణపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ సమస్య తలెత్తకుండా పిల్లలకు నిర్దేశిత చార్ట్‌ను అందించేందుకు వ్యాక్సిన్ అందించాలని సీఎం జగన్ అధికారులకు సూచనలు జారీ చేసారు. పిల్లలకు పుట్టిన వెంటనే అందించే వ్యాక్సిన్ దగ్గర నుంచి క్రమ తప్పకుండా ఆయా ఆరోగ్య సమ స్యలు, జబ్బులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు ముందుస్తుగానే నియంత్రించే వ్యాక్సి షన్ ప్రక్రియను క్రమపద్దతిలో నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేయాలని ఏపీ పభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి నిర్దిష్ట వయ స్సులోపలే తొమ్మిది వ్యాక్సినేలు అందిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం వైద్యఆరోగ్య శాఖను ఆదేశించారు. వీటితో పాటుగా పిల్లల్లో న్యూమోనియా మరణాల నివారణకు 10వ వ్యాక్సినేషన్ అందజేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. పిల్లల్లో న్యుమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజ్యుగట్ వ్యాక్సిన్‌ను (పిసివి) ఇవ్వనున్నట్లు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికల అనంతర ప్రగతిని సీఎం అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యల శాస్త్రీయంగా అమలు చేయాలన్నారు. ఇప్పటి వరకు పిల్లలకు 9రకాల వ్యాక్సిన్లు అందిస్తున్న వాటికి కొత్తగా న్యూమోకోకట్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్లు అందించాలన్నారు, కొత్తగా న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్ కచ్చితంగా పిల్లలకు ఇవ్వాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాల్సిందిగా సిఎం జగన్ సూచించారు. విలేజ్, వార్డు క్లీనిక్‌లు ఏర్పాటైన తర్వాత అక్కడి నుంచి పిల్లలకు సమర్ధవంతంగా వ్యాక్సినేషన్ అందించాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు, పీడియాట్రిక్ సింప్టమ్స్(పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాధమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్నచోట పిల్లలకుచికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులం ≫7



మంగళవారం మధ్యప్రదేశ్‌లోని రాణికమలాపతి రైల్వేస్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# రెండు చట్టాలతో ఒకదేశం నడవదు

## ఉమ్మడి శిక్షాస్మృతిపై ప్రధాని మోడీ 7లో

## ముస్లిందేశాలే ట్రిపుల్ తలాక్‌ను నిషేధించాయి



కృష్ణానదిలో ప్రయాణిస్తున్న మంత్రులు సురేష్, అంబటి రాంబాబు

# నల్లమల సాగర్‌కు త్వరలో నీళ్లు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమైనంత వరకు పూర్తి చేసి త్వరలోనే నల్లమల సాగర్‌కు నీళ్లు అందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఇంజినీరింగ్ చీఫ్ సి.నారాయణరెడ్డిలతో కలిసి సాహసోపేతంగా శ్రీశైలం డ్యాం కృష్ణానదిలో ప్రయాణించి కొల్లం వాగు ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా వెలిగొండ ప్రాజెక్టు హెడ్‌రెగ్యులేటర్ వద్ద మొదటి సొరంగంలోపల నుంచి పెద్దదోర్నాల మండలం కొత్తూరు మొదటి టన్నలన ఎగ్జిట్ పాయింట్ నుండి బయటకు వచ్చారు. దీంతో 18.8 కిలోమీటర్లు సొరంగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రాంబాబు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పథకంలో వెలిగొండ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారని ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ≫7

### 5 రోజుల పనిదినాలు

# యేడాది పొడిగింపు

## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత పరిధిలో రాష్ట్ర సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచి కబురు తెలిపింది. వారికి ఇప్పుడు అమలవుతున్న పని దినాలు వారానికి ఐదు రోజులను మరో యేడాది పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు, అసెంబ్లీ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఎప్పటి మాదిరిగానే విధుల సమయం ఉదయం 10గంట నుంచి సాయంత్రం 5,30గంటల వరకు ఉంటాయని ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఐదు రోజుల పనివిధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ఉద్యోగుల సంఘం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్‌ను ఆయన కార్యాలయానికి వెళ్ళి ఇటీవల అభ్యర్ధించారు. అందుకు సీఎం సూత్రప్రాయంగా అంగీకరించారు. వాస్తవానికి ప్రస్తుతం అమలులో ఉన్న ఈ విధానం నేటి అంటే మంగళవారంతో ముగుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి బుధవారం నుంచి మరోయేడాది వరకు ఉద్యోగులకు ≫7

# ఆలయ పాలనలో సంస్కరణలు

## కొత్త ఆలయాల నిర్మాణం సిజిఎఫ్ నిధులతో

## ప్రిఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకు చెక్

## మూడు నెలలకోసారి ఆలయ సిబ్బంది అంతర్గత బదలీలు

## రూ.120కోట్లతో ఇంద్రకీలాద్రి అభివృద్ధి

## డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆలయాల పాలనా వ్యవహారాల్లో పలు కీలక సంస్కరణలను చేసినట్లు ఏపీ ఉప ముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ప్రీ ఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకి చెక్ పెట్టామన్నారు. మంగళవారం ఆయన ఏపీ పబ్లిసిటీ పాయింట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయాల్లో ప్రతీ మూడు నెలలకు సిబ్బంది అంతర్గత బదిలీలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆలయాల్లో ఆభరణాలపై రూ.450 కోట్లు సీజీఎఫ్ నిధులతో గత నాలుగేళ్ళగా కొత్త ఆలయాల నిర్మాణాలకు, పురాతన ఆలయాల పునరుద్ధరణ చేపట్టామన్నారు. తాను మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించిన గత ఏడాది కాలంలో పురాతన ఆలయాల పునరుద్ధరణ, కొత్త ఆలయాల నిర్మాణాల కోసం రూ.270 కట్ల సీజీఎఫ్ నిధులు విడుదల చేసామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో 1917 ఆలయాలు మంజూరు చేసామన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి అధికారులతో కీలక సమీక్షను నిర్వహించా మన్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను అనుసరించి విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి మంజూరు చేసిన రూ.70 కోట్లుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాన కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాదం పోటు తయారీ, ప్రసాద కౌంటరు, స్టాక్ పాయింట్‌ను రూ.27 కోట్లుతో ఒకే భవనంగా నిర్మిస్తున్నా మన్నారు. రూ.30 కోట్లతో అన్నదాన భవనాన్ని నిర్మిస్తున్నా మన్నారు. రెండు ఫ్లోర్లుగా అన్నదాన భవనం, ఒకే సారి 1500 నుంచి 1800 మంది అన్న ప్రసాదం స్వీకరించే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని తట్టుకునేలా రూ.20కోట్ల అంచనాలతో అదనంగా క్యూలైన్ల కాంప్లెక్స్ ఎక్‌టెన్షన్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ వారంలో టెండర్లు పిలుస్తున్నామని రూ.28 కోట్లతో స్టెయిర్ కేస్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా నిర్వహించడానికి వీలుగా రూ.6కోట్లతో పూజామండపం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందు కోసం జూలై రెండవ వారంలో టెండర్లు పిలుస్తున్నామన్నారు. విజయవాడలోనే అమ్మవారి దేవాలయంలో ఒక మెగా వాట్ సోలార్ ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీఎం జగన్ మంజూరు చేసిన రూ.70కోట్లలో ఇప్పటికే దాదాపు రూ.14.70కోట్ల పనులు పూర్తయినట్లు తెలిపారు. రూ.120 కోట్లు ఆలయ నిధులతో విజయవాడ ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో రూ.75కోట్లుతో క్యూకాంప్లెక్స్ నిర్మాణం, రూ.35 కోట్లుతో శ్రీశైలం మాడవీధులలో 750 మీటర్లు పొడువుతో సాల మండపాలు నిర్మాణం, శ్రీకృష్ణదేవరాయల కాలంలో సాల మండపాల నిర్మాణాలు జరిగాయన్నారు మళ్ళీ సీఎం జగన్ హాయంలో నిర్మించబోతున్నామన్నారు. కాణిపాకంలో రూ.3.60 కోట్లతో అన్నదానం కాంప్లెక్స్, రూ.4 కోట్లుతో క్యూ కాంప్లెక్స్ నిర్మాణాలు, శ్రీవాణి ట్రస్టుపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ట్రస్టుపై వచ్చిన నిధులని ధర్మ ప్రచారం, ఆలయాల నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు.

**పవన్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువ**

జనసేన నేత పవన్ కల్యాణ్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువగా ఉందని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారా ≫7


# హైకోర్టు విచారణకు హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్ పెనాల్టీపై వివరణను ఇచ్చేందుకు ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హైకోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా కోర్టు వచ్చిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్ పెనాల్టీపై వివరణ ఇచ్చారు. నిర్దిష్ట గడువులోగా బీఈడీ స్పాట్ అడ్మిషన్లను ర్యాటిఫికేషన్ చేయించుకుంటే ఒక్కోవిద్యార్థి రూ.రెండు వేలు చెల్లించాలనే అంశంపై స్పష్టతను ఇచ్చారు. బీఈడీ కాలేజీల యాజమాన్యాలలో క్రమశిక్షణ తీసుకొచ్చేందుకు ఈ నిబంధన తీసుకొచ్చామన్నారు. గడువులోగా ర్యాటిఫికేషన్ చేయించుకుంటే ఒక్కో విద్యార్థి తరపున రూ.రెండు వేలు చెల్లించాలని సంబంధిత కాలేజీలకు స్పష్టం చేసామన్నారు. ఇందుకు హైకోర్టు న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు స్పందిస్తూ ఉన్నత విద్యామండలి ఇచ్చిన ప్రోసీడింగ్స్‌లో స్పష్టతలేదని వ్యాఖ్యానించారు. వీటిని పరిశీలిస్తే విద్యార్థులే జరిమానా చెల్లించాలనే అర్థంవస్తుందన్నారు. దాంతో యాజమాన్యాలు విద్యార్థుల నుంచి పెనాల్టీ సొమ్ము వసూలు చేసే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత ప్రోసీడింగ్స్‌ని సవరించాలని ఉన్నత విద్యామండలికి సూచించారు. బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్‌పై యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని అభియోగిస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈఅంశంపై ఏపీఉన్నత విద్యామండలి చైర్మన్ నేరుగా హైకోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# వైఎస్సార్సీ సర్కార్‌కు చరమాంకం

## నాలుగేళ్లుగా మాలలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి..

## టిడిపితోనే బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవం: అచ్చెన్నాయుడు



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడును సత్కరించిన నేతలు, కార్యకర్తలు

**గుంటూరు, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించిన తర్వాతే బడుగు, బలహీనవర్గాలకు ఆత్మగౌరవం, మర్యాద దక్కిందని ఎపి తెదేపా అధక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు హక్కులను కల్పించారని, కానీ స్వాతంత్ర్య వచ్చాన 35 ఏళ్ల దేశంలో రాజ్యాంగం సరిగా అమలు కాలేదన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కు కూడ గతంలోగౌరవం దక్కని పరిస్థితి అన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నపుడు అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చి గౌరవించారని అన్నారు. మంగళవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని వ్యతిరేకించి అంటరాని తనాన్ని నిర్మూలించిన ఘనత చంద్రబాబుడు నాయుడుకే దక్కిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి 18 సిఫార్సులు అమలు చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచ ఏసి దళితులకు విద్యనందించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కాగా రాష్ట్రంలోని అన్నికులాలు, వర్గాలను గౌరవించే పార్టీ తెదేపా అని చెబుతూ, జనాభా ప్రాతిపదికన దళిత వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా , రాజకీయంగా సమాన అవకాశం కల్పించాలని చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామన్నారు. తెదేపా నిజాయితీని నిరూపించుకుంటామని అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఎన్నికల్లో దళితులు గంపగుత్తగా జగన్‌కు ఓట్లు వేసి గెలిపించారని, ఇపుడు కూడ ఆవర్గాలు తనకే ఓట్లు వేస్తాయన్న భావనలో జగన్ ఉన్నారన్నారు. దళితుల్లో చైతన్యం పెరిగిందని, జగన్‌ను ఎపుడు గద్దెదించుదామా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని ≫7



ఆసుపత్రిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న టిడిపి నేత మాలేపాటి

# కావలి ఉద్రిక్తం

## రెండు పార్టీల మధ్య ఘర్షణలు

## మారణాయుధాలతో దాడులు

## ఏడుగురికి తీవ్ర గాయాలు

## వెంగయ్యగారిపాలెంలో పోలీసు పికెట్

**కావలి(నెల్లూరు) జూన్27 ప్రభాతవార్త:** టిడిపి సానుభూతిపరులపై మారణాయుధాలతో వైసిపి నేతలు చేసిన దాడులు తీవ్రసంచలనం సృష్టించింది. ఈ దాడుల్లో పదమూడు మంది గాయాలపాలు కాగా ఏడుమందికి తలలు పగిలాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కావలి మున్సిపాలిటి పరిధిలోని వెంగయ్యగారిపాలెంలో సోమవారంరాత్రి జరిగిన మారణాయుధాలతోదాడి కావలి ప్రాంతంలో భయానక వాతావరణంతోపాటు తీవ్ర సంచలనం సృష్టించింది. ఒక్కసారిగా వెంగయ్యగారిపాలెం బాధితుల ఆర్తనాదాలతో దద్దరిల్లింది. దాడుల్లో గాయపడ్డవారందరిని కావలి ఏరియా వైద్యశాలకు, నెల్లూరుకు తరలించారు. కావలి ఏరియా వైద్యశాల బాధితులతో వెంగయ్యగారిపాలెం జనంతో కిక్కిరిసి పోయింది. వెంగయ్యగారిపాలెంలో పోలీసు పికెట్‌నుఏర్పాటు చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు ≫7

# ఆధ్యాత్మికనగరంలో సుందరంగా రేణిగుంట బిటిరోడ్డు 6లో

వార్త

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.

-హాలిఫాక్స్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బందిఉంది. ఎన్నో నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండుకాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నాయి. మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతున్నా, ఎంతో హడావుడి చేసి కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా, అవేమీ ఆగడంలేదు. సరఫరా అవుతున్న దాంట్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదనేది కాదనలేని వాస్తవం. తాజాగా హైదరాబాద్‌లో హాలివుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరిపట్టుబడ్డాడు. ఈ నెల పద్నాలుగున హైదరాబాద్ శివారులోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో దాదాపు ఎనభైగ్రాములకుపైగా కొకైన్ తోసహా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఆయనవద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్ మొబైల్ డేటాలో లభ్యమైన సమాచారం ఆధారంగా సినీ, రాజకీయ క్రీడారంగానికి చెందిన పలువురితో ఉన్న సంబంధాలు దర్యాప్తులో వెలుగుచూసినట్లు సమాచారం. ఇప్పటివరకు ఆ టెలిఫోన్‌కు సంబంధించి 200 మందికిపైగా పేర్లు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూడగా డజన్ మందికిపైగా ఆయన డ్రగ్స్ అమ్మినట్లు దర్యాప్తు అధికారులు కనుగొన్నట్లు చెప్తున్నారు. ఈ సందర్భంగా కొందరు సినీ నటీనటుల పేర్లు వెల్లడికావడంతో వారు పత్రికాముఖంగా ఆ వార్తలను ఖండించారు. హైదరాబాద్‌లో ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడింది. ఒక్కసారి అయితే అప్పటి పోలీసు కమిషనర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌పెట్టి కొందరి ప్రముఖుల పేర్లున్నాయని, ఆధారాలు లభించగానే వెల్లడిస్తామని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆకేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్‌కేసుకు సంబంధించి సినీ ప్రముఖులను తమ కార్యాలయాలకు పిలిపించి ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు చేశారు. పెద్దఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఆకేసు కూడా ఏమైందో తెలియదు. ఒక్క తెలంగాణలోనే కాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. గత యేడాది చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ దాదాపు ఏడెనిమిది వందల కోట్లు ఉండవచ్చునని అధికారవర్గాలే చెపుతున్నాయి. అంతకుముందు యేడాది ఏప్రిల్ నెలలో కేరళ సమీపంలోని అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనంచేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగు వేలకోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా వేశారు. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నదికాదు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో బయటపడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నదే. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణాపంపిణీ చేస్తున బాగోతం ఇటీవల అసోంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్‌లాంటి రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్న విషయం అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ముంబాయి వంటి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారింది. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలి వస్తున్నాయో అంచనాలకే అందవు. గంజాయి సాగులో దేశంలోనే తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలోఉన్నాయి. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో ముఖ్యంగా వర్షాకాలంలో విస్తృతంగా సాగు చేస్తున్నారు. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలోఉన్న అమాయక ముఖ్యంగా గిరిజన రైతుకూలీలపై కేసులు పెడుతున్నారు. ఇటు గంజాయి కానీ, అటు అత్యంతవిలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యధాతథంగా కొనసాగించుకుంటున్నారు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నది. స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మత్తు వల్ల జరిగే కష్టనష్టాల గూర్చి మూడురోజులపాటు హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో విద్యార్థులు ఈవైపు మొగ్గు చూపుతున్నారని అందులో విద్యార్థినీలు అధికశాతం ఉన్నట్లు ఉన్నత పోలీసుఅధికారి ఈ సదస్సులో వెల్లడించడం మరింతగా ఆందోళన కలిగించే అంశం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు వారి వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవాలి.



మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.

జిడ్డు కృష్ణమూర్తి



శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.

హెర్మన్ మెల్‌విల్

## ప్రజావాక్కు



### ఉచిత సీట్లు కేటాయించాలి

ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 20 శాతం ఉచిత సీట్లు ఎటువంటి రుసుము తీసుకోకుండా విద్యార్థులకు కేటాయించాలని విద్యాహక్కుచట్టం 2009చెప్తోంది. ఇందులో పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలనే తారతమ్యం లేకుండా ఈ సీట్లు కేటాయించాలి. దాన్ని సమగ్రంగా అమలుపరిచి పిల్లలకు 20శాతంసీట్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా చట్టంపరిరక్షించడం, పిల్లలకు విద్యను అందించినట్లు అవుతుంది. అయితే విద్యాచట్టాన్ని రాష్ట్రంలోని ఆయా ప్రైవేట్, కార్పొరేట్‌స్కూళ్లు ఏమాత్రం అమలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. చట్టంలోని అంశాలు, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకునే అధికారం విద్యాశాఖకు ఉంది. అందులో భాగంగా చట్టాన్ని అమలుపరచని ఆయా స్కూళ్ల అనుమతులు రద్దు చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఆల్ ఈజ్ వెల్

ఆల్ ఈజ్ వెల్ అనేది అందమైన అబద్ధం. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరూ ఆనందంగా ఉన్నారు అని ఇస్తున్న సర్వేల్లో నిజాయితీ నిబద్ధత ఉండదు. మాట తప్పను మడమ తిప్పను అన్నమాట ప్రకారం ఉద్యోగుల సిపిఎస్ బదులుగాజిపిఎస్ ప్రవేశపెట్టాలని ఆలోచన. హెచ్‌ఆర్‌ఏ తగ్గించడం, డిఏలు ఇవ్వకపోవడం రెగ్యులర్ పోస్టులలో రిటైర్మెంట్ వేకెన్సీలో ఉద్యోగులను నియమించకుండా త్రిశంకుస్వర్గంలాంటి విలేజ్‌వార్డ్ సెక్రటరీలు వలంటీర్‌వ్యవస్థ గందరగోళాన్ని అయోమయాన్ని తెచ్చిపెడుతూ ఉన్నది. భజనదారుల భజంత్రీల వల్ల నిజాలు పాలకులకు తెలియకుండాపోతాయా?. ముఖ్యంగా ఉద్యోగులు చాలా అసంతృప్తితో ఉన్నారు. విద్యావ్యవస్థ మరీ దారుణంగా ఉంది. వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారు ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### దేశానికి సేవ చేయాలి

ఇటీవల కాలంలో మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకువెళ్లి ఉద్యోగాలు చేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాటయోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన, మానప్రాణాలు పోగొట్టుకున్నారు. దేశ పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు చేయడం ఆపివేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఉద్యోగాల విప్లవం ఎక్కడ?

2021జూన్ నెలలో ఉద్యోగాల విప్లవం పేరిట ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేసింది. ఇందుకోసం కోట్లు ఖర్చుపెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేయించింది. ప్రభుత్వంఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలువేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలులేవు. అది ఒక జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు. గ్రూప్ 2 ఉద్యోగాలు 2021 సంవత్సరం ఆగస్టులోనే విడుదల కావాలి. కానీ ఇప్పటివరకు కూడా అవి విడుదలకాలేదు. కానీ ప్రభుత్వంమాత్రం ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించుకుంది.

-పాలేగార్ శ్రీరాములనాయుడు, కర్నూల్

### అన్నదాతకు నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్నివిత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదునుచూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది. ఇప్పుడు అన్నదాతలకునకిలీ పత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్ల ద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూఉన్నాయి. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు యేటా నకిలీవిత్తనాల దందాపై నిఘా పెడుతున్నా అక్రమార్కులు పొరుగురాష్ట్రాల నుంచి వివిధ జిల్లాలోని గ్రామాలకు ఏజెంట్ల ద్వారా చేరుస్తూనే ఉన్నారనే ఆరోపణలున్నాయి. నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. అదే 2003 డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్‌కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయకారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైన వారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది. ఇది న్యాయపరమైన అంశం. ఇట్టి విషయాన్ని ఎవరికి చెప్పాలోతెలిసినా చేతకానితనం వెంటాడుతుంది.

-సి.శేఖర్, పాలమూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విపక్షాల ఐక్యత సాధ్యమేనా?

*దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్నిరాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్టవేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టువిడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధారపడిఉంది. 2024లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకేకాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలాకాకుండా మరొకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు.*



డాక్టర్ తిరుణహరిశేషు

మరొక 11 నెలలో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగబోతున్నాయి. వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతాపార్టీని మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించకుండా అడ్డుకోడానికి యూపిఏ భాగస్వామ్య పక్షాలతోపాటు భావ సారూప్యత మరికొన్ని విపక్షాలు ఒక కూటమిగా ఏర్పడాలనే రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నట్లుగా కనపడుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఎదుర్కోవడానికి బలమైన జాతీయ ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేయడానికి గత కొంతకాలంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశానికి ఆరుగురు ముఖ్యమంత్రులతోపాటు 17 పార్టీలకు చెందిన 32మంది నాయకులు హాజరై భవిష్యత్తు ప్రణాళికలపై బిజెపిని ఎదుర్కొనే రాజకీయ వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశంలో చిన్న చిన్న బేధాభిప్రాయాలు వ్యక్తమైనా బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొని ఓడించాలనే విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే విపక్షాల అస్తిత్వానికి ప్రమాదం ఉందనే విషయం విపక్ష పార్టీలకు కూడా తెలుసు. కాబట్టి ఎలాగైనా కలిసికట్టుగా మోడీని ఎదుర్కొని విజయం సాధించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మోడీ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న సమయంలోనే దేశంలోని 17పార్టీలకు చెందిన విపక్ష నేతలు పాట్నాలో మోడీని ఓడించడానికి ఐక్యతారాగం వినిపించడం రాజకీయంగా పెద్ద దుమారాన్నే లేపింది అనిచెప్పాలి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. కాబట్టి ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి లోక్‌సభ ఎన్నికలలో రాజకీయంగా కలిసివస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, బిజెపిలు ముఖాముఖి తలపడుతుంటే తెలంగాణ మిజోరంలలో మాత్రం అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ మిజో నేషనల్ ఫ్రంట్ లాంటి ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉన్నది కాబట్టి గతంలో గెలిచిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లను నిలబెట్టుకుని తెలంగాణలో గెలిస్తే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలపడి లోక్‌సభ ఎన్నికల నాటికి తన బలాన్ని పెంచుకోగలుగుతుంది. అదే సమయంలో బిజెపికి ఆ మేరకు నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలలో 82 లోక్‌సభ స్థానాలు ఉంటే 65 లోక్‌సభ స్థానాలలో బిజెపినే విజయం సాధించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కానీ లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘోరమైన ఓటమిని చవిచూసింది.

ఈ మూడు రాష్ట్రాలలో 65 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపి 61 లోక్‌సభ స్థానాలు గెలిచింది. కాంగ్రెస్‌ఈ రాష్ట్రాలలో అధికారంలో ఉండి కూడా లోక్‌సభ ఎన్నికలలో దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి ఈ రాష్ట్రాలలో రాబోయే శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ బలపడి బిజెపి బలహీనపడుతుంది. 13 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే బలమైన పార్టీగా బిజెపి అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఓడించడం అంత తేలికైన విషయం కాదని బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలకు కూడా తెలుసు. కానీ గట్టిగా పోరాడితే బిజెపి అజేయ శక్తి ఏమీకాదని బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలు నిరూపించాయి. బలమైన మోడీని బిజెపిని ఎదుర్కోవడానికి విపక్షాల ఐక్యత సాధ్యమేనా? ఒకవేళ సాధ్యమైతే విపక్ష కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారు అనే



చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతికి బదులుగా ప్రధాని ప్రారంభించటాన్ని దేశంలోని 20 రాజకీయ పార్టీలు సంయుక్తంగా వ్యతిరేకించాయి. అలాగే రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన సందర్భంలో హిండెన్‌బర్గ్ నివేదిక సందర్భంగా అదానీపై వచ్చిన ఆరోపణల సందర్భంగా పార్లమెంటులో జరిగిన పరిణామాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కాదని ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లెఫ్టినెంట్ గవర్నర్‌కి అధికారాలు దాఖలు చేసే ఆర్డినెన్స్‌ని కేంద్రం తీసుకురావడం లాంటి అంశాలు కూడా విపక్షాల ఐక్యతకు దారితీసాయి. బిజెపికి వ్యతిరేకంగా జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు విషయంలో మొదట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చొరవ తీసుకున్నా పెద్దగా స్పందన రాలేదు. కానీ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఎన్డీయే నుండి వేరుపడి యుపిఏ పక్షాలతో జత కలిసిన తర్వాత విపక్షాల ఐక్యతకు నితీష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నట్లుగానే కనిపిస్తుంది. విపక్షాల ఐక్య కూటమికి నితీష్‌కుమార్‌ని కన్వీనర్‌గా నియమించడానికి అన్ని పక్షాలు అంగీకరించే అవకాశాలే కనిపిస్తున్నాయి. నితీష్ నాయకత్వం పట్ల కాంగ్రెస్ పార్టీకి కూడా పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. అందుకే పాట్నాలో నితీష్ అధ్యక్షతన నిర్వహించిన విపక్షాల కూటమి సమావేశానికి 17 పార్టీలు హాజరైనాయి. సిమ్లాలో జరగబోయే రెండవ సమావేశానికి విపక్షాల ఐక్యతపై అజెండాపై కొంతమేరకు స్పష్టత వచ్చే అవకాశంఉంది. నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్‌ల తర్వాత మరొకసారి జాతీయ రాజకీయాలలో బలమైన ఫ్రంట్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లేకుండా కూటమి సాధ్యంకాదు. ఒకవేళ ఏర్పడినా అది బలహీనంగా కనిపిస్తుంది అని మమతా బెనర్జీ అఖిలేష్ యాదవ్, కేజ్రీవాల్ లాంటి వాళ్లను ఒప్పించడంలో నితీష్ సఫలీకృతులైనారు. ఎన్నికల తర్వాత ఎన్ని కల నాటికి మరికొన్ని పార్టీలను విపక్ష కూటమికి చేర్చే రాజకీయ చాణిక్యం నితీష్‌కుమార్‌కి ఉంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాతకూటమి భాగస్వామ్య పక్షాలపై కెసిఆర్ జాతీయ రాజకీయాలలో పోషించబోయే పాత్రపై మరింత స్పష్టత వచ్చే అవకా శం లేకపోలేదు. భారతీయ జనతాపార్టీ మూడోసారి గెలుపు కోసం మోడీ చరిష్మానే నమ్ముకున్నట్లుగా కనిపిస్తుంది. మోడీ బ్రాండ్ ఇమేజ్ బిజెపిని గెలుపు తీరాలకు చేరుస్తుందని ఆ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై మోడీకి లభిస్తున్న ఆదరణ ఇటీవల మోడీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాని మోడీని ది బాస్ అనిపొగడ్తలతో ముంచెత్తటం, దేశంలో మోడీకి దీటైన నాయకుడు విపక్షాలకు లేకపోవడం, ఇప్పటికే దేశంలో 60 శాతానికిపైగా ప్రజలుమోడీ ప్రధానమంత్రిగా సరైనవ్యక్తి అని భావి స్తున్నారని సర్వేసంస్థలు చెప్పడం బిజెపి గెలుపునకు అనుకూలించే అంశాలే. ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో మోడీ మొదటిస్థానంలో ఉన్నారనిమార్నింగ్ కన్సల్ట్ లాంటి సంస్థలుచెప్పన్నాయి. గుజరాత్‌లో బిజెపిని గెలి పించిన మోడీ చరిష్మా కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పనిచేయ లేదు. కర్ణాటక ఎన్నికలలో బిజెపి గెలుపుకోసం మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా బిజెపి ఓటమిని అడ్డుకోలేకపోయారు. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి నాకు మరొక అవకాశం ఇవ్వండి అని మోడీప్రజల మనసులు గెలవడానికి ప్రయత్నించే అవకాశాలే స్పష్టంగా కనపడుతున్నాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో సునాయాసంగా గెలిచిన బిజెపికి మూడోసారి గెలుపు అంత సులభం కాదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న 17నుండి20 పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి 450లోక్‌సభ స్థానాలలో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టగలిగితే బిజెపి విజయాన్ని అడుకునే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ నితీష్‌కుమార్, మమతా బెనర్జీ స్టాలిన్ తేజస్వి యాదవ్ అఖిలేష్ యాదవ్ శరత్‌పవార్, ఉద్ధవ్‌ఠాకరేలు కలిసి 2024 లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటే బిజెపికి రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కాంగ్రెస్‌పార్టీ 100కిపైగా లోక్‌సభ స్థానాలు గెలవ గలిగితే అఖిలేష్ యాదవ్‌యూపిలో బిజెపి విజయాన్ని అడ్డుకోగలిగితే బిజెపి హ్యాట్రిక్ విజయానికి దూరం జరిగినట్లే. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్ట వేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టు విడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధార పడి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకే కాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలా కాకుండా మరొకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు.

# మెరుగుపడుతున్న జీవన ప్రమాణాలు

బి.మధు

ప్రపంచవ్యాప్తంగా 173 దేశాల్లో నెలకొన్న ప్రజారోగ్య వసతులు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక/వినోదాత్మక సంపదలు, విద్య, స్థిరత్వ ప్రజాపాలన, మౌలిక వనరుల కల్పన వంటి అంశాల్లో 173 దేశాల ప్రపంచ నగరాల నివాసయోగ్యత, దేశాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేసిన 'ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్, ఈఐయూ' సంస్థ గ్లోబల్ లివబిలిటీ ఇండెక్స్ లేదా ప్రపంచ నివాసయోగ్య సూచిక 2023' అనబడే నివేదికను ఇటీవల విడుదల చేసింది. కరోనా నిబంధనలు తొలగి, కల్లోల వాతావరణం సమసిపోవడంతో ప్రజాజీవితాలు పూర్వపు స్థితికిరావడం, విద్యాలయాలు వడివడిగా తెరుచుకోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు, నివాస యోగ్యతలు కొంతమేరకు మెరుగుపడినట్లు నివేదిక స్పష్టం చేసింది. అత్యంత నివాసయోగ్యమైన 173 విశ్వనగరాల జాబితాలో వియన్నా (ఆస్ట్రియా) నగరం 'సిటీ ఆఫ్ డ్రీమ్స్'గా పిలువబడుతూ ప్రథమ స్థానం దక్కించుకోగా తరువాత 2,3 స్థానాలకు కోపెన్‌హాగన్ (డెన్మార్క్), మెల్బర్న్ (ఆస్ట్రేలియా), సిడ్నీ ( ఆస్ట్రేలియా) నగరాలు దక్కించుకున్నాయి. తొలి 10 నివాసయోగ్య నగరాల జాబితాలో కెనడాకు చెందిన మూడు నగరాలు (7వస్థానంలో కాల్గరీ, 5వస్థానంలో వాంకోవర్, 9వ స్థానంలో టొరంటో) స్విస్‌కు చెందిన 2 నగరాలు (6వస్థానంలో జూరిచ్, 7వస్థానంలో జెనీవా) ఒసాకా (జపాన్)తోపాటు అక్లాండ్ (న్యూజిలాండ్) నగరాలు 10వస్థానంలో నిలిచాయి. నివాస యోగ్య జాబితాలో చివరన డమాస్కస్ (సిరియా), ట్రిపోలీ (లిబియా), అల్జియర్స్ (అల్జీరియా) నగరాలు 173, 172, 171 వరుస స్థానాల్లో నిలిచాయి. ఈ నగరాల్లో ప్రజాసంక్షోభాలు, తీవ్రవాదం, అశాంతియుత వాతావరణాల కారణంగా జీవన ప్రమాణాలు, నివాసయోగ్యతలో చిట్టచివరగా నిలిచాయనిస్పష్టం అవుతున్నది. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌కు 165వ స్థానం, కరాచీ (పాకిస్థాన్)కు 169వ స్థానం, ఢాకా (బంగ్లాదేశ్)కు 166వస్థానం దక్కాయి. ప్రపంచవ్యాప్త 173 దేశాల నివాసయోగ్యత సూచిక జాబితాలో ఇండియా54వస్థానం దక్కించుకోవడం కొంత ఊరటనిస్తున్నప్పటికీ మనదేశంలోని ఐదు మహానగరాలైన న్యూఢిల్లీ (141 ర్యాంకు) ముంబాయి (141 ర్యాంకు), అహ్మదాబాదు (147 ర్యాంకు) చెన్నై (144 ర్యాంకు) బెంగళూరు (148 ర్యాంకు) జాబితాలో కొంతవరకు చివరి ర్యాంకులను పొందడం అసంతృప్తికి కారణం అవుతున్నది. మన మహానగరాల్లో నెలకొని ఉన్న గాలి కాలుష్యం, వాహన రద్దీ, రోడ్డు వసతులు, ప్రజారవాణా లాంటి అంశాలు మన స్థానాలను చివరికి చేర్చుతున్నాయని అర్థం అవుతున్నది. అత్యంత ఉత్తమ జీవన ప్రమాణాలు కలిగిన 84 దేశాల జాబితాలో నెదర్లాండ్, డెన్మార్క్, స్విస్, లాక్జెంబర్గ్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, ఆస్ట్రియా, ఓమెన్, ఆస్ట్రేలియా, నార్వేదేశాలు తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో జపాన్ (13వస్థానం), యూఎస్ (17), కెనడా (25), సింగపూర్ (28), ఫ్రాన్స్ (30) స్థానాల్లో నిలిచి ఇతర దేశాలకు ఆదర్శంగా వెలుగుతున్నాయి. ఇండియాకు 54వ స్థానం దక్కగా చివరన 84వ స్థానంలో నైజీరియా, 83వ స్థానంలో బంగ్లాదేశ్, 81వస్థానంలో శ్రీలంక, 67వ స్థానంలో పాకిస్థాన్, 66వస్థానంలో రష్యా, 65వస్థానంలో చైనా, 59వస్థానంలో ఉక్రెయిన్ దేశాలు చోటు పొందాయి. ప్రపంచ ఇన్నొవేషన్ ఇండెక్స్ 2023లో 42వ స్థానం, క్లైమేట్ ఛేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో 8వస్థానం, యూఏఈ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 144వస్థానం, హెన్లీ ఇండెక్స్‌లో 84వస్థానం, వరల్డ్ హాపీనెస్ రిపోర్ట్‌లో 126వ స్థానం, ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో 108వ స్థానం, గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్‌లో 13వస్థానం, గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో 4వస్థానం, జీవన వ్యయ సూచికలో 138వస్థానం, ప్రపంచ క్రైమ్‌సూచికలో 77వస్థానం, హెల్త్‌కేర్ సూచికలో 45వస్థానం, కాలుష్య సూచికలో 31వస్థానం, స్థిరాస్తి సూచికలో 80వస్థానం, ట్రాఫిక్ ఇండెక్స్‌లో 8వస్థానం పొందాయని మనకు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారతంలో పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలు, అవినీతి, కాలుష్యం, లింగ అసమానతలు, తీవ్రవాదం, కుల మత, విభేదాలు, ప్రాంతీయ భావనలు, నిరుద్యోగం, డ్రగ్స్, ఆల్కహాల్ దురలవాట్లు లాంటివి అనేకం ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వ ఆలోచనలకు గొడుగులు పట్టి ప్రపంచ దేశాల ముందు సగర్వంగానే నిలుస్తున్నట్లు విదితం అవుతున్నది.

# పర్యావరణంపై ఇ-వ్యర్థాల ప్రభావం

డి.జె.మోహనరావు

మానవుడు మొదటిసారిగా తయారు చేసిన గొడ్డలి నుండి తన మేధస్సుతో ఎన్నో ఆవిష్కరణలు చేసి పారిశ్రామిక యుగానికి రావడానికి చాలా ఏళ్లు పట్టింది. కానీ అప్పటి నుండి చాలా తక్కువ కాలంలోనే ఇప్పుడున్న కంప్యూటర్ యుగానికి వచ్చేశాడు. ఇంతవేగంగా రావడానికి కారణం ఎలక్ట్రానిక్స్ రంగంలో వచ్చిన అనేక నూతన ఆవిష్కరణలు. 1948 సంవత్సరంలో ట్రాన్సిస్టర్ అనే చిన్నఎలక్ట్రానిక్ పరికరాన్ని కొనుగొన్న తరువాత వెనక్కిచూడలేదు. ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న ప్రతీ ఎలక్ట్రానిక్ పరికరంలో ప్రాసెసర్ ఉంటుంది. అందులో లక్షల సంఖ్యలో ట్రాన్సిస్టర్లు ఉంటాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖమయం చేశాయి. ఈ పరికరాలు, ఉపకరణాలు అన్నింటికీ కొంత జీవిత కాలం మాత్రమే ఉంటుంది. తరువాత వీటిని బయటపడేయవలసిందే. గృహవినోద పరికరాలు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, డెస్క్‌టాప్ కంప్యూటర్లు, మెడికల్ యంత్రాలు, లాప్‌టాప్‌లు, స్మార్ట్ టి.విలు, జిరాక్స్ యంత్రాలు, డి.వి.డి.లు, బ్లూరేలు, రిమోట్‌లు, స్మార్ట్‌వాచీలు, చార్జర్లు, మొదలైన ఉపకరణాలు వాటి జీవితకాలం పూర్తి అయిపోయిన తరువాత బయటకు పారవేయవలసిందే. కాలం పూర్తయి మధ్యలో చెడిపోయిన, విరిగిపోయిన, పాడైపోయిన, పనిచేయకుండా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా ఉపకరణాలను ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు అంటారు. ఈ వ్యర్థాలలో మనకు హాని కలిగించని రాగి, బంగారం, వెండి, ప్లాటినం, పల్లాడియం వంటి లోహాలు, హాని కలిగించే సీసం, పాదరసం, కాడ్మియం, సెలీనియం, క్రోమియం వంటి అత్యంత విషపూరిత మూలకాలు ఉంటాయి. ఇ-వ్యర్థాలు సరైన యాజమాన్య నిర్వహణ పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఐక్యరాజ్యసమితికి సంబంధించిన గ్లోబల్ ఇ-వేస్ట్ మానిటర్ 2020 నివేదిక ప్రకారం 2019 సంవత్సరంలో 53.6 మిలియన్ టన్నులు ఉన్న ఇ-వ్యర్థాలు 2030 నాటికి 74.7 మిలియన్ టన్నులు చేరుకుంటాయి. సగటున ప్రతీ సంవత్సరం 2.5 మిలియన్ టన్నులు పెరుగుతున్నాయి. ఈ నివేదిక ప్రకారం భారతదేశం 2019లో 3.2 మిలియన్ టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. చైనా (10.1 మిలియన్ టన్నులు) యునైటెడ్ స్టేట్స్ (6.9 మిలియన్ టన్నులు) ఉత్పత్తి చేసింది. 2018-19లో దేశంలో ఉత్పత్తి చేయబడిన ఇ-వ్యర్థాలలో కేవలం పది శాతం 2017-18లో ఉత్పత్తి చేయబడిన వాటిలో 3.5శాతం మాత్రమే భారతదేశం సేకరించిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవలి



నివేదికలో పేర్కొంది. ఫ్రాస్ట్ అండ్ సులివన్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం ఇ-వ్యర్థాల పరిమాణం 2025 నాటికి కనీసం 11.5 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. భారతదేశంలో దాదాపు 450 రిజిస్టర్డ్ ఇ-వేస్ట్ రీసైక్లర్‌లు ఉన్నాయి. ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగం 2025వరకు ఆదాయంలో 14శాతం వరకు సమ్మేళనం వార్షిక వృద్ధిరేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తిదారుగా ఉంది. సంవత్సరానికి 3.23 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తుంది. మనదేశంలో ఒక సంవత్సర కాలంలో సుమారుగా కంప్యూటర్ పరికరాల నుండి 70 శాతం, స్మార్ట్ ఫోన్లు, ఇతర టెలికాం పరికరాల నుండి 12శాతం, విద్యుత్ పరికరాల నుండి 7 శాతం, వైద్యపరికరాల నుండి 8 శాతం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి 3శాతం ఇ-వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. 2020-2021లో భారతదేశం 3.4లక్షల టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. ఇ-వ్యర్థాలు 2018-19లో మొత్తం 7.1 లక్షల టన్నులు. 2019-20లో 10.14 లక్షల టన్నులు ఉత్పత్తి చేయబడ్డాయి. ప్రతి సంవత్సరంలో సుమారు 31శాతం పెరుగుదల నమోదవుతుంది. రాష్ట్రాలపరంగా చూస్తే మొదటి మూడు స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లున్నాయి. నగరాలలో ముంబాయి తొలిస్థానంలో ఉండగా ఢిల్లీ, బెంగళూరు తరువాత రెండు, మూడు స్థానాలలో నిలుస్తున్నాయి. ఇ-చెత్త వల్ల మానవ శరీరంపై దుష్ప్రభావాలు చూపుతాయి. లెడ్ (సీసం) మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చిన్నారుల ఎదుగుదలను అడ్డుకుంటుంది. బేరియం మెదడువాపు వ్యాధికి దారితీస్తుంది. కణజాలాన్ని నాశనం చేస్తుంది. గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. హెక్సా వాలెంట్ క్రోమియం డి.ఎన్.ఎ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఫాస్పరస్ జ్ఞాపకశక్తిని నశింపచేస్తుంది. బెరీలియం కేన్సర్ వ్యాధికి దారితీస్తుందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. మెర్క్యురీ మెదడు, మూత్రపిండాలపై తీవ్రప్రభావం చూపిస్తుంది. మహిళల్లో పిల్లల్నికనే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇ-వ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరితరసాయనాలు వాతావరణంలోకి విడుదలవుతాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలోకనిపించే సీసం, జింక్, బేరియం మొదలైనవి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అలాగే ఇ-వ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భ జల కాలుష్యానికి దారితీస్తుంది. కావున వీటిశుద్ధికి సాధారణ చెత్తకి పాటిస్తున్న పద్ధతులలో కాకుండా జాతీయ కాలుష్య నియంత్రణా మండలి సూచించే పద్ధతులని పాటించాలి. సాధారణ ప్రజలకు వీటి శుద్ధిగురించి పెద్దగా తెలియదు. కావున సంబంధిత అధికారులు తెలియచేయాలి. ప్రజలు కూడా వారికి సహకరించాలి.

# దీపావళిని సెలవు దినంగా ప్రకటించిన న్యూయార్క్



వాషింగ్టన్, జూన్ 26: దీపావళి అంటే వెలుగుల పండుగ. మనదేశంలో గొప్ప పండుగలలో ఇది ఒకటి. ఈ పండుగను అగ్రరాజ్యం అమెరికాలోనూ ఘనంగా నిర్వహిస్తారు. దీంతో న్యూయార్క్ ప్రభుత్వం దీపావళిని సెలవు దినంగా ప్రకటించి మన దేశ సంస్కృతికి మరిన్ని వెలుగులు నింపింది. దీపావళి పండుగను అమెరికాలో సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకొచ్చిన విషయం విదితమే. ఇప్పుడు దానిని న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. పాఠశాల సెలవుల క్యాలెండర్‌లోని 'బ్రూక్లిన్-క్వీన్స్ డే' స్థానంలో దీపావళిని చేర్చినట్టు న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ సోమవారం ప్రకటించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని గుర్తు చేసుకోవడానికి వేలాది మంది న్యూయార్క్ వాసులు ప్రతి సంవత్సరం దీపావళిని నిర్వహించుకుంటారు. చట్టసభ్యులు ఇటీవల ఈ బిల్లును రూపొందించారు. ఇప్పుడు దీనికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఇది అందరి విజయమని పేర్కొన్నారు. ఇది అందరికీ ముందుగా వచ్చిన శుభ్ దీపావళి అని మేయర్ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. బిల్లుపై గవర్నర్ కాథీ హోచుల్ సంతకం చేస్తారన్న నమ్మకం ఉందని మేయర్ తెలిపారు. దీనిని గవర్నర్ చట్టంగా రూపొందించాల్సి ఉంది.

# 'దేశద్రోహ'చట్టం కొనసాగాల్సిందే!

## లా కమిషన్‌ఛైర్మన్ రితురాజ్ అవస్థి



న్యూఢిల్లీ,జూన్ 27: ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులను పరిగణన లోనికి తీసుకుంటే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిందేనని లాకమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి వెల్లడించారు. విద్రోహ చట్టాలను రద్దు చేయాల్సిందేనన్న డిమాండ్లపై ఆయన స్పందించారు. జమ్ముకాశ్మీర్‌నుంచి కేరళవరకూ, పంజాబ్‌నుంచి ఈశాన్యం వరకూ కూడా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని లాకమిషన్‌ఛైర్మన్ పేర్కొన్నారు. ప్యానెల్ ఇచ్చిన సిఫారసులను ఆయన సమర్థించారు. సుప్రీంకోర్టు గత ఏడాది ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఈ చట్టం దుర్వినియోగం కాకుండా మరిన్ని నిబంధనలు రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యేక చట్టాలు అంటే ఉపిఎ చట్టం, ఎన్ఎస్ఎ చట్టం వంటివి ఇప్పటికే ఉన్నప్పటికీ విద్రోహక చట్టంతరహాలో లేవని, అందువల్లనే స్పష్టమైన దేశద్రోహచట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతల పరిరక్షణకు ఈ చట్టం అవసరమవుతుందని ఆయన అన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి అనేక దేశాలు ఈ బ్రిటిష్‌కాలం నాటి చట్టాన్ని రద్దుచేసాయన్న అంశంపై స్పందిస్తూ అందుకు అనుగుణంగా ఆదేశాలు కొత్తచట్టాలు రూపొందించుకున్నాయన్నారు. ఐపిసిలోని 124ఎఅధికరణం దేశద్రోహ కార్యకలాపాల నిరోధక సెక్షన్‌గా రూపొందించారు. అయితే ఈ చట్టాన్ని ప్రస్తుతపరిస్థితుల దృష్ట్యా కొనసాగించడమే మేలని అన్నారు. అసమ్మతిని అణగదొక్కేందుకు ఈచట్టాన్ని దుర్వినియోగంచేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు ఇదొక ప్రధాన అస్త్రంగాకూడా మారే అవకాశం ఉందని అధికారపక్ష నేతలు ముందుగానే కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈచట్టం ఇన్‌స్పెక్టర్ ఆ పైస్థాయి అధికారి మాత్రమే ప్రాథమిక దర్యాప్తు చేయాలనినిర్దేశిస్తోందని అవస్థిచెప్పారు. విచారణకూడా ఏడురోజుల్లోపే పూర్తిచేయాలి. సంబంధిత పై అధికారికి నివేదిక అందచేయాలని, ఆ తర్వాత ఎఫ్ఐఆర్‌నమోదుకు అనుమతులు వస్తాయని లాకమిషన్ సూచించింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం సాక్ష్యాధారాలు ఉన్నాయని గుర్తిస్తే దేశద్రోహచట్టంకింద ఎఫ్ఐఆర్‌నమోదుచేస్తారు. అప్పుడే ఐపిసి సెక్షన్ 124ఎకింద కేసునమోదవుతుందని లాకమిషన్‌ఛైర్మన్ చెప్పారు. అయితే ఇందుకు అనేక మార్గదర్శకాలను కూడా కేంద్రానికి అందచేసినట్లు తెలిపారు. ఏపరిస్థితుల్లో ఈ నేరం జరిగిందన్నదికూడ ఆముఖ్యమని గుర్తించాలని కర్ణాటక మాజీ చీఫ్‌జస్టిస్ చేసిన సూచనలనుకూడా పరిగణనలోనికి తసీఉకున్నట్లు వివరించారు. అలాగే శిక్ష పొడిగింపును లాకమిషన్ సూచించలేదన్నారు. ఈ చట్టంపరిధిలో మూడేళ్ల వరకూ జైలుశిక్ష ఉంటుంది. జరిమానాతోకానీ లేకుండా కాని మూడేళ్లవరకూ మాత్రమే ఉంటుంది. అయితే అవసరమైతే శిక్షను జీవితఖైదుకు పొడిగించే అవకాశం ఉంటుంది. జరిమానా కూడా విధించే అవకాశం ఉందని సూచిస్తోంది. అయితే తాము ఈశిక్షా విధానంలో చాలా తేడా ఉన్నందున ప్రస్తుతం ఉన్న మూడేళ్లనుంచి ఏడేళ్లవరకూ మాత్రమే సిఫారసుచేసామని లాకమిషన్ ఛైర్మన్‌చెప్పారు. బ్రిటిష్‌కాలం నాటి చట్టం అని ఈ చట్టాన్ని రద్దుచేసేపరిస్థితులు ఇపుడు లేవని, కొనసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. బ్రిటన్‌లో ఈచట్టాన్ని రద్దుచేయాలని యుకె లాకమిషన్ 1977లోనే సిఫారసుచేసింది. అయితే 2009లో మాత్రమే రద్దుచేసింది.

# బెంగాల్ సిఎం మమత హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్!

కోల్‌కతా, జూన్27: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. ఉత్తర బెంగాల్ సిలిగురిలోని సెవోక్ ఎయిర్‌బేస్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే వాతావరణం అనుకూలించక పోవడంతోనే మమతా హెలికాప్టర్ అత్యవసరంగా దిగినట్లు తెలుస్తోంది.



జల్‌పాయగురి జిల్లా కేంద్రంతో పాటు అక్కడి క్రాంతి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మమతా బెనర్జీ పాల్గొన్నారు. అనంతరం మరో సభలో పాల్గొనేందుకు బయలు దేరారు. అదే సమయంలో అక్కడ ప్రతి కూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఆమె ప్రయాణిస్తున్న సెవోక్ ఎయిర్‌బేస్‌లో అత్యవసరంగా దిగింది.

అయితే ముఖ్య మంత్రి మమతా బెనర్జీ బెనర్జీకి స్వల్ప గాయాలయ్యాయి. ఆమె సురక్షితంగా ఉన్నట్లు టిఎంసి నేత రాజీవ్ బెనర్జీ వెల్లడించారు.



# గంగానది ఒడ్డున సిద్ధూ కుమారుడి నిశ్చితార్థం

న్యూఢిల్లీ, జూన్27: సీనియర్ నేత, పంజాబ్ పిసిసి మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. అతడి కుమారుడు కరణ్‌సిద్ధూ పాటియాలాకు చెందిన ఇనాయత్ రంధావాను వివాహం చేసుకొన్నాడు. తాజాగా వీరి నిశ్చితార్థం గంగానది ఒడ్డున కుటుంబసభ్యుల సమక్షంలో నిరాడంబరంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫొటోను సిద్ధూ తన ట్విటర్ ఖాతాలో షేర్ చేస్తూ కాబోయే కోడలిని పరిచయం చేశారు. నా కుమారుడు తన తల్లి కోరికను నెరవేర్చాడు. పవిత్ర దుర్గా అష్టమి ప్రతి తిథి నాడు గంగామాత ఒడిలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాడు. మా కాబోయే కోడలు ఇనాయత్ రంధావా. వీరిద్దరు ఉంగరాలు మార్చుకున్నారు అంటూ సిద్ధూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. అందులో సిద్ధూ, ఆయన సతీమణి నవజ్యోత్ కౌర్, సిద్ధూ కుమార్తె రబియా సిద్ధూ కూడా ఉన్నారు. పాటియాలాకు చెందిన మనీందర్ రంధావా కుమార్తెనే ఇనాయత్. గతంలో ఆయన ఆర్మీలో పనిచేశారు. ప్రస్తుతం పంజాబ్ డిఫెన్స్ సర్వీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. కాగా 34 యేళ్ల క్రితం జరిగిన ఓ ఘర్షణకు సంబంధించిన కేసులో సిద్ధూ గతేడాది దోషిగా తేలి జైలుకెళ్లిన సంగతి తెలిసిందే. 10 నెలల జైలు శిక్షను ముగించుకుని ఈ యేడాది ఏప్రిల్‌లో పాటియాలా సెంట్రల్ జైలు నుంచి విడులయ్యారు. అప్పటి నుంచి ఆయన కుటుంబంతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. గత నెల ఆయన తన కుటుంబంతో కలిసి రిషికేశ్‌ను సందర్శించారు. ఇక సిద్ధూ సతీమణి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.

# కుల్గాంలో మరో మిలిటెంట్ హతం

శ్రీనగర్,జూన్ 27: జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో మిలిటెంట్ హతమయ్యాడు. జమ్ముకాశ్మీర్‌లోని కులగామ్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఈ మిలిటెంట్ చనిపోయాడని, మరో సెక్యూరిటీ సిబ్బంది కూడా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మిలిటెంట్ ఎక్కడి వాడనే గుర్తింపుకోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి ఉగ్రవాద సాహిత్యం, భారీ ఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసు కున్నామని, మరింతగా గాలింపుచర్యలు చేపట్టినట్లు కాశ్మీర్‌జోన్ పోలీసులు తెలిపారు. సరిహద్దులమీదుగా ఇటీవలి కాలంలోడ్రోన్లద్వారా డ్రగ్స్ జారవిడవడం, ఆయుధాలను చేరవేయడం వంటివి విరివిగా జరుగుతున్న సంగతి తెలిసిందే. కాశ్మీర్ వైపు అయితే గస్తీ కట్టుదిట్టంగా ఉందని, భద్రతా బలగాలను ఏ మార్చేందుకు పంజాబ్‌సరిహద్దులను మిలి టెంట్లు, స్మగ్లర్లు ఎంచుకుంటున్నారు. తాజాగా జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి, కుల్గాం వంటి ప్రాంతాల్లో అంతర్జాతీయ సరిహద్దు వైపు నుంచి మిలిటెంట్లు జొరబాట్లకు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితోభద్రతా బలగాలుకూడా ముమ్మర స్థాయిలో గాలింపుచేస్తుండటంతో ఎక్కడికక్కడ మిలిటెంట్ల ఏరివేత సులువవుతోంది.

# వచ్చే ఎన్నికల కోసం ఇద్దరు అగ్రజుల భేటీ

## పాక్ మాజీలు నవాజ్ షరీఫ్, ఆసిఫ్‌ఆలీ జర్దారీల చర్చలు

ఇస్లామాబాద్, జూన్ 27: పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్‌షరీఫ్, మాజీ అధ్యక్షుడు ఆసిఫ్ ఆలీ జర్దారీలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో భేటీ కావడం పాక్‌రాజకీయాలనుప్రభావితంచేసింది. దేశంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల తేదీలు ఖరారుచేయడం, సీట్ల పంపకం వంటి వాటిపై వీరు సమావేశం అయ్యారు. పాకిస్థాన్ డెమక్రటిక్ మూవ్‌మెంట్ సంకీర్ణ కూటమిలో ఈ రెండుపార్టీలుకూడా భాగస్వాములుగా ఉన్నాయి. పిఎం నవాజ్ పిఎంఎల్ ఎన్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంటే జర్దారీ బేనజీర్‌భుట్టో



స్థాపించిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి నాయకత్వం వహిస్తున్నారు. దుబాయిలో 26వ తేదీ ఈ ఇద్దరునేతలుసమావేశం అయి భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తేలింది. అలాగే ఎన్నికలకు వెళితే ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఎవరు ఉంటారు అన్న అశంపైనా చర్చలుజరిపారు. కీలక అంశాలపై ఇద్దరునేతలు ఏకాభిప్రాయంతోఉన్నట్లుతేలింది. ఆపద్ధర్మ ప్రభుత్వం అంటూ వస్తే అందుకు సంబంధించిన పేర్లను కూడా నిర్ణయించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలపై నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలకాలని ఈఇద్దరునేతలునిర్ణయించారు. ఇటు ఆర్థికసంక్షోభంలోను, రాజకీయ అనిశ్చితిలోను ఉన్న పాకిస్థాన్ వచ్చే సార్వత్రికెన్నికలకోసం కసరత్తులుప్రారంభించింది. ఎన్నికలసంఘం ఈమేరకు సమావేశం కూడా నిర్వహించింది. మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్ విసిరిన సవాల్‌కు ధీటుగా సంకీర్ణకూటమి అత్యధి స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటువైపు దృష్టిసారించింది. వచ్చే ఆగస్టు 12వ తేదీతో ప్రస్తుత నేషనల్ అసెంబ్లీ కాలపరిమితి ముగుస్తుంది. 60 రోజులలోపు తాజాగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని పాకిస్తాన్ రాజ్యాంగం నిర్దేశించింది. వచ్చే అక్టోబరు లేదా నవంబరు మాసాల్లోనే నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలన్న లక్ష్యంతో నవాజ్, జర్దారీలున్నట్లు సమాచారం. ఎన్నికలకంటూ వస్తే ఆపద్దరమ్మ ప్రతినిధిగా మౌలానా ఫజ్లుర్ రెహమాన్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు రెండుపార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయి. షరీఫ్ కుమార్తె మర్యం, జర్దారి కుమారుడు బిలావల్‌లు ఇప్పటికే దుబాయిలో ఉన్నారు. ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా దుబాయ్‌కు రానున్నారని సమాచారం. మరోసారి భేటీ అయి ఎన్నికలపై ఒక తుది ప్రణాళికను రూపొందిస్తారని చెపుతున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు, నేషనల్ డేటాబేస్ రిజిస్ట్రేషన్ అథారిటీలకు చేసిన నియామకాలపై కూడా వెల్లువెత్తిన నిరసనపైనా ఈ ఇద్దరునేతలు చర్చించినట్లు తేలింది.

# లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ 'యానిమేషన్ వీడియో'

## ఎన్నికల ఆన్‌లైన్ ప్రచారం షురూచేసిన 'హస్తం'



న్యూఢిల్లీ, జూన్ 27: దేశంలో వచ్చే ఏడాది రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే ప్రచారం ప్రారంభించింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే ఆన్‌లైన్ ప్రచారం ప్రారంభించింది. మరోపక్క బిజెపిసైతం ఆన్‌లైన్‌ప్రచారం ఇప్పటికే షురూచేయడంతో బిజెపి విభజన రాజకీయాలు చేస్తున్నదన్న ప్రచారాన్ని విమర్శిస్తూ మొహబ్బత్‌కి దుకాన్ పేరిట ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియో ఇపుడు ప్రచారంలోకి వచ్చింది.

ఈ విడియోలు రాహుల్‌గాంధీని దేశాన్ని ఐకమత్యంతో ఉంచేందుకు కృషిచేస్తున్నారని, చెపుతూ భారత్‌జోడోయాత్రను ఉదాహరణగా చూపించింది. 1.43 నిమిషాల విడియోను కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్‌లో విడుదలచేసింది. ఈ విడియోలో గాంధీ అన్ని జాతులను ఏకీకృతంచేసేందుకు కృషి చేస్తున్నారని, అందుకోసమే భారత్‌జోడో యాత్రను నిర్వహించారని చెపుతూ ఇందుకోసం ఒక కీలకమైన పాటను కూడా జోడించింది. కిసీకి ముస్కుహాతోంపే హో నిసార్ అనే రాజ్‌కపూర్ సినిమా ఆనారిలోని పాటను తెర వెనుక వినిపించింది. ఈ పాట చివరిలోనే ఈ విడియోలో సబ్‌కే వాస్తేహో జిస్కే దిల్‌మే ప్యార్ గాంధీ ఉసీకానామ్‌హై అని ముగించింది. అయితే బిజెపి అప్పటికే తన తొమ్మిదేళ్ల పాలనపై ఒక విడియోను విడుదల చేసింది. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దేక్రమంలో భారత్ ప్రధాని మోడీ విశేషకృషి చేస్తున్నారంటూ తొమ్మిదేళ్ల కార్యాచరణను ఈ విడియోలో వివరించింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యానిమేటెడ్ విడియోలో ప్రధాని మోడీ ఒక రథాన్ని నడుపుతున్నట్లు చూపించారు. ఆ రథంపై ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగం ఈ మూడింటినీ వాహనపైభాగంలో ప్రముఖంగా చూపించారు. అలాగే హోం మంత్రి అమిత్‌షా ఒక హిందూ ముస్లిం వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతున్నట్లు కనిపిస్తే మధ్యలోకి రాహుల్‌గాంధీ వచ్చి వారిద్దరినీ ఏకంచేసే ప్రయత్నం చేస్తున్నట్లు విడియోలో చూపించారు. అలాగే మోడీ నడుపుతున్న రథంపై ఉన్న ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగాలను గొలుసులతో కట్టిపడేసినట్లు చూపించారు. రాహుల్‌గాంధీ ఒక ట్రక్కులో ప్రయాణిస్తూ నఫ్రత్‌కా బజార్ బోర్డుఉన్న ప్రాంతం మీదుగా వెళుతున్నట్లు కనిపించింది.

అది దాటుకువెళ్లిన వెను వెంటనే కాంగ్రెస్ మొహబ్బత్‌కి దుకాన్ అన్న బ్యానర్‌తో కనిపించింది. రాహుల్‌గాంధీ తన భారత్‌జోడో యాత్రలో విద్వేష బాజార్‌ల నుంచి ఇపుడు భారత్‌లో ప్రేమాభిమానాల దుకాణాలు తెరుచుకున్నాయని చేసిన వ్యాఖ్యలకు అర్థం వచ్చేలా ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియోను రూపొందించారు.



# హిమాచల్ జలదిగ్బంధంలో 300 రోడ్లు

## నిలిచిన చార్‌ధామ్ యాత్ర

న్యూఢిల్లీ, జూన్ 27: నైరుతి రుతుపవనాల రాకతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాలు, వరదల కారణంగా 300కుపైగా రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.' కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న 350 సున్నిత ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది' అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణగా ఆరు మరణాలు సంభవించాయి. అదేవిధంగా కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు వెళ్లే మార్గంలో ప్రతికూల వాతావరణం కారణంగా చార్‌ధామ్ యాత్ర నిలిచిపోయింది. 'వేర్వేరు ప్రాంతాల్లో హిమపాతం, వర్షాలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ అనుమతించిన తర్వాత పర్యాటకులు తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతున్నాం' అని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మీడియాకు వెల్లడించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ, చమోలీ, పితోరాగఢ్, రుద్రప్రయాగ, బాగేశ్వర్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక దేశ రాజధాని నగరం ఢిల్లీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పుణెకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది.

# ఢిల్లీ సిఎం వసతి భవనం నిర్మాణంపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు

## ఎల్జీ సిఫారసులపై కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ

న్యూఢిల్లీ,జూన్ 27: ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ బంగ్లాకు నిర్వహించిన మరమ్మతులకు అయిన వ్యయంపై కేంద్ర టాప్ ఆడిటర్‌తో దర్యాప్తుజరిపించాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఈ మరమ్మతుల వ్యయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నట్లు కేంద్రానికి లేఖరాసారు. కాగ్ దర్యాప్తుచేయాలని జారీచేసిన ఆదేశంపై ఆప్ తీవ్రంగాధ్వజమెత్తింది. ముఖ్యమంత్రి నివాసానికి జరిపిన మరమ్మతులపై కాగ్ ఆడిట్, దర్యాప్తునకు ఆదేశించడం బిజెపి కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని, నియంతృత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను అప్రతిష్ట పాలుచేయాలనే ఈ కుట్రకు పాల్పడిందని, తెరవెనుక రాజకీయాలతో అధికారంలాక్కోవాలన్న కుట్రలుచేస్తోందని ఆప్ ప్రతినిధి విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకున్న కుంభకోణాలపై ముందు దృష్టిసారించాలనికోరారు. సీఎం నివాసం ఆధునీకరణ వ్యయంపై తలెత్తిన అవకతవకలు, లోపాలపై కాగ్ ప్రత్యేక దర్యాప్తుచేస్తుందని హోంశాఖ ఆదేశించింది.



ఈ భవనం పునర్నిర్మాణంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఉత్తరఢిల్లీ సివిల్‌లైన్స్‌లో ఉన్న ఈ భవనం నిర్మాణంలో అవకతవకలు లోపాలున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి లేఖరాస్తూ ఆడిట్‌జరిపించాలనిసూచించారు. ఆధునీకరణ అంటే కొన్ని మార్పులు లేదా కొంత అదనపు జోడింపులు మాత్రమే ఉంటాయని, అలా కాకుండా పూర్తిస్థాయిలో పునరిర్మాణం జరిగిందని ప్రజాపనులశాఖ ఈభవనం నిర్మించిందన్నారు. ఈశాఖ ముందుగా ఈ పనిచేపట్టేందుకు అనుమతులు పొందలేదని, ప్రస్తుతభవనాన్ని కూల్చివేసేందుకు కూడా అనుమతులు లేవని గవర్నర్‌కు ఫిర్యాదులు అందాయి. 15-20 కోట్లు అయ్యే ఈ భవనం రానురాను 53కోట్లకుపెరిగిందని ఎల్జీ తన లేఖలోపేర్కొన్నారు. ఎల్జీలేఖపై ఆప్ ప్రతినిధి ఎంపి సంజయ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ తాను ఒక సన్యాసినని చెప్పుకుంటూ 500 కోట్లతోకూడిన భవనం నిర్మించుకున్నారని, ఇపుడు ఆయన నివసిస్తున్న భవనం ఆధునీకరణపై 90 కోట్లు వ్యయంచేసారని సంజయ్‌సింగ్ గుర్తుచేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు మధ్యప్రదేశ్‌లోని వ్యాపమ్ కుంభకోణం, అయోధ్యరామ్ మందిర్‌లోని చందా కుంభకోణం, అస్సాం ముఖ్యమంత్రి కుంభకోణం వంటి వాటిని ముందు దర్యాప్తుచేయాలని ఆప్ డిమాండ్‌చేసింది.

# 20 లక్షల కోట్ల కుంభకోణం గ్యారెంటీ

## ప్రతిపక్షాల భేటీపై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ, జూన్27: బీహార్‌లోని పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్షాల భేటీపై ప్రధాని నరేంద్రమోడీ సెటైర్లు వేశారు. ఈ మధ్య గ్యారెంటీ అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. ఈ గ్యారంటీ అనేది అవినీతి గురించేనని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు బిజెపి కార్యకర్తలపై పడింది. ఇది లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించిన హామీ అని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట వాళ్లు ఫొటో షూట్ ప్రోగ్రామ్



నిర్వహించారు. అందులో పాల్గొన్న వాళ్లను ఒకసారి గమనిస్తే ప్రతి ఒక్కరూ రూ.20 లక్షల కోట్ల కుంభకోణానికి గ్యారెంటీనే అని మీకు అర్థమైపోతుంది అని ఎద్దేవా చేశారు. ఒక్క కాంగ్రెస్ మాత్రమే లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని విమర్శించారు. కొంతమంది తమ పార్టీ కోసమే బతుకుతున్నారు. తమ పార్టీకి మాత్రమే లబ్ధి చేకూర్చాలని చూస్తారు. వారికి అవినీతిలో వాటా, కమిషన్ వస్తుంది. కష్టపడాల్సిన అవసరం ఉండదనే ఈ దారిని ఎంచుకున్నారు అని మోడీ ఆరోపించారు. ఈ పార్టీలకు స్కామ్‌ల అనుభవం మాత్రమే ఉందని మోడీ ఎద్దేవా చేశారు. అందుకే స్కామ్‌లకు సంబంధించిన హామీలే ఆ పార్టీలు ఇవ్వగలవన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తించాలని కోరారు. మరోవైపు కుంభకోణం చేసిన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకుంటామనే మోడీ గ్యారెంటీ కూడా ఉందని వివరించారు.

# మైనార్టీ హక్కులపై ప్రశ్నించిన విలేకరికి వేధింపులు

## స్పందించిన శ్వేతసౌధం

వాషింగ్టన్, జూన్ 27: భారత్‌లో మైనార్టీ హక్కులపై ప్రధాని నరేంద్రమోడీని ప్రశ్నించిన విలేకరిని ఆన్‌లైన్‌లో వేధింపులకు గురి చేయడాన్ని శ్వేతసౌధం సోమవారం ఖండించింది. వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వాల్ స్ట్రీట్ జర్నల్‌కు చెందిన జర్నలిస్టు ఒకరు జాతీయ భద్రతా మండలిలో వ్యూహాత్మక కమ్యూనికేషన్‌ల సమన్వయకర్త జాన్ కిర్బీని ప్రశ్నించారు. తమ సహోద్యోగి సబ్రినా సిద్దిఖీ వేధింపులకు గురవుతున్నారని దీనిపై వైట్‌హౌస్ స్పందనను కోరారు. దీనికి కిర్బీ 'వేధింపుల గురించి మాకు సమాచారం అందింది. అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని బదులిచ్చారు. పాత్రికేయులు ఎలాంటి పరిస్థితుల్లో వేధింపులకు గురైనా వైట్‌హౌస్ ఖండిస్తుందన్నారు. పాత్రికేయులపై వేధింపులు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వైట్‌హౌస్ అధికారి ఒకరు తెలిపారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీ జూన్ 23న శ్వేత సౌధంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుఎస్ మీడియా నుంచి ఆయనకు ఓ ప్రశ్న ఎదురైంది. మైనార్టీ హక్కులను మెరుగు పరడానికి భారత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? అని ఓ విలేకరి ప్రశ్నించారు. దానికి ప్రధాని బదులిస్తూ, 'మీరు అడిగిన ప్రశ్న నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మన మంతా ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మన రక్తంలో నిండిపోయింది.

దానినే మనం శ్వాసిస్తున్నాం. అది మన రాజ్యాంగంలోనే ఉంది. మానవ విలువలు, హక్కులు లేకపోతే, ప్రజాస్వామ్యం అనేదే ఉండదు. మనం ప్రజా స్వామ్యంలో జీవిస్తున్నప్పుడు వివక్ష అనే ప్రశ్నే ఉండదు' అని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

# మణిపూర్ అల్లర్లకు మయన్మార్ నుంచి ఆయుధాలు

ఇంఫాల్, జూన్ 27: మణిపుర్‌లో దాదాపు 50 రోజులుగా జరుగుతున్న అల్లర్లకు మయన్మార్ నుంచి ఆజ్యం పోస్తున్నారు. పొరుగునే ఉన్న మయన్మార్ నుంచి మణిపుర్‌లోని అల్లరి మూకలకు ఆయుధ సరఫరా జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. తాజాగా అక్రమ ఆయుధ సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. దీనిలో ఐఆర్‌బి దళానికి చెందిన సిబ్బంది ఒకరు ఉండడం విశేషం. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఆయుధ స్మగ్లింగ్ గ్యాంగ్ గురించి భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఇంఫాల్ ఇస్ట్ డిస్ట్రిక్ట్ కమాండో బృందం, హెయిన్‌గాంగ్ పోలీసు, 16వ జాట్ రెజిమెంట్ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్లను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో ఆయు ధాలు, మందుగుండు, రూ.2.5 లక్షల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు కార్లను స్వాధీనం చేసుకొన్నాయి. అ ఆయుధాలను వేర్పాటువాద గ్రూపులు మూడు వాహనాల్లో వెళ్లి కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ నెల్లోనే భారీ ఆయుధ లోడు మణిపుర్‌కు చేరు కొన్నట్లు సమాచారం. మయన్మార్-చైనా సరిహద్దు ల్లోని ఆయుధ బ్లాక్ మార్కెట్ నుంచి వీటిని కొను గోలు చేస్తున్నారు. మణిపుర్‌లో కొన్నాళ్లుగా తీవ్ర స్థాయిలో అల్లర్లు జరుగుతున్నాయి. మే 3వ తేదీన గిరిజన సంఘీభావ ర్యాలీ హింసాత్మకంగా మారడం ఘర్షణలకు బీజం వేసింది. ఇక్కడ జాతుల మధ్య జరుగుతున్న ఘర్షణల్లో దాదాపు 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మైతేయ్, కుకీ తెగలు పరస్పరం దాడులకు పాల్పడుతున్నాయి.

# లిథియం అయాన్ బ్యాటరీ ఆద్యుడు గుడినెఫ్ కన్నుమూత

న్యూఢిల్లీ, జూన్ 27: ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఓ గంట గడవని పరిస్థితి. స్మార్ట్‌ఫోన్ నుంచే నిజ జీవితంలో ఎన్నో ముఖ్యమైన పనులను చక్కబెట్టుకుంటున్నాం. మరి స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణలో కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీకి ఆద్యుడు, నోబెల్ పురస్కార గ్రహీత జాన్ బి గుడినెఫ్ తుది శ్వాస విడిచారు. నూరేళ్లు నిండిన ఆయన టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో ఆదివారం మరణించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. నేడు స్మార్ట్ ఫోన్లనే



కాదు, ల్యాప్ టాప్‌లు, టాబ్లెట్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు లిథియం అయాన్ బ్యాటరీయే ఆధారంగా ఉండడం విదితమే. 1980లో ఆక్స్‌ఫర్ట్ యూనివర్సిటీలో పనిచేసే సమయంలో గుడినెఫ్, లిథియం కోబాల్ట్ ఆక్సైడ్ క్యాథోడ్ బ్యాటరీని అభివృద్ధి చేశారు. బ్రిటిష్ కెమిస్ట్ డాక్టర్ విట్టింగ్ హామ్ అభివృద్ధి చేసిన డిజైన్‌ను ఈయన మరింత మెరుగుపరిచారు. అధిక ఇంధన నిల్వ సామర్థ్యం, భద్రతను మెరుగు పరిచారు. లిథియం అయాన్ బ్యాటరీ ఆవిష్కరణలో ముఖ్యపాత్ర పోషించినప్పటికీ తర్వాతి కాలంలో ఆయన రాయల్టీని పొందలేదు. బ్రిటిష్ ఆటోమిక్ ఎనర్జీ రీసెర్చ్ అసోసియేషన్‌తో బ్యాటరీ పరిశోధనపై హక్కులకు సంబంధించి సంతకం పెట్టేశారు. లిథియం అయాన్ బ్యాటరీ సామర్థ్యాలను గుర్తించిన స్విట్జర్లాండ్, జపాన్ శాస్త్రవేత్తలు వాటి పనితీరు పెంచడంపై దృష్టిపెట్టారు. లిథియంను గ్రాఫిటిక్ కార్బన్ లేయర్‌తో రూపొందించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడుతుందని, సామర్థ్యం, భద్రత పెరుగుతుందని గుర్తించారు. చివరికి 1991లో సోనీ సంస్థ గుడినెఫ్ రూపొందించిన క్యాథోడ్, కార్బన్ అనోడ్‌తో కలిపి ప్రపంచంలో తొలి భద్రమైన లిథియం అయాన్ రీచార్జబుల్ బ్యాటరీ రూపొందించింది. 2019లో 97యేళ్ల వయసులో డాక్టర్ గుడినెఫ్ నోబెల్ పురస్కారం అందుకున్నారు. బ్యాటరీ టెక్నాలజీ అభివృద్ధిలో మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి ఈ పురస్కారానికి నోచుకున్నారు.

# మణిపూర్‌లో 'నో వర్క్ నో పే'

## ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం ఆదేశాలు

ఇంఫాల్, జూన్27: అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకావడంలేదు. ఎప్పుడు ఎక్కడ ఎవరు దాడి చేస్తారోనని భయంతో చాలామంది ఇంటికే పరిమితం అవుతున్నారు. రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా అందులో చాలామంది గైర్హాజరు అవుతున్నారని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై తాజాగా ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ దృష్టి సారించారు. అల్లర్లను నియంత్రించే పని పోలీసులు, భద్రతా బలగాలు చూసుకుంటాయని, ఉద్యోగులు మాత్రం యధావిధిగా తమ విధులకు హాజరు కావాలని చెప్పారు. గైర్హాజరవుతున్నా ఉద్యోగులకు జీతంలో కోతలు తప్పవని, రాష్ట్రంలో 'నో వర్క్ నో పే' రూల్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. అల్లర్లు మొదలైనప్పటి నుంచి అన్ని శాఖల అధిపతులకు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర జనాభాలో సుమారు 53 శాతం ఉన్న మైతీలను ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ జాబితాలో చేర్చడంతో మొదలైన అల్లర్లు రోజులు గడుస్తున్నా ఆగడంలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నం.04/టిఓ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది:23.06.2023
కాకినాడ జిల్లాలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద 5 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 5 పనులకు అంచనా విలువ: రూ.51.94 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది మరియు స్వీకరణ 03.07.2023 మ.3.30గం. నుండి 17.07.2023 సా.04.00గం.కు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్‌ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నం.0884-2367626 సంప్రదించవచ్చును.
సం/-, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్, కాకినాడ.
DIPR.No. 9943/CL/Advt/1/1/2022-23 తేది:27.06.2023

# నిగ్రహ వారాహి పూజలు



అమలాపురం టౌన్, జూన్ 27, (ప్రభాతవార్త): శ్రీ విద్యా సంప్రదాయంలో నవరాత్రులు నాలుగని, చైత్రమాసంలో నవరాత్రులను లలితా లేదా శ్రీరామ లేదా వసంత నవరాత్రులుగాను,ఆశ్వీయుజ మాసంలో నవరాత్రులను దేవీ లేదా దుర్గా లేదా శరన్నవరాత్రులుగా ప్రసిద్ధిగాంచినవని, ఇవి రెండూ అందరికీ తెలుసని బ్రహ్మశ్రీ వేము శివకుమార్ తెలిపారు. విశ్వశాంతి, లోకకళ్యాణార్ధం శ్రీ ఆదిశేష నిలయమునందు నిర్వహిస్తున్న వారాహి షోడశరాత్రి పూజామహొత్సవాలలో భాగంగా తొమ్మిదోవరోజు నిగ్రహ వారాహి పూజలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాఘ మాసంలో నవరాత్రులను శిశిర లేదా శ్యామలా నవరా త్రులు అంటారని, ఇవి మూడోవ నవరాత్రులని, ఆషాడ మాసంలో వచ్చే నవరాత్రులను శాకంబరీ లేదా వారాహి నవరాత్రులు అంటారని, ఇవి నాలుగోవ నవరాత్రులని వివరించారు. హిరణ్యాక్షున్ని సంహరించేందుకు అవతరించిన వరాహస్వామి యొక్క శక్తి స్వరూపమే వారాహి అని, శ్వేతవరాహకల్పే అని మనం ప్రతీ సంకల్పంలో చెప్పుకునే వారాహి అమ్మవారు కోట్ల సంవత్సరాల దేవతన్నారు. శ్వేతవరాహం అత్యంత పురాతనమైన అవతారమని, ఎంతో శక్తివంతమైన వారాహి నవరాత్రులను గుప్త లేదా రహస్య నవరాత్రులుగా తంత్ర శాస్త్రాలు అభివర్ణించాయని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా జరుపుకునే నవరాత్రులను ఇలా సామూహికంగా నిర్వహించటం చాలా అరుదని, అత్యంత విశేషమైన షోడశరాత్రులను భక్తులు వినియోగించుకోవలసినదిగా శివకుమార్ విజ్ఞప్తి చేశారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం జూన్ 28 2023

# రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనం అర్హులకు అందించాలి : యం.పి. మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 27, (ప్రభాతవార్త): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు భవిష్యత్తు కార్యాచరణ పై సానుకూల ధృక్పదంతో తొలి డవలప్మెంట్ ఇనిషిఏటివ్ ఫర్ సెల్ఫ్ హుమన్ ఏజెన్సీ (దిషా) సమావేశం నిర్వహించడం జరిగిందని కమిటీ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో తొలి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఎంపి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా హొం మంత్రి తానేటి వనిత, సమన్వయ కర్తగా జిల్లా కలెక్టరు మాధవీలత వ్యవహించారు. ఈ సందర్భంగా ఎంపి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యం, విద్యా, వ్యవసాయం, పంచాయితీరాజ్, ప్రణాళికా, జిల్లా గ్రామీణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పట్టాణాభివృద్ధి, పరిశ్రమలు తదితర 20 శాఖలకు సంబందించి జిల్లాలో అమలు జరుగుతున్న పనితీరును సమీక్షించామన్నారు. 2022-23 ఆర్ధిక సంవత్సరంలో జరిగిన కేటాయింపులు ఖర్చులు వివరాలను సమీక్షించామన్నారు. అదేక్రమంలో 2023-24 ఆర్ధిక సంవత్సరానికి సంబందించి వివిధ శాఖలు ద్వారా చేపడుతున్న కార్యచరణ ప్రణాళిక పై అధికారులు కమిటీ ముందు సమగ్ర సమాచారాన్ని వుంచడం జరిగిందన్నారు. తొలిసారిగా జిల్లా ఏర్పాటు అయిన తరువాత దిషా సమావేశం




ఏర్పాటు చేసామన్నారు. ఈ సమావేశంలో గౌరవ సభ్యులు తెలియ జేసిన సూచనలు సలహాలను మినిట్స్ లో పొందుపరచి తదుపరి సమావేశంలో తీసుకోవలసిన చర్యలపై సమీక్షస్తామని యంపీ మార్గాని భరత్ తెలిపారు. జననీ సురక్ష కింద రూ.59.78 లక్షలు ఖర్చు చేసి 6,343 మందికి, జననీ శిసు సురక్ష యోజన కింద రూ.1.15 కోట్లు ద్వారా 6250 మందికి ప్రయోజనం చేకూర్చామన్నారు. ప్రధానమంత్రి మాతృయోజన కింద12920 మందికి రూ.6.46 కోట్లు అందించామన్నారు. విద్యాశాఖద్వారా జగనన్న గోరుముద్ద కింద 984 పాఠశాలల్లో 107430 మందికి ప్రయోజనం కలిగిందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా 2023 సంవత్సరం ఖరీఫ్ గాను వరి పంటకు 97449 మంది, మినుము పంటకు 3616 మందిని ఈ పంట కింద నమోదు చేసామన్నారు. వైఎస్సార్ యంత్రసేవా పథకం ద్వారా యంత్ర పరికరాలను అందిస్తున్నామన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా 1 లక్షా 2 వేల మందికి 57 లక్షల 82 వేల పనిదినాలు కల్పించి 98 శాతం లక్ష్యాలను సాదించామన్నారు. 2022-23 వేతనాలు కింద రూ.12,377, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 9336 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అమృతసరోవర్ కింద 75 చెరువును అభివృద్ధి చేస్తున్నామన్నారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన ఉపాధిహామి ద్వారా ప్రాధాన్యభవనాలకు రూ. 289 కోట్ల అంచనాలతో ప్రారంభించి ఇప్పటి వరకు రూ. 193 కోట్లు ఖర్చు చేశామన్నారు. రైల్వే, పోస్టల్, సర్వే, హౌసింగ్, ప్రణాళికా తదితర శాఖల అధికారులు నివేధికలపై చర్చించి సభ్యులు తగు సూచనలు జారీ చేసారు. హొం మంత్రి డా. తానేటి వనిత ప్రభుత్వం అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో చిత్తశుద్ది జవాబుదారీతనం ఉండాలని ఆ క్రమంలో వివిధ శాఖలు నియోజకవర్గాల స్థాయిలో అమలు చేస్తున్న పథకాల వివరాలు, లబ్దిదారుల వివరాలు ప్రజా ప్రతినిధులకు అందజేయాలని పేర్కొన్నారు. ప్రజలు అర్హత ఉండి ఆపథకాలు పొందని వారు ఉండకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు పనితీరు చూపాలని తెలిపారు. జిల్లా కలెక్టరు డా. కె.మాధవీలత మాట్లాడుతూ తొలిసారిగా దిషా సమావేశం నిర్వహించుకుంటున్నామని జిల్లా నూతనంగా ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. గౌరవ సభ్యులు పేర్కొన్న అంశాలను నమోదు చేసి తదుపరి సమావేశానికి కమిటీ ముందు ఉంచుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వార అందజేస్తున్న నిధుల వినియోగ పత్రాన్ని నిర్ణీత వ్యవధిలో అందజేయాల్సి ఉంటుందన్నారు. తదుపరి సమావేశం నాటికి మరింత సమగ్రంగా పూర్తి స్థాయిలో నివేధికలను రూపొందించి, స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సత్తి సూర్య నారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, జ్యోతుల చంటిబాబు, జిల్లా కలెక్టరు డా. కె.మాధవీలత, జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్‌భరత్, మున్సిపల్ కమీషనర్ కె.దిమనేష్ కుమార్, ప్రతినిధి సభ్యులు ధర్మేంద్ర కుమార్ జైన్, పి.సుధారాణి, వై.దుర్గా, కె.విజయరాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు వై.సతీష్ చంద్రస్టాలిన్, టి.శ్రీనివాసరావు, వి.రవికుమార్, యంపీపీలు, పోస్టల్ ప్రతినిధి పి. కోమాల్ కుమార్, జిల్లా అధికారులు ఎస్.సుభాషిని, ఎస్. మాధవరావు, ఏబీవీ ప్రసాద్, ఎస్. అబ్రహం, ఏ. ముఖలింగం, యం. సుబ్రహ్మణ్యం, జి.పరశురామ్, డా. కె. వేంకటేశ్వరరావు, డా.ఎన్.వసుందర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ పనుల ద్వారా ఉచిత కుళాయిలు : హొమ్ శాఖా మంత్రి వనిత



తాళ్ళపూడి, జూన్ 27, (ప్రభాతవార్త): ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఉచితంగా అందించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర హొమ్ శాఖ మాత్యులు డా.తానేటి వనిత అన్నారు. తాళ్ళపూడి మండలానికి 1కోటి 97 లక్షల రూపాయలతో మంజూరైన కేంద్ర ప్రభుత్వ పథకానికి మంత్రి వనిత శ్రీకారం చుట్టారు. మంత్రి పైలాన్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో తాళ్ళపూడి వచ్చిన మంత్రికి తాళ్ళపూడి మండల వైకాపా నాయకులు స్వాగతం పలికారు. ఆర్ డబ్ల్యూ ఎస్ డి.ఈ అప్పారావు మంత్రికి పూల బొకే అందచేశారు. సంబంధిత అధికారులు ఏ.ఈ సూర్జహాన్ మాట్లాడుతూ మొదటి విడతలో ఏడు గ్రామాలకు చెందిన పైప్ లైన్స్, కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని, రెండో విడతలో మిగతా గ్రామాలకు పనులు చేపడతామని తెలిపారు. ఇదిలా వుంటే జలజీవన్ మిషన్ ప్రారంభం కోసం ఏర్పాటు చేసిన శిలా పలకం పై పేర్లు వేయించటంలో తప్పులు దొర్లాయని ప్రోటోకాల్ పాటించకపోగా, కొద్ది మందికి అవమానం కలిగేలా ఉందని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఏ.ఎం.సి. వల్లభసెట్టి శ్రీను, వైకాపా మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు సిద్దంశెట్టి కృష్ణ, మహిళా ఆధ్యక్షురాలు దమయంతి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు బంగ్రెడ్డి వెంకటేశ్వరరావు, సొసైటీల అధ్యక్షులు కుంటముక్కల కేశవ్, శ్రీకృష్ణ దేవరాయలు, ఎస్సి నాయకులు బంగ్రెడ్డి సత్తులు, యాళ్ల బాబూరావు, నాని, పిట్టా శ్రీను, నూతంగి సురేష్, సిర్రా గోపి, నవీన్ తదితరులు హాజరయ్యారు.

# మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్




రాజమహేంద్రవరం, జూన్ 27, (ప్రభాతవార్త): తూర్పు గోదావరి జిల్లాకి చెందిన మీడియా ప్రతినిధులకు 2023-2024 సంవత్సరాలకు చెందిన అక్రిడిటేషన్ కార్డులను అందచెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమావేశం సందర్భంగా రాష్ట్ర హొం మంత్రి తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్‌రామ్, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, సత్తి సూర్యనారాయణ రెడ్డిల చేతుల మీదుగా పలువురు పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను అందచేశారు.

# మోడేకుర్రులో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఆత్మహత్య

## - మృతిపై వ్యక్తమవుతున్న సందేహాలు
## - సందేహాలు ఉంటే చెప్పండి : డీఎస్పీ రమణ
## - సమగ్ర దర్యాప్తు జరిపించాలి : జూనియర్ ఎన్టీఆర్





కొత్తపేట, జూన్ 27, (ప్రభాతవార్త): కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలి వారి పాలెంలో మేడిశెట్టి శ్యామ్ మణికంఠ (21) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మణికంఠ జూనియర్ ఎన్టీఆర్ అభిమానిగా గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఆత్మహత్యకు పాల్పడే ముందు సెల్ఫీ వీడియో తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చి వైరల్‌గా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇతని స్వగ్రామం కాత్రేనికోన మండలం కుప్పిగుంట కాగా తల్లిదండ్రులు కొన్ని సంవత్సరాల క్రితమే బ్రతుకుతెరువు కోసం తిరుపతి పట్టణానికి వలస వెళ్లారు. ఇదిలా ఉంటే పది రోజుల కిందట శ్యామ్ మణికంఠ తన తల్లి గారి ఊరైన కొత్తపేట మండలం మోడేకుర్రు వచ్చి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి బంధువులు అందరూ కూడా తిరుపతిలో ఉండడంతో అతను ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. శ్యామ్ మణికంఠ ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు వీరాభిమాని. అయితే అతను ఉరి వేసుకుని ఉన్నట్టు కనిపిస్తున్నా అతని మృతిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కాళ్ళు నేలకు తాకుతూ ఉండడం, ఒంటిపై గాయాలు ఉండడంతో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**యువకుడి మృతిపై సందేహాలు ఉంటే చెప్పండి : కొత్తపేట డీఎస్పీ కే.వీ.రమణ**

ఎన్టీఆర్ వీరాభిమాని మేడిశెట్టి శ్యామ్ మణికంఠ మృతిపై సందేహాలు, సమాచారం ఉంటే తమను సంప్రదించాలని కొత్తపేట డిఎస్పీ కే.వీ.రమణ సూచించారు. కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలివారిపాలెంలో ఈనెల 25వ తేదీ ఉదయం మేడిశెట్టి శ్యామ్ మణికంఠ అనే యువకుడు ఉరి వేసుకుని చనిపోయి ఉండగా తమ సిబ్బంది గుర్తించారని డీఎస్పీ రమణ విలేకరులకు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలిస్తే జేబులో బ్లేడు, ఫోను ఉన్నాయన్నారు. బ్లేడుతో చేయి మణికట్టును కోసుకున్నట్లుగా ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించామన్నారు. మృతుని వివరాలు సేకరిస్తే కాత్రేనికోన మండలం కుప్పిగుంటకు చెందిన వాడిగా తెలిసిందన్నారు. పదేళ్లుగా అతడి తల్లిదండ్రులు మేడిశెట్టి శ్రీనివాస్ దంపతులు కుటుంబంతో సహా ఉపాధి నిమిత్తం తిరుపతిలో (మిగతా 8వ పేజీలో)

# శ్యాం మణికంఠ మృతిపై అనుమానాలు నివృత్తి చేయాలి : తెలుగుదేశం డిమాండ్

కొత్తపేట, జూన్ 27 (ప్రభాతవార్త) : జూనియర్ ఎన్టీఆర్ అభిమాని మేడిశెట్టి శ్యాం మణికంఠ అనుమానాస్పద మృతిపై వారి తల్లిదండ్రుల అనుమానాలు నివృత్తి చేయాలని, సమగ్ర విచారణ జరిపించాలని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి నాయకులు బండారు సత్యానందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, దాట్ల బుచ్చిబాబు, గంటి హరీష్ మాధుర్, వోక ఆనంద సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలివారిపాలెంలో అనుమా నాస్పద స్థితిలో మృతి చెందిన శ్యామ్ మణికంఠ మృతిపై మణికంఠ తల్లిదండ్రులతో కలిసి



కొత్తపేట పోలీస్ స్టేషన్లో సీఐ రజనీ కుమార్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు మాట్లాడుతూ శ్యామ్ మణికంఠ చెబు తున్న సెల్ఫీ వీడియో, శరీరంపై గాయాలు ఒకదాని కొకటి పొంతన లేకుండా ఉన్నాయని, వారి తల్లిదండ్రుల ఆవేదనను పరిశీలనలో తీసుకుని సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

# జంతు వధ, అక్రమ రవాణా నిషేధం : జిల్లా ఎస్పీ శ్రీధర్



**అమలాపురం టౌన్ , జూన్ 27, (ప్రభాతవార్త):** ఈ నెల 29వ తేదీ బక్రీద్ పండగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు ఆదేశాల మేరకు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏ విధమైన జంతువుల అక్రమ రవాణా, జంతు వధలకు పాల్పడకూడదని జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ అన్నారు. అనిమల్ వెల్ఫేర్ బోర్డు మార్గదర్శకాలను పాటించాలన్నారు. కోనసీమ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా, డి సి. ఆర్. బి, సీఐ డి.వెంకటేశ్వరరావు (87126 92102) నియమించినట్లు ఆయన తెలిపారు. బక్రీద్ పండగ సందర్భంగా జంతు వధలను ఆంధ్ర ప్రదేశ్ కౌ స్లాటర్ ప్రోహిబిషన్ అండ్ అనిమల్ ప్రెజర్వేషన్ యాక్టు 1977ల ప్రకారము చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# కెనరా బ్యాంక్ ఛైర్మన్‌ను కలిసిన రుద్రరాజు



**మలికిపురం, జూన్ 27, (ప్రభాతవార్త):** కెనరా బ్యాంక్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కలిదిండి సత్యనారాయణ రాజుని బెంగళూరులో వారి ప్రధాన కార్యాలయం నందు సోమవారం మధ్యాహ్నం రుద్రరాజు గోపాలకృష్ణరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే ఇచ్చి అభినందించిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు. వీరి స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా కైకలూరు. గతంలో కెనరా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారని అన్నారు. ఈయన హయాంలో కెనరా బ్యాంక్ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని గోపాలకృష్ణరాజు అన్నారు.

# యానాంలో జిల్లా స్థాయి యువ ఉత్సవం

**యానం, జూన్ 27, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర యానం ఆధ్వర్యంలో ఈనెల 29 గురువారం ఉదయం 10 గంటల నుండి స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి యువ ఉత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి తిర్రి గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి, స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య కేసులో బంధువులు అరెస్టు

**యు.కొత్తపల్లి, జూన్ 27, (ప్రభాతవార్త):** ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో నలుగురు బంధువులను అరెస్టు చేసినట్లు మంగళవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 24 తేదీ రాత్రి మండలంలోని శ్రీరాంపురం శివారు పాటి వారి పాలేనికి చెందిన పాటి రూపాదేవి ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో అత్తమామలు తాతారావు, సత్యవతి, ఆడపడుచులు కుక్కల సత్యవేణి, అనుసూరి దుర్గా భవానిలులను ఇంచార్జ్ ఎస్సై ఆచంటి సత్యనారాయణ అరెస్టు చేసారు. పరారీలో ఉన్న భర్త పిఠాపురం జెఎఫ్ సియం కోర్టులో లొంగిపోగా రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

# వికలాంగుల ఉద్యమాల సారథి హెలెన్ కెల్లర్ 143వ జన్మదిన వేడుకలు



**యానం, జూన్ 27, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం దివ్యాంగులు అందరూ హెలెన్ కెల్లర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితములో ముందుకు వెళ్లాలని చైల్డ్ లైన్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం యానాం బీచ్ రోడ్డులో గలఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల నందు హెలెన్ కెల్లర్ 143వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైల్డ్లైన్ ఇన్చార్జ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మనసిక దివ్యాంగులు పిల్లలుచే ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంధులకు, బధిరులకు, మూగవారికి వారధిగా, వికలాంగుల ఉద్యమాల సారథిగా ప్రపంచ స్థాయిలో పేరొంది ఎందరెందరికో స్ఫూర్తినిచ్చిన హెలెన్ కెల్లర్‌ను ప్రతి దివ్యాంగులు ఆదర్శగా తీసుకోవాలని చూపు, మాట, వినికిడి లేకపోయినా ఒక రచయిత్రిగా అనేక దేశాలలో తన ప్రసంగాలు ద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందని ఇలాంటి వ్యక్తులను గుర్తు చేసుకొంటూ జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఉదయకుమారి, సుశీల, మహేశ్వరీ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక్య శ్రద్ధ తీసుకోవాలని మానసిక దివ్యాంగుల పిల్లలను సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సిబ్బంది జి.వి.వి.ఎస్. తాతారావు, కె.దేవి, శ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎన్.విజయలక్ష్మి, ఎమ్.గీత పేరెంట్స్ పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ "వస్తున్నా - మీ గ్రామానికి- మీ అనంత లక్ష్మి

## కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి

**కాకినాడ రూరల్, జూన్ 27, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలనే ప్రధాన లక్ష్యంతో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ "వస్తున్న మీ గ్రామానికి మీ అనంత లక్ష్మి" కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ ఆవిష్కరించారు. రాజమండ్రి మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన మినీ మానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రీకారం చుట్టారు. కాకినాడ రూరల్ మండలంలోని వలసపాకల గ్రామంలోనీ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మానిఫెస్టోను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు "వస్తున్నా మీ గ్రామానికి మీ అనంత లక్ష్మి" కార్యక్రమం ద్వారా మినీ మానిఫెస్టో కరపత్రాలతో ప్రతీ ఇంటిని సందర్శించి టీడీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా,టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి మహాశక్తి, అన్నదాత, బీసీలకు రక్షణ చట్టం, యువగళం, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్ పథకాల ప్రయోజనాలను వివరించాడం జరుగుతుందన్నారు. మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలతో కూడిన ఫ్లెక్సీలను నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేయనున్నామని, భవిష్యత్తు గ్యారెంటీ "చైతన్య రథం" ద్వారా గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపున కాకినాడ రూరల్ నుండి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంసిద్ధం చేసుకుంటున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాలతో బరిలో నిలుస్తామని తెలిపారు.నియోజక వర్గంలో ప్రజానీకానికి తాము చెయ్యబోయే



అభివృద్ధి కార్యక్రమాలతో, ప్రజల ఆకాంక్ష అనుగుణంగా మానిఫెస్టో తయారు చేసామని, త్వరలోనే పాత్రికేయుల సమావేశం నిర్వహించి అందుకు సంబందించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తాము అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి పనులు చేపట్టినప్పటికీ నేటి ప్రభుత్వం వాటిని పూర్తి చేయలేని దయనీయ స్థితిలో ఉన్నదని నియోజకవర్గంలో 264 పోలింగ్ బూత్‌లకు కన్వీనర్లను, 10 క్లస్టర్ ఇన్చార్జిలను నియమించడం జరిగిందన్నారు. ఈనెల 29న కరప మండలం కొంగోడు గ్రామం నుండి వస్తున్న మీ ఇంటికి మీ అనంతలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి పిల్లి అనంతలక్ష్మీ విజయం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, మాజీ జెడ్పీటిసి బుంగా సింహాద్రి, మట్ట ప్రకాష్ గౌడ్, పలివెల త్రిమూర్తులు, పాలిక సూర్య ప్రకాష్, తాతపూడి రామకృష్ణ, బొజ్జ భవాని సాంబశివరావు, మిరపల సూర్య ప్రకాష్, పెంకె వీరబాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొమ్ములిచ్చుకో... చెరువు తవ్వుకో





**అయినవిల్లి, జూన్ 27, (ప్రభాతవార్త):** ఆక్వా రంగంలోనూ మాఫియా జడలు విప్పుతోంది. చట్టాన్ని చెరువుల పాల్జేస్తోంది. అక్రమం ఆ గట్లపై వికటాట్టహాసం చేస్తోంది. చేలను చటుక్కున మాయం చేసేస్తోంది. రాత్రికి రాత్రి చేపల చెరువుల్ని పుట్టిస్తోంది. అమాయక రైతుల్ని నయానో భయానో దారికి తెచ్చుకుని లీజు పేరిట వందలాది ఎకరాల పంట భూముల్ని హస్తగతం చేసుకుంటున్న ఆక్వా మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండానే చెరువులుగా మార్చేస్తోంది.

చేలను చెరువులుగా మార్చేందుకు కనీసం దరఖాస్తు చేయకుండా దందా సాగిస్తోంది. కాసులు మరిగిన అధికారులు నిబంధనలను గాలికొదిలేస్తుండటంతో.. ఆ చెరువుల సమీపంలో వరి పండించే రైతులు నష్టాల పాలవుతున్నారు. చివరకు తమ భూములనూ ఆక్వా మాఫియాకు అప్పగించాల్సి వస్తోంది. అయిన విల్లి మండలం నేదునూరు గ్రామంలో ఆక్వా మాఫియా రాజ్య మేలుతోంది. పోతుకుర్రు, కె జగన్నాథపురం, భాగం, అయినవిల్లి గ్రామాలలో చాపకింద నీరులా ప్రవహిస్తూ వరి చేలను చేపలు చెరువులుగా మార్చేస్తోంది. అక్రమాల పంజా విసిరి రైతుల్ని వలలో బిగిస్తోంది. రెండు పంటలూ పండే భూములను హస్తగతం చేసుకుని వందల ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే యథేచ్ఛగా చేపలు, రొయ్యల చెరువులు తవ్వేస్తున్నారు. తొలుత సారవంతమైన భూముల మధ్య నాలుగైదు ఎకరాల పొలాన్ని లీజుకు తీసుకోవడం.. అందులో చేపలు లేదా రొయ్యల చెరువు తవ్వడం చేస్తున్నారు. పొలాల మధ్యలో చెరువు తవ్వడం వల్ల అందులోంచి వచ్చే కలుషిత నీటివల్ల దాని చుట్టుపక్కల భూముల్లో పంటలకు నష్టం వాటిల్లుతోంది. దీనిని సాకుగా తీసుకుని సమీపంలోని పొలాలన్నిటినీ లీజుకు తీసుకుని 30 నుంచి 50 ఎకరాలను ఒకే ప్లాటుగా చేసి చెరువులు తవ్వుతున్నారు. క్రమంగా ఇలా ఆయకట్టు పరిధిలోని మొత్తం చేలను చెరువులుగా మార్చేస్తున్నారు. ఈ మాఫియాకు అధికారులు, అధికార పార్టీ నేతలు పూర్తిస్థాయిలో అండదండలు ఇస్తుండటంతో ఆడింది ఆట.. పాడింది పాట అన్నట్టుగా మారిపోయింది.

**ముందు తవ్వకాలు.. ఆనక అనుమతులు**

లీజుదారులు స్థానిక అధికారులతో కుమ్మక్కై ముందుగా చెరువులు తవ్వేస్తున్నారు. ఆ తర్వాత తాపీగా అనుమతులకు దరఖాస్తు చేస్తున్నారు. ఇటీవల మీసేవా కేంద్రం నుంచి నకిలీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నా, దర్యాప్తు సమయంలో మండలంలో వందల ఎకరాల్లో అనధికార అనుమతులతో చెరువులు తవ్వేసినట్టు బహిర్గతమైంది. అయినా అధికారులు స్పందించకపోవడం గమనార్హం. మండలంలో వరి ఆయకట్టు మాయమవుతోందని రైతులు ఆందోళన చేస్తున్నా ఒక్క అధికారిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడటం లేదు.

# పార్టీ మారే ప్రసక్తే లేదు

## నా మాటలు వక్రీకరించారు : మంత్రి విశ్వరూప్ వివరణ



**అమలాపురం రూరల్, జూన్ 27, (ప్రభాతవార్త):** సీఎం జగన్ క్యాబినెట్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా కొనసాగుతున్నాను. వైసీపీ అభిమానిగా జగన్ పార్టీలో బాధ్యతగా పనిచేస్తున్నాను... సీఎం జగన్ నా నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయలేదు... అలాంటప్పుడు పార్టీ మారే ఆవశ్యకత ఎందుకు వస్తుంది... ఎప్పటికీ పార్టీ మారే ప్రసక్తే లేదు...కానీ నా మాటలను వక్రీకరించి తప్పుడుగా ప్రచారం చేయడం చాలా బాధాకరమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే మంత్రి విశ్వరూప్‌కు సంతోషమే అన్నట్లుగా మీడియా, సోషల్ మీడియాల్లో ప్రచారం చక్కర్లు కొట్టడంతో మంత్రి విశ్వరూప్ స్పందించారు. అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లిలో గల మంత్రి స్వగృహం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను తిరుమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో పాత్రికేయులు కలిశారన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వారాహి యాత్ర నిర్వహిస్తున్నారని, దీనిపై మీరు ఏ విధంగా స్పందిస్తారంటూ ప్రశ్నించారన్నారు. దాంతో తాను సమాధానం ఇస్తూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేసి సీఎం కావచ్చునని, కానీ అందుకు తగ్గట్టుగా స్థానాలు సంపాదించి, మెజార్టీ సాధించాలని అన్నానని, కానీ నా మాటలను వక్రీకరించి ప్రచారం చేయడం చాలా బాధాకరమని మంత్రి విశ్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తనకు పార్టీ మారాల్సిన అవసరం ఏముందంటూ ప్రశ్నించారు. తాను వైయస్సార్ అభిమానిని, ఆయన ప్రభుత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశానని,మంత్రిగా ఉన్నప్పుడే రాజీనామా చేసి రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో జగన్ వెంట వచ్చానని చెప్పుకొచ్చారు అలాంటప్పుడు తనకు పార్టీ మారాల్సిన అవసరం ఎందుకు వస్తుందని ఎదురు ప్రశ్నించారు. సీఎం జగన్ తనను క్యాబినెట్ లోకి తీసుకున్నారని, రెండున్నర ఏళ్ల అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా ప్రమోషన్ ఇచ్చారని వివరించారు. అంతటి బాధ్యతను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచినప్పుడు తానెల పార్టీ మారతానన్నారు. అలాగే తాను వ్యక్తిగతంగా ఎవ్వరని దూషించనని, అటువంటి సంస్కృతి నాది కాదని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమలో జిల్లాలో కాపు, దళిత, శెట్టిబలిజ వర్గాలు ప్రధానమైనవని, ఏ ఒక్క కులంపైన తనకు చిన్న చూపు లేదని స్పష్ట చేశారు. అన్ని వర్గాలను సమానంగా చూసిన నాడే కోనసీమలో మనుగడ ఉంటుందన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో వ్యక్తిగతంగా ఎవరిని దూషించలేదని, అలాగే ఏ పార్టీని విమర్శించలేదన్నారు. దివంగత బత్తిన సుబ్బారావు, మాజీ లోక్సభ స్పీకర్ జిఎంసి బాలయోగి వంటి మహానుభావుల వద్ద ఎంతో నేర్చుకున్నానని, తనకు ఏ ఒక్కరిని విమర్శించే సంస్కృతి మంత్రి విశ్వరూప్ అన్నారు. కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఇకపై అటువంటి వాటికి స్వస్తి పలకాలని హితవు పలికారు. పాత్రికేయుల సమావేశంలో జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, పట్టణ అధ్యక్షులు సంసాని బులినాని, ఉప్పలగుప్తం మండల పార్టీ అధ్యక్షులు బద్రి బాబ్జి, నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు, తిరికోటి సతీష్, చిక్కం సూరిబాబు, రేవు శ్రీనుబాబు, ఈతకోట శ్రావణ్, దూనబోయిన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుపాలెంలో ఇంటింటికి బిజెపి



**మలికిపురం, జూన్ 27, (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ, రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ తొమ్మిది సంవత్సరాలలో, దేశంలో అనేకమైనటువంటి మౌలిక వసతులు కల్పించి, రాష్ట్రానికి కోట్లాది నిధులు సమకూర్చి, గ్రామస్థాయిలో అభివృద్ధి చెందటానికి అనేకమైనటువంటి పేదవారికి అనేక పథకాలను ప్రవేశపెట్టి, నిరంతరం దేశ ప్రజల కోసం మంచి కార్యక్రమాలు చేస్తూ, ముందుకు వెళుతున్నటువంటి దేశ ప్రధానమంత్రి చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేస్తూన్నామని ఈ సందర్భంగా తెలిపారు. అందులో భాగంగా మలికిపురం మండలం తూర్పు పాలెం గ్రామంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని పాంప్లెట్స్ ఇచ్చి గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని ఉచిత రేషన్, అంగన్వాడీ కేంద్రం ద్వారా పౌష్టిక ఆహారం మరియు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు డ్వాక్రా ద్వారా సహకారనందిస్తున్నటువంటి వేలాది రూపాయలు, పనికి ఆహార పథకం ద్వారా పనిచేసే కార్మికులకు పూర్తి వేతనం కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తుందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి సౌకర్యాన్ని కలిగించిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అడబాల రాంబాబు, మండల అధ్యక్షుడు కాపిశెట్టి కనికేశ్వరరావు, జిల్లా ప్రచార కార్యదర్శి నక్కా త్రిలోచనారావు, కిసాన్మోత్సవ మండల అధ్యక్షుడు సుంకర రఘుబాబు, జిల్లా సెల్ కన్వీనర్ అడబాల నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అడబాల వెంకన్నబాబు, కుంచే పెరుమమాళ్లు పాల్గొన్నారు.

# కుండలేశ్వరుని సేవలో చాగంటి



**కాట్రేనికోన, జూన్ 27, (ప్రభాతవార్త):** ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మ చాగంటి కోటేశ్వరరావు మంగళవారం కుండలేశ్వరంలో కొలువైన కుండలేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అంటారు. అలా పరిమళించిన పుష్పమే చాగంటి కోటేశ్వరరావు. ఒక మనిషి వందేళ్ళు గుర్తుండాలి అంటే ఆ మనిషి 100 సం.లు జీవించాల్సిన పనిలేదు. చాగంటివారిలా ఒక్కరోజు జీవించినా చాలు. పూర్వం ఏ ఇంట చూసినా ఉదయం నిద్ర లేచేసరికి ఆకాశవాణిలో భక్తిరంజనిలో వచ్చే భక్తిగీతాలతో లేదా వేంకటేశ్వర సుప్రభాతంతో రోజు ప్రారంభమయ్యేది. నేడు తెలుగువారి ఏ ఇంట అయినా చాగంటి వారి ప్రవచనంతోనే రోజు ప్రారంభమౌతుంది అనేది అక్షర సత్యం. సుందర శివరావు, సుశీలమ్మ దంపతులకు 1959 జూలై 14వ తేదిన, ఆషాడ శుద్ధ నవమి రోజున తూర్పు గోదావరి జిల్లా కాకినాడ పట్టణంలో వరప్రసాదంగా జన్మించారు చాగంటి కోటేశ్వరరావు సుశీలో మాతృ పుణ్యేన, పితృపుణ్యేన బుద్ధిమాన్ ధార్మికో పూర్వపుణ్యేన, స్వీయపుణ్యేన భాగ్యవాన్ అంటారు. ఏ వ్యక్తియైనా తన తల్లి చేసిన పుణ్యం వలన మంచి శీల సంపద కలవాడవుతాడు. తండ్రి చేసిన పుణ్యం వలన బుద్ధిమంతుడవుతాడు. తమ వంశపూర్వీకులు చేసిన పుణ్యం వలన ధర్మాత్ముడవుతాడు. తాను స్వయంగా చేసిన పుణ్యం వలన ధనవంతుడవుతాడు. అలా తల్లిదండ్రుల పుణ్యఫలం కొద్దీ, తన పూర్వ పుణ్యఫలంతో జన్మించిన కారణ జన్ములు చాగంటివారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ తనలో విద్యా తృష్ణ కూడా పెరుగుతూ మహానుభావుల వద్ద ఎంతో వినయంగా ఆధ్యాత్మిక విద్యార్జన చేసి వారిచే ఉత్తమ శిష్యునిగా మన్ననలు పొందారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం వృద్ధ గౌతమి నది తీరాన వెలసిన శ్రీ కుండలేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.. ఆలయ అర్చకులు కాళ్ళకూరి కామేశ్వర శర్మ తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందించారు.

# ఇంటింటా బిజెపి




**అయినవిల్లి, జూన్ 27, (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ తొమ్మిది సంవత్సరాల పరిపాలనా పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆపార్టీ నాయకులు మంగళవారం ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. తొత్తరమూడి, అయినవిల్లి, మాగం, జగన్నాథపురం గ్రామాలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అయోజి వేమ,పి.గన్నవరం అసెంబ్లీ కరీంనగర్ చీకురుమిల్లి వెంకటేశ్వరరావు ఇంటింటా తిరిగి రానున్న ఎన్నికల్లో బిజెపిని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి, మండల అధ్యక్షులు కుడుపూడి చంద్రశేఖర్, పసలపూడి శ్రీనివాసరావు, యనమదల రమణ, వేటుకూరి శ్రీనివాసరాజు, మిద్దె రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడేకుర్రులో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఆత్మహత్య

(5వ పేజీ తరువాయి)

ఉంటూ కూలి పని చేసుకుంటున్నారని చెప్పారు. అయితే యువకుడి మృతిపై ఎవరికైనా సందేహాలు ఉన్నా, సమాచారం ఉన్న తమకు తెలియజేయాలన్నారు. ఏదైనా సమాచారం ఇస్తే నిష్పక్షపా తంగా దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

**శ్యామ్‌మృతిపైసమగ్రదర్యాప్తుచేయాలి-సినీహీరోజూనియర్‌ఎన్టీఆర్**

తన అభిమాని శ్యామ్ మృతిపై హీరో జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ప్రెస్ నోట్ విడుదల చేసారు. శ్యామ్ మరణం అత్యంత బాధాకరమైన సంఘటన అని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ఎలా చనిపోయి ఉంటాడో తెలియకపోవడం మనసును కలచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై తక్షణమే దర్యాప్తు జరపాలని కోరారు. గతంలో శ్యామ్ జూనియర్ ఎన్టీఆర్‌పై అభిమానంతో ఓ కార్యక్రమంలో సెక్యూరిటీని దాటుకుని ఎన్టీఆర్ వద్దకు వెళ్ళి ఫోటో దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ సమయంలో సెక్యూరిటీ అతడిని అడ్డుకుంటుంటే ఎన్టీయార్ శ్యామ్‌ను పిలిచి ఆలింగనం చేసుకుని ఫోటో దిగారు. శ్యామ్ స్నేహితులు ఆ ఘట నను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

**కంటతడి పెట్టిస్తున్న సెల్ఫీ వీడియో:**

చనిపోయే ముందు శ్యామ్ తీసుకున్న సెల్ఫీ వీడియో అందరినీ కంటతడి పెట్టిస్తోంది.

తల్లిదండ్రులకు ఐ లవ్ యూ మమ్మీ డాడీ అని పదే పదే చెప్పిన శ్యామ్ తనకు జాబ్ ఇంట్రెస్ట్ లేదని, తన వల్ల కాని జాబ్ చేయలేనని చెప్పాడు. మళ్ళీ జన్మంటూ ఉంటే మీ కొడుకుగా పుడతానని ఆఖరి మాటలు చెప్పాడు.

# జనసేన ఫ్లెక్సీలు తీసివేయాలంటూ వైసీపీ కార్యకర్త వీరంగం

## ఫ్లెక్సీ కట్టిన జనసైనికుడు, అతని కుటుంబ సభ్యులు, విఆర్ఓపై దుర్భాషలు

## - మాచవరంలో పోలీస్ స్టేషన్‌కి వెళ్ళిన ఫ్లెక్సీ రగడ



**అంబాజీపేట, జూన్ 27, (ప్రభాతవార్త):** పైత్యం ముదిరి కళ్ళు బైర్లు కమ్మినట్లు పవన్ కల్యాణ్ మాటలు విన్నా, పవన్ కల్యాణ్ ఫోటో ఉన్న ఫ్లెక్సీలను చూసినా కొంతమందికి కడుపు మండిపోతుంది. ఏమి చేయాలో తెలియక కొన్నిచోట్ల కొంతమంది ఫ్లెక్సీలను ధ్వంసం చేస్తుండగా, మరికొంతమంది ఏదో సాకును చూపి ఫ్లెక్సీలు కట్టినవారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర పి.గన్నవరం నియోజకవర్గంలో సమీపించేసరికి అంబాజీపేట మండలం మాచవరం గ్రామంలో పితాని రామకృష్ణ అనే జనసైనికుడు తన ఇంటిపైనా, ఇంటి ఆవరణలో జనసేనాని ఫ్లెక్సీలను, జెండాలను కట్టుకున్నాడు. పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ఈ నెల 23న అంబాజీపేట, మాచవరం, ముంగండ, పి.గన్నవరంలలో జరిగింది. వారాహి విజయ యాత్ర ముగిసి మంగళవారం నాటికి నాలుగు రోజులైనా ఫ్లెక్సీలు తొలగించకపోవడంతో అదే గ్రామానికి చెందిన కాకర శ్రీనివాసరావు ఫ్లెక్సీలను తీసివేయాలంటూ కేకలు వేసాడు. నా ఇంటిపై నేను జనసేన ఫ్లెక్సీలను కట్టుకుంటే తీసేయమనడానికి నీవెవరు అంటూ రామకృష్ణ శ్రీనివాసరావును ప్రశ్నించడంతో సచివాలయం వద్ద జనసేన ఫ్లెక్సీలు పెట్టకూడదంటూ దౌర్జన్యానికి దిగాడని తెలిపారు. అడ్డుచెప్పిన రామకృషతో పాటు భవనంపై ఉండి క్రిందకు చూస్తున్న రామకృష్ణ కుటుంబ సభ్యులను దుర్భాషలాడాడన్నారు. అక్కడే ఉన్న వీఆర్వో ఐవివి. రమేష్‌తో దురుసుగా మాట్లాడుతూ జనసేన కార్యకర్త ఇంటిలో ఉన్న సచివాలయాన్ని వెంటనే కాళీ చేయాలని కేకలు వేసాడన్నారు. భవన యజమాని రామకృష్ణ సచివాలయ సిబ్బందిని ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని, అద్దె చెల్లించడంలో జాప్యం జరగడంతో రెండుసార్లు కార్యాలయాని తాళం వేస్తానన్నారని, కొంతమొత్తం అద్దె రూపంలో చెల్లించడంతో యధావిధిగా విధులు నిర్వహించుకుంటున్నామని వీఆర్వో రమేష్ తెలిపారు. రామకృష్ణ తన భవనం క్రింది భాగంలో గ్రామ సచివాలయం-4 కార్యాలయంనకు అద్దెకిచ్చారు. రెండున్నరేళ్ళుగా సచివాలయ కార్యాలయం నిర్వహిస్తున్నా ఎటువంటి ఇబ్బందులు లేవని, అద్దె సక్రమంగా చెల్లించకపోయినా ప్రజా అవసరాలకు ఉపయోగపడుతుందని సహకరిస్తున్నాని రామకృష్ణ తెలిపారు. సచివాలయ కార్యాలయంనకు గాని, సిబ్బందికి గాని, కార్యాలయంనకు వచ్చిపోయే ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బంది లేకుండా జనసేన ఫ్లెక్సీలను పెట్టానని, నా ఇంటి వద్ద ఫ్లెక్సీలను పెట్టుకుంటే దౌర్జన్యం చేయడంతో పాటు దుర్భాషలాడటం చాలా దారుణమన్నారు. ఇప్పటికి రూ.60 వేలు సచివాలయ కార్యాలయంనకు అద్దె బకాయి ఉన్నారని, దాంతో పాటు 14 నెలలుగా తన భవనంలోనే ఆర్బికేను నిర్వహించుకుంటున్నా దానికి అద్దె చెల్లించడం లేదన్నారు. తనంత తానుగా సచివాలయ కార్యాలయమును ఖాళీ చేయమనలేదని, వారికి ఇష్టం లేకపోతే రెండు కార్యాలయాలకు సంబంధించిన అద్దె మొత్తంను చెల్లించి తప్పుకోవచ్చని రామకృష్ణ తెలిపారు. తనపై, తన కుటుంబ సభ్యులపై దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేసిన వైసీపీ కార్యకర్త కాకర శ్రీనివాసరావుపై తగిన చర్యలు తీసుకోవాలని అంబాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని రామకృష్ణ తెలిపారు. జనసేన కార్యకర్త పితాని రామకృష్ణకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, రామబాణం, గుత్తుల ధర్మ, తోట బాబి, బండారు అబ్బులు తదితరులు మద్దతుగా నిలిచారు.

# తారకం మహోన్నత వ్యక్తి : మంత్రి విశ్వరూప్

**ముమ్మిడివరం, జూన్ 27, (ప్రభాతవార్త):** అంబేద్కరిజాన్ని తన చివరి శ్వాస వరకు ఆచరించి, ఆయన ఆశయాలను అమలు చేసిన మహోన్నత వ్యక్తి బొజ్జా తారకం అని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని బుద్ధ పార్కు ఆవరణలో తారకం 84వ జయంతోత్సవాల్లో భాగంగా విగ్రహ కమిటీ ఏర్పాటు చేసిన బొజ్జా తారకం నిలువెత్తు శిలా విగ్రహాన్ని మంగళవారం మంత్రి విశ్వరూప్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌లు ఆవిష్కరించారు. శిలాఫలకాన్ని ప్రముఖ రచయిత, తారకం సతీమణి విజయ భారతి, పతాక జెండాను పి అంజయ్యలు ఆవిష్కరించారు. అనంతరం తాడి తాతారావు కల్యాణ మండపం నందు ఏ రామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ కుల దౌర్జన్యానికి, వర్గ దోపిడీకి గురౌతున్న నిరుపేదల పక్షాన నిలిచి న్యాయ పోరాటం చేసి వారి హక్కులను పరిరక్షించడమే కాకుండా, అంబేద్కర్ ఆశయాలను పాటించి సమాజానికి స్ఫూర్తిని నింపిన వ్యక్తి తారకం అన్నారు. తారకం సతీమణి ప్రముఖ రచయిత్రి విజయ భారతి రచించిన బొజ్జా తారకం వ్యాసాలు అనే పుస్తకాన్ని అవిష్కటించారు. మరో అతిథి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను పూర్తిగా చదివి, రాజ్యాంగంపై అవగాహనతో అణగారిన వర్గాల



ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా జీవిత కాలం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన నిజమైన అంబేద్కరైట్ తారకం అన్నారు. స్థానిక శాసన సభ్యుడు పొన్నాడ సతీష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అన్యాయం జరిగినా ముందుండే వ్యక్తి తారకం అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత నేరేడుమిల్లి వెంకట్, విగ్రహ కమిటీ కన్వీనర్ పెనుమాల సుధీర్ సభ్యులు పెయ్యిల పరశురాముడు పచ్చిమాల బాబ్జి వజ్రపు శరత్ బుడితి శరత్ సఖిలే పృథ్వీరాజ్ పి ఎస్ ఎన్ మూర్తి, పి పావన ప్రసాద్ పెద్దిరాజు మల్లయ్య రాజు కాశి రామారావు డీన్ బాబు శాంతి సుధ, ఎం ఆశీర్వాదం, డి బి లోక్ మానవ హక్కుల సంఘం సభ్యులు ఆకుమర్తి రవి బొజ్జా అశోక్ జనార్దన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్

## - బ్యాంకు ఖాతాదారులు నగదుకు పూర్తి రక్షణ - అందుబాటులోకి రానున్న ఫోన్ పే గూగుల్ పే సేవలు : చైర్మన్ చిట్టూరి రవీంద్ర



**కాకినాడ సిటీ, జూన్ 27, (ప్రభాతవార్త):** కాకినాడ పట్టణంలో 1980 సంవత్సరం నుండి ఖాతాదారులకు మేలైన సేవలు అందిస్తూ కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తుందని బ్యాంకు చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. ఖాతాదారులకు మేలైన సౌకర్యాలను, సేవలను అందిస్తూ 18 శాఖలతో ప్రారంభమై 43 వసంతాలు పూర్తిచేసుకుని 44 సంవత్సరంలో అడుగు పెట్టిందని చైర్మన్ రవీంద్ర తెలిపారు. కాకినాడ టౌన్ బ్యాంక్ 44వ వార్షిక నివేదికను ఖాతాదారుల సర్వసభ్య సమావేశంలో వివరించారు. ఖాతాదారుల సౌకర్యార్థం ఫోన్ పే, గూగుల్ పే ఆన్లైన్ సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. మంగళవారం కాకినాడ గాంధీ నగర్లో ఉన్న యూనివర్సల్ కమ్యూనిటీ హాల్లో టౌన్ బ్యాంక్ చైర్మన్, పాలకవర్గం సభ్యులు బ్యాంక్ ప్రగతి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవీంద్ర మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 31 నాటికి 1039.13 కోట్లు బ్యాంక్ డిపాజిట్లు ఉండగా 682.82 కోట్లు రుణాలు గాను, పొదుపు రూపంలో 444.56 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు. బ్యాంకులో ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 52 వేల 728 మంది సభ్యులు ఉండగా 29.89 కోట్ల వాటా ధనం కలిగి ఉందన్నారు. బ్యాంకుకు మార్చి 31వ తేదీ నాటికి 159.79 కోట్లు సొంత నిధులు ఉన్నట్లు చెప్పారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 12. 39 కోట్లు లాభం వచ్చిందన్నారు. అలాగే ఎన్పిఎ గతేడాది 2.22శాతం ఉండగా ఈ ఏడాది మార్చి 31 నాటికి 1.21 శాతంగా ఉందన్నారు. అలాగే ఈ బ్యాంకు ఆడిట్ విభాగంలో ఏ గ్రేడ్ సాధించిందని తమ బ్యాంకు ఆర్బిఐ నిబంధనలకు అనుగుణంగా టైర్ 3లో నిలిచిందని చెప్పారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయం రామారావు పేటలో పాలక సభ్యులు, ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ల ప్లాజా నిర్మాణం కోసం బిల్డింగును సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ, ఆర్బీఐ, ఖాతాదారులు సేవల్లోనూ కాకినాడ టౌన్ బ్యాంక్ ముందుందని రవీంద్ర పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ఖాతాదారులకు ఇబ్బందులు పడకుండా జాతీయ విపత్తుల మేనేజింగ్ సంస్థ సూచనపై విశాఖలో డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంక్ పాలకవర్గ సభ్యులు తోట సుధీర్, డాక్టర్ నున్న నరసింహారావు, గొల్లపూడి కృష్ణమూర్తి, గారపాటి అచ్యుత కళ్యాణ్ ప్రసాద్, కంటిపూడి వివి సత్యనారాయణ, మదాని హుస్సేన్ మోహిద్దీన్ ఖాన్, డాక్టర్ పానుగంటి శ్రీనివాస ఠాగూర్, సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, బొల్లిన కృష్ణ స్వరూప్, ఎండి సుధీర్ కుమార్, అయ్యగారి వెంకటేష్, రెడ్డి వీర ప్రసాద్, పేపకాయల కృష్ణ, ఎన్ జనార్దన్ రెడ్డి, సీఈవో సి సుగుణరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్లైన్ సేవలను చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఖాతాదారులు అడిగిన ప్రశ్నలను, సందేహాలను చైర్మన్ చిట్టూరి ఆధ్వర్యంలో నివృత్తి చేశారు.

# ఘనంగా స్పందన ఎడ్యుకేషన్ అండ్ ఎంకరేజ్మెంట్ డీడ్



**మలికిపురం, జూన్ 27, (ప్రభాతవార్త):** మలికిపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విశ్వేశ్వరాయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్పందన ఈదా ఇంటర్నెషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలను మంచి పౌరులుగా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కొనే వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా సీడ్ (స్పందన ఎడ్యుకేషన్ అండ్ ఎంకరేజ్మెంట్ డీడ్) ప్రోగ్రాంను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్లుగా కోనసీమ జిల్లా అధ్యక్షులు ఎన్. రమేష్ బాబు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.వి.వి.వరప్రసాద్ పాల్గొని స్టడీ స్కిల్స్, ఎమోషనల్ స్కిల్స్, ఇంటర్ పెర్సొనల్ స్కిల్స్,ఫైనాన్సియల్, లైఫ్ స్కిల్స్ పైన మాట్లాడారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులలో మంచి ఆలోచన విత్తనాలు నాటే దిశగా ఫౌండేషన్ సభ్యులు ప్రయత్నిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు చింతామణి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీదారుల సంతృప్తి ప్రధానం

## - రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది

## - సేవల అర్జీలపైప్రత్యేకంగా దృష్టిసారించాలని అధికారులకు సూచన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 27, (ప్రభాతవార్త):** జగనన్నకు చెబుదాం (జేకేసీ) కార్యక్రమం కింద వచ్చే అర్జీల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్తి అత్యంత ప్రధానమని.. ముఖ్యంగా సేవలపై వచ్చే అర్జీలపై జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ), ప్రత్యేక కమిషనర్ (రైతు భరోసా కేంద్రాలు) గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది.. కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, గ్రామీణ నీటి సరఫరా తదితర విభాగాలకు సంబంధించి వస్తున్న అర్జీలు, వాటి పరిష్కారంపై ఆయా విభాగాల జిల్లాస్థాయి అధికారులతో చర్చించారు. ఇప్పటివరకు 3,082 జేకేసీ అర్జీలు రాగా.. ఈ అర్జీలను నిర్దేశ గడువులోగా పరిష్కరిస్తూ కార్యక్రమం అమల్లో కాకినాడ జిల్లా ముందు వరుసలో ఉందని.. ఇదే పనితీరు కనబరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సేవలకు సంబంధించి వచ్చే అర్జీలపై డివిజన్, జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేసేలా పరిష్కరించేలా చూడాలన్నారు. ఆయా అర్జీల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని గోపాలకృష్ణ ద్వివేది సూచించారు. కొందరు అర్జీదారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కలెక్టర్ డా. కృతికా శుక్లా నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలుచేసేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి సచివాలయాల వారీగా క్యాంపులు నిర్వహించి అక్కడికక్కడే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా కార్యక్రమంలో సీసీఆర్సీ కార్డులు, జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించాల్సి ఉంటుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వివరించారు. సమావేశంలో కాకినాడ ఆర్డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, కుడా వీసీ కె.సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, డీపీవో ఆర్.విక్టర్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# తిరుపతిలో రేపటినుంచి చతుర్వేద హావనం

## 35మంది రుత్విక్కులు వారంరోజులు కార్యక్రమం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** లోక శ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో 29వతేదీ గురువారంనుండి శ్రీనివాస చతుర్వేద హావనం నిర్వహిస్తోంది. ధార్మికసంస్థ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వారంరోజులు పాటు జరిగే ఈ చతుర్వేద హావనం సదస్సుకు దాదాపు 35మంది రుత్వికులు పాల్గొంటున్నారు.

ఈ వారంరోజుల కార్యక్ర మానికి హాజరవుతున్న 35మంది రుత్వికులకు వసతి, భోజన సదూపాయాలు ఎస్వీ వేదవిశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేయాలని సూచించారు. హోమం నిర్వహణకు అవసరమైన ద్రవ్యాలు ముం దుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. సాయంత్రంవేళ భక్తుల కోసం వేదప్రవచనాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# జులై 3న శ్రీమద్భాగవతం ప్రవచనం



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమల క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన పారాయణ యజ్ఞంలో జులై 3వతేదీ తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీమద్భాగవతం ప్రవచన కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రస్తుతం పారాయణం చేస్తున్న గరుడపురాణ పారాయణం జులై 2వతేదీతో ముగియనుంది. లోకక్షేమం కోరుతూ ఈ ఏడాది జనవరి 2న ప్రారంభమైన గరుడపురాణ పారా యణం ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్షప్రసారం అవుతుంది. నాదనీరాజన వేదికపై సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు శ్రీమద్ భాగవతం పారాయణాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాధశర్మ ప్రవచనం చేస్తారు.

# అలిపిరి ఘాట్‌లో గోడను ఆపై చెట్టును ఢీకొన్న కారు



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల డ్రైవర్లు తప్పిదం...నిర్లక్ష్యం....క్షణకాలం అజాగ్రత్త వెరసి వాహనాలు కొండలను, పిట్టగోడలను, రైలింగ్‌లను ఢీ కొని ప్రమాదాలకు గురవుతున్నాయి. వెరసి వాహనాల డ్రైవర్లు అజాగ్రత్త ప్రమాదాలకు కారణంగా మారాయి. తాజాగా మంగళవారం సాయంత్రం కర్నాటక బెంగుళూరుకు చెందిన వినయ్ యాత్రికుల కుటుంబం కారులో తిరుమలకు వచ్చారు. ఏడుకొండల వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యారు. కారు మొదటిఘాట్‌లో చివర అలిపిరి వద్దకు చేరుకునే ముందు కారుడ్రైవర్ల అజాగ్రత్త నిద్రపోవడంతో అదుపుతప్పి రక్షణగోడను ఢీ కొని ముందు చెట్టుకు గుద్దింది. దీంతో కారులో ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకోవడంతో ఉన్న నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. ఇద్దరు క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్‌ఒ అల్లం సురేంద్ర సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రుయాకు తరలించారు. వాహనాన్ని పక్కకు తప్పించారు. కారు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతోనే అదుపుతప్పి ప్రమాదం జరిగిందని భక్తులు తెలిపారు.



# సిఎం జగన్‌ను కలుసుకున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ షెల్లి సలేహిన్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్( చెన్నయి,సౌత ఇండియా) షెల్లి సలేహిన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఆయనను కలుసుకున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ కొద్ది సేపు ఆయనతో బేటీ అయ్యారు. ఏపీలో వ్యవసాయం. విద్య,వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, టెక్నాలాజీ వంటి కీలకాంశాలపై సీఎం జగన్‌తో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ చర్చించారు.ఆయా రంగాల్లో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ముఖ్యం, విద్య,వైద్యం, వ్యవసాయం రంగాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ సీఎం జగన్‌తో వ్యాఖ్యా నించారు.ఇవన్ని స్పూర్తిదాయకంగా ఉన్నాయన్నారు.పేదరిక నిరూ ్మలన దిశలో ఏపీ వేస్తున్న అడుగులు ఆదర్శనీయమన్నారు.పేదలకు చదువు అత్యావసరమని గ్రహించి, ప్రభుత్వ పాఠశాల్లోనే ప్రపంచ స్థాయి విద్యను అందించడం దూర దృష్టితో తీసుకున్న నిర్ణయమన్నారు.తమ ప్రభుత్వం సైతం ఈ విధానాలపై అధ్యయనం చేస్తోందన్నారు.బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ సీఎం జగన్ బేటీ అనంతరం ఘనంగా సత్కరించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందజేసారు.ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,బంగ్లాదేశ్ డిప్యూటి హైకమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు అత్యుత్తమ సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు!

## దేశంలోనే పలురకాల జబ్బులకు అత్యాధునిక వైద్యం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో అధునాతనంగా నిర్మితమవుతున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి దేశంలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా వైద్యసేవలందించేలా తయారవుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సుమారు 300కోట్ల రూపాయల అంచ



నాతో కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రిలో చిన్నపిల్లలకు సంబంధించి గుండె చికిత్సలతోబాటు న్యూరో, న్యూరోసర్జరీ, పల్మనాలజీ, యూరాలజీ తదితర సూపర్‌స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈఏడాది డిసెంబర్ ఆఖరుకు పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించేలా ప్రణాళికలు తయారుచేసి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మంగళవారం తిరుపతిలో నిర్మాణంలో ఉన్న పద్మావతి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒ సదా భార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఎస్టేట్ అధికారి లక్ష్మణమూర్తి, చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రి ఆర్ఎంఒ డాక్టర్ భరత్, ఇఇ కృష్ణారెడ్డి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు తదితరులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ఆస్పత్రి నిర్మాణం కోసం సేకరించిన భూమిలో ఉన్న రుయా ఆస్పత్రి క్షయ,ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్స వార్డును పరిశీలించారు. ఈ వార్డును తాత్కాలికంగా మరోచోటుకు తరలించాలని ఆదేశించారు. స్థలం గుర్తించి కొత్తభవనం నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే తిరుపతిలోని చిన్నపిల్లల హృదయాలయం గుండె మార్పిడి, గుండె శస్త్రచికిత్సల సేవల్లో ప్రపంచంలోని ఉత్తమ ఆస్పత్రుల సరసన చేరిందని ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ఆస్పత్రిలో ఇప్పటివరకు 1,450 గుండె ఆపరేషన్లు నిర్వహించి,పిల్లలకు కొత్త జీవితం ప్రసాదించినట్లు తెలిపారు. జీవన్‌దాన్ క్రింద నాలుగుగుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.

# నడకమార్గంలో ఫెన్సింగ్ సాధ్యంకాదు

## 7వమైలు అడవిలో తల్లిచిరుత సంచారం అపోహ, శేషాచలం కొండల్లో పెద్దపులి సంచారం లేదు, భక్తుల భద్రతకు టిటిడితో సమన్వయం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కాలినడక మార్గాల్లో తిరుమలకొండకు వచ్చే భక్తుల భద్రతకు అనేక చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర అటవీశాఖ ప్రధాన ముఖ్యసంరక్షణ అధికారి వై.మధుసూదన్‌రెడ్డి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. కాలినడక మార్గాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలిపిరి కాలినడక మార్గంలో ఇటీవల చిరుతపులి పిల్ల మూడేళ్ళ కౌశిక్‌ను నోటకరుచుకెళ్ళి దాడిచేసి ఆపై వదలి పెట్టిన ఘటన విదితమే. ఆ భగవంతుని దయ, కృపతోనే బాబు పునర్జన్మపొందాడని విశ్వాసం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన 24గంటల వ్యవధిలోనే చిరుతపిల్లను బంధించగలిగామన్నారు. అదే ప్రాంతంలో తల్లి చిరుత సంచారం ఉందనే విషయం అపోహమాత్రమేనని అన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సిసికెమెరాలతో నిఘా ఉంచామని, తల్లి చిరుత కోసం ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. నగకమార్గంలో చిరుతల సంచారం ఉంటే వాటిని ట్రాప్ చేసి ఇతరప్రాంతాలలో వదలిపెడతామన్నారు. శేషాచలం కొండల్లో ప్రస్తుతం పెద్దపులి సంచారం లేదన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో ఉన్న పెద్దపులుల కోసం బద్వేలు మీదుగా శేషాచలకొండలకు కారిడార్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. చిరుతల గణాంకాలు చేపట్టామని, వాటి సంఖ్యనిర్ధిష్టంగా చెప్పలేమన్నారు. భక్తులు ఆహారపదార్థాలను అటవీప్రాంతంలో పడవేయకుంటే చిరుతల సంచారాన్ని నివారించవచ్చన్నారు. గతంతో పోలిస్తే శేషాచలం అటవీప్రాంతం అడవి దట్టంగా పెరిగిందని, నడకదారుల్లో వన్యప్రాణుల సంచారం ఉంటుందన్నారు. రాత్రి సమయంలో భక్తులు గుంపులుగుంపులుగా వెళ్ళాలని మధుసూదన్‌రెడ్డి కోరారు. అటవీచట్టం ప్రకారం నడకమార్గంలో ఫెన్సింగ్ వేయడం కుదరదన్నారు. టిటిడితో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారం కోసం చూస్తామన్నారు. ఏనుగుల సంచారం విషయంలో ఎలాంటి ఆస్తి,ప్రాణనష్టం జరగకుండా పొరుగు రాష్ట్రాలతో కలసి సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టుబడిన ఎర్రచందనం అమ్మకాలు చేపడతామని, గత ఫిబ్రవరిలో 372టన్నులు అమ్మగా 272కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. రెండవ విడత అమ్మకాలకు కేంద్రం అనుమతినిచ్చిందని, టాస్క్‌ఫోర్స్, అటవీసిబ్బంది సమన్వయంతో కలసి పనిచేస్తున్నామని మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో తిరుపతి అటవీసర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న రాష్ట్ర అటవీశాఖ ప్రధాన ముఖ్యసంరక్షణ అధికారి వై.మధుసూదన్‌రెడ్డి విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఆధ్యాత్మిక నగరంలో సుందరంగా రేణిగుంట బిటిరోడ్డు!

## రూ.5.61కోట్లతో పనులకు టెండర్లు, తిరుచానూరు రైల్వేస్టేషన్‌కు మరింత సులభంగా రవాణా

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన యాత్రాస్థలం...ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఎంతో ప్రాధాన్యత ఉన్న.. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రేణిగుంట రోడ్డును సుందరంగా నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. సుమారు ఎనిమిదికిలోమీటర్ల వరకు ఉన్న ఈ రోడ్డును పూర్తిగా తారురోడ్డుగా తీర్చిదిద్దేందుకు టెండర్లు పిలిచి పనులు చేపట్టే ప్రక్రియకు ధర్మకర్తలమండలి ఆమోదం తెలిపింది. ఈ మార్గంలో ప్రస్తుతం రామానుజ విగ్రహం కూడలి మీదుగా హీరోహోండాషోరూమ్ వరకు శ్రీనివాససేతు ఫ్లైఓవర్ పనులు పూర్తయ్యాయి. రామానుజకూడలిలో మూడుమార్గాలు కలిసే అద్భుతమైన రింగురోడ్డుతరహాలో వాహనాలు కలసి ఎటువెళ్ళాలో ఆ దారిలో సులభంగా దారిమళ్ళి రాకపోకలు సాగేలా సేతు నిర్మాణం పూర్తికావస్తోంది. ఈ వలయాకారంలో తిరుచానూరు, ఆర్టీసి బస్టాండు,తిరుమలవైపు వెళ్ళే వాహనాలతోబాటు రేణిగుంట వైపు ఏకంగా విమానాశ్రయంకు చేరుకునేందుకు ట్రాఫిక్ సమస్య లేకుండా సాఫీగా వాహనాలు కదలిపోనున్నాయి.



తిరుపతి-రేణిగుంటవరకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఈ రోడ్డునుతిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధిని చేపడుతోంది. తారురోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత పూర్తిగా డివైడర్లు అభివృద్ధిచేసి, పచ్చని మొక్కలు, పూల మొక్కలతో బాటు భూగర్భ విద్యుత్ కేబుళ్ళ వ్యవస్థతో విద్యుత్‌దీపాలు వెలుగులు విరాజిల్లేలా ఏర్పాటుకానున్నాయి.ఇవన్నీ పూర్తయితే రామానుజకూడలి నుంచి రేణిగుంట వరకు ఉన్న రోడ్డు సుందరంగా తయారుకానుంది.

**రూ.5.61కోట్లతో బిటిరోడ్డు పనులు:** తిరుపతి నగరం స్మార్టుసిటీగా రూపుదిద్దుకోవడం దీనితో బాటు రేణిగుంట మార్గంలో శెట్టిపల్లి వద్ద తిరుచానూరు రైల్వేస్టేషన్ ఏర్పాటు కానుండటం తిరుపతి నగరం శివారు ప్రాంతాలు రియల్‌ఎస్టేట్ పరంగా అపార్టుమెంట్లు నిర్మితమవడం....అనేక రకాల పరిశ్రమలకు నిలయంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండటం వంటి ప్రధాన కారణాలతో రేణిగుంట మార్గానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. అంతేగాక కలియుగవైకుంఠం తిరుమలకు వచ్చే దేశవిదేశాల్లో నలుమూలల నుంచి భక్తులు రైళ్ళలో, విమానాల్లో రేణిగుంటలో దిగుతారు. అక్కడ నుంచి నేరుగా తిరుమలకు ప్రైవేట్ ట్యాక్సీల్లోనో, ఆర్టీసి బస్సుల్లోనూ చేరుకుంటున్నారు. ఇలా వస్తున్న వారిలో మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, ఢిల్లీ, పాండిచ్చేరి, ముంబై వంటి రాష్ట్రాలకు చెందిన భక్తులు ఉన్నారు. రేణిగుంటరైల్వేజంక్షన్ కావడంతో అర్ధరాత్రి రైళ్ళు దిగిన యాత్రికులు తిరుమలకు తిరుపతి మీదుగా చేరుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో యాత్రికులకు రవాణా కష్టాలు లేకుండా, వాహనాలు సాఫీగా ప్రయాణించేందుకు వీలుగా తిరుపతి రామానుజకూడలి నుండి రేణిగుంట జంక్షన్ వరకు నూతనంగా 5.61కోట్ల రూపాయల వ్యయంతో తారురోడ్డు నిర్మాణం కానుంది. ఈ పనులు రానున్న మూడునాలుగునెలల్లో ప్రారంభంకానున్నాయనేది తెలుస్తోంది. తిరుమలకు వస్తున్న లక్షమందిపైగా భక్తుల్లో సుమారు 10వేల మంది వరకు రేణిగుంట నుండి ప్రయాణిస్తున్నారనేది అంచనా. భక్తుల సౌలభ్యంకోసం, యాత్రికుల సాఫీ ప్రయాణం కోసం రేణిగుంటరోడ్డు సుందరంగా తయారుకానుందనేది తిరుపతి వాసులే గాక యాత్రికులు ఆశిస్తున్నారు.

# మోడేకుర్రులో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఆత్మహత్య

**కొత్తపేట, జూన్ 27 ప్రభాతవార్త:** కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలి వారి పాలెంలో మేడిశెట్టి శ్యామ్ మణికంఠ (21) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మణికంఠ జూనియర్ ఎన్టీఆర్ అభిమానిగా గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రెకెత్తించింది. ఆత్మహత్యకు పాల్పడే ముందు సెల్ఫీ వీడియో తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చి వైరల్‌గా మారింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. ఇతని స్వగ్రామం కాట్రేనికోన మండలం కుప్పిగుంట కాగా తల్లిదండ్రులు కొన్ని సంవత్సరాల క్రితమే బ్రతుకు తెరువు కోసం తిరుపతి పట్టణానికి వలస వెళ్లారు. ఇదిలా ఉంటే పది రోజుల కిందట శ్యామ్ మణికంఠ తన తల్లి గారి ఊరైన కొత్తపేట మండలం మోడేకుర్రు వచ్చి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి బంధువులు అందరూ కూడా తిరుపతిలో ఉండటంతో అతను ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. శ్యామ్ మణికంఠ ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు వీరాభిమాని. అయితే అతను ఉరి వేసుకుని ఉన్నట్టు కనిపిస్తున్నా అతని మృతిపై పలు సందేహాలు వ్యక్త_ం అవుతున్నాయి. కాళ్ళు నేలకు తాకుతూ ఉండటం, ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**యువకుడి మృతిపై సందేహాలు ఉంటే చెప్పండి: కొత్తపేట డిఎస్పీ కెవి రమణ:** ఎన్టీఆర్ వీరాభిమాని మేడిశెట్టి శ్యామ్ మణికంఠ మృతిపై, సందేహాలు, సమాచారం ఉంటే తమను సంప్రదించాలని కొత్తపేట డిఎస్పి కెవి రమణ సూచించారు. కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలివారి పాలెంలో ఈనెల 25వ తేదీ ఉదయం మేడిశెట్టి శ్యామ్ మణికంఠ అనే యువకుడు ఉరి వేసుకుని చనిపోయి ఉండగా తమ సిబ్బంది గుర్తించారని డిఎస్పి రమణ విలేఖరులకు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలిస్తే జేబులో బ్లేడు, ఫోను ఉన్నాయన్నారు. బ్లేడుతో చేయి మణికట్టును కోసుకున్నట్లుగా ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టంకు పంపించామన్నారు. మృతుని వివరాలు సేకరిస్తే కాట్రేనికోన మండలం కుప్పిగుంటకు చెందిన వాడిగా తెలిసిందన్నారు.పదేళ్లుగా అతడి తల్లి దండ్రులు మేడిశెట్టి శ్రీనివాస్ దంపతులు కుటుంబంతో సహా ఉపాధి నిమిత్తం తిరుపతిలో ఉంటూ కూలీ పని చేసుకుంటున్నారని చెప్పారు.



మృతుడు మేడి శెట్టి శ్యామ్ మణికంఠ(ఫైల్)

అయితే యువకుడి మృతిపై ఎవరికైనా సందేహాలు ఉన్నా, సమాచారం ఉన్న తమకు తెలియజేయాలన్నారు. ఏదైనా సమాచారం ఇస్తే నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

**శ్యామ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి: -సినిహీరో జూనియర్ ఎన్టీఆర్:** తన అభిమాని శ్యామ్ మృతిపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ప్రెస్‌నోట్ విడుదలచేశారు. శ్యామ్ మరణం అత్యంత బాధాకరమైన సంఘటన అని అతని కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ఎలా చనిపోయి ఉంటాడో తెలియకపోవడం మనసును కలచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రభుత్వ అధికారులు ఈవిషయంపై తక్షణమే దర్యాప్తు జరపాలని కోరారు.గతంలో శ్యామ్ జూనియర్ ఎన్టీఆర్‌పై అభిమానంతో ఓ కార్యక్రమంలో సెక్యూరిటీని దాటుకుని ఎన్టీఆర్ వద్దకు వెళ్ళి ఫోటో దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సమయంలో సెక్యూరిటీ అతడిని అడ్డుకుంటుంటే ఎన్టీఆర్‌శ్యామ్‌ను పిలిచి ఆలింగనం చేసుకుని ఫోటోదిగారు.శ్యామ్ స్నేహితులు ఆఘటన నను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

**కంటతడి పెట్టిస్తు_న్న సెల్ఫీ వీడియో:** చనిపోయే ముందు శ్యామ్ తీసుకున్న సెల్ఫీ వీడియో అందర్ని కంటతడి పెట్టిస్తోంది. తల్లిదండ్రులకు ఐలవ్‌యు మమ్మీ డాడి అని పదే పదే చెప్పిన శ్యామ్ తనకు జాబ్ ఇంట్రెస్ట్ లేదని, తన వల్ల కాని జాబ్ చేయలేనని చెప్పాడు. మళ్లీ జన్మంటూ ఉంటే మీ కొడుకుగా పుడతానని ఆఖరి మాటలు చెప్పాడు.



# కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆమె కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి. అనంతరం జ్ఞాపికను ఆమెకు అందజేశారు.

# వర్షాకాలంలో రైల్వే ముందస్తు జాగ్రత్త చర్యలు

## ఇంజినీరింగ్ విభాగం భద్రతా సదస్సులో డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త:**.ప్రస్తుతం నైరుతీ రుతుపవనాల ప్రవేశంతో వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున, రైలు మార్గాల నిర్వహణ విభాగం నిత్యం అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఎంతైనా ఉందని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో రైల్వే ముందస్తు జాగ్రత్తలు.. అంశంపై గుంతకల్లు ఇంజినీరింగ్ విభాగం మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ప్రత్యేకంగా భద్రతా సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో డిఆర్ఎం రమణారెడ్డితోపాటు అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, యు.సుధాకర్, సీనియర్ డిఇఎన్-సమన్వయం ఉన్న అక్కిరెడ్డిలు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రభావిత మయ్యే విభాగాలు, వంతెనలు, సొరంగాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పరికరాల లభ్యత, ఇసుక బస్తాలను, బండరాళ్లు, పైపులు వంటి అతి ముఖ్యమైన ఈ సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రమాదాలకు గురయ్యే వంతెనలు, ట్యాంక్ బండ్‌ల వద్ద నిత్యం రేయింబవళ్లూ 24 గంటలు ప్రత్యేక మాన్‌సూన్ ప్యాట్రోలింగ్ సిబ్బందిచే పర్యవేక్షించాలన్నారు. భారీ వర్షాల, వరదనీరు రైలు మార్గాలపై ప్రవహించకుండా తగు చర్యలు తీసుకుంటూ రైళ్ల సాఫీగా తిరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైలు మార్గాల నిర్వహణకు సంబంధించి వ్యక్తిగత కౌన్సిలింగ్, గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తూ, క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సదస్సులో ఇంజి నీరింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు సంజీవ్‌కుమార్, కౌశల్ ఫొండే, రామస్వామి, డివిజన్ పరిధిలోని ఎడిఇఎన్‌లు, ఎస్ఎస్ఈలు, అధిక సంఖ్యలో రైల్వే కీమెన్‌లు, ట్రాక్‌మెన్‌లు, సీనియర్ డిఇఎన్- కోఆర్డినేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఆర్ఎం రమణారెడ్డి

# పరిశ్రమల స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి: ఎంఎస్ఎఇడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అధికారులతో పాటు డైరెక్టర్లు అంతా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవప్మెంట్ కార్పొరే షన్ (ఎపి ఎంఎస్ఎంఇడిసి) చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎపి ఎంఎస్ఎంఇడిసి సమీక్ష సమావేశం మంగళవారం ముత్యాలంపాడులోని కార్యాలయంలో జరిగింది. దీనికి సిఇఒ ప్రవీణ్‌కుమార్ ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధి కారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఉద్యో గుల కొరత ఉందనే విషయాన్ని అధికారులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వానికి నివే దిక తయారు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకులు ద్వారా రాయితీతో కూడిన చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతిజిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. అనంతరం సమావేశ అజెండాలోని అంశాలను కులంకుశంగా పరిశీలించి అధికారులు, డైరెక్టర్లతో చర్చించి ఆమోదించారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అవ్వడంతో అందరికి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి సమ్మిట్ బహుమ తులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఇడి గోపాలకృష్ణ, ఎస్ఇడి అనిల్ కుమార్, ఎడి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎపిఎంఎస్ఎం ఇడిసి ఆయా జిల్లాల డైరెక్టర్లు పాల్గొన్నారు.



# మాలల ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి వెళ్లిన టీడీపీ దళిత నాయకులు



**తాళ్లపూడి, జూన్ 27, (ప్రభాతవార్త):** దళితులకు మేనమామనంటూ దళిత ఓట్లతో గద్దెనెక్కి దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికలలో పరాభవం తప్పదని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నామ సురేంద్ర కుమార్ తెలిపారు. రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కే ఎస్ జవహర్ ఆదేశాలు మేరకు కొవ్వూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో మాలల ఆత్మీయ సమ్మేళనకు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మాల ఆత్మీయ సమ్మేళంకు మహాసేన మరియు తెలుగుదేశం పార్టీ మాల నాయకులు మంగళగిరి తరలి వెళ్లారు.

## మంచి రచనలతో మార్పు సాధ్యం : సుంకవల్లి సత్తిరాజు



**దేవరపల్లి, జూన్ 27, (ప్రభాతవార్త):** మండలంలోని యర్నగూడెం గ్రామంలో స్థానిక పంచాయితీ సెక్రటరీ జి.రవి కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ వై.నారాయణమూర్తిలను సామాజిక విశ్లేషకులు, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు ఇటీవల తాను వ్రాసిన "సాంకేతిక వల వరమా? శాపమా?" అనే అంశానికి సంబంధించి వార్త తెలుగు దినపత్రికకు చెందిన సండే మ్యాగ్ జైన్ ను మంగళవారం అందచేసారు. టెక్నాలజీ వలన ఎదురౌతున్న సమస్యలతో పాటు, మానవ జీవితం సౌకర్యవంతంగా సాగడానికి టెక్నాలజీ నిర్వహిస్తున్న పాత్రను ఈ పుస్తకంలో సుంకవల్లి సత్తిరాజు సవివరంగా విశ్లేషించారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ చత్రపతి శివాజీ, కళాశాల అధ్యాపకులకు తాను వ్రాసిన" ప్రేమే నేరమౌనా!" అనే అంశానికి సంబంధించిన మరో మ్యాగ్ జైన్‌ను అందచేసారు. యువ విద్యార్థులు తమ కెరీర్ ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, ప్రేమల పేరుతో సాగుతున్న అరాచకాలను ఎదురించాలని, ఉన్నతంగా ఎదిగే వయసులో ప్రేమ వ్యవహారాలు జీవితాలను నాశనం చేస్తున్నాయనే సందేశంతో వ్రాసిన ఈ పుస్తకం కళాశాల యువతకు ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుందని యువత భవితకు మోటివేషన్ అవసరం అని,సుంకవల్లి సత్తిరాజు వివరించారు. అనంతరం స్థానిక జడ్.పి. హైస్కూల్‌లో ఇటీవల నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వూబా చంద్రరావును కలిసి అభినందించారు. పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పిన కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, ఇక్కడ తర్ఫీదు పొందుతున్న మహిళల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సుంకవల్లి సత్తిరాజు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

## ఇంటి ముంగటికే ప్రజా సమస్య పరిష్కార వేదిక

### - వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్

**ఆలమూరు, జూన్ 27, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి ముంగటికే ప్రజా సమస్య పరిష్కార వేదికను తీసుకువచ్చిందని వైసీపీ మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు.ఆలమూరు మండలం చెముడులంక గ్రామం నందు సర్పంచ్ తమ్మన ఆధ్వర్యంలో వచ్చేనెల జూలై 1వ తేదీన గ్రామంలో నిర్వహించబోయే జగనన్న సురక్ష కార్యక్రమానికి అనుసంధానంగా ప్రజల సమస్యలను ముందుగా తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన వాలంటీర్ మొబైల్ యాప్ సర్వేలో ఎంపీడీవో కే.జాన్ లింకన్,తాసిల్దార్ ఐపి.శెట్టి పాల్గొన్నారు. అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న తరుణంలో వాలంటీర్లు మొబైల్ యాప్ ద్వారా నివేదికను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుల,మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని,దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి సుమస్యలేమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం ఈ జగనన్న సురక్ష అని కావున గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడ్డుగ వీర వెంకటరావు, మోటూరి సురేష్, పంచాయతీ కార్యదర్శి యు.రేణుక, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రూ.1.40 కోట్ల పంట రుణాలు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

### - అవిడి గ్రామంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డితో కలిసి లాంచనంగా ప్రారంభం



**కొత్తపేట,జూన్ 27, (ప్రభాతవార్త) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 10 మండలాల్లో 10 గ్రామాలకు చెందిన 323 మంది కౌలు రైతులను హైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి వారికి పూచికత్తు లేకుండానే రూ. 1,40,58,000 పంట రుణాలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడించారు. కొత్తపేట మండల పరిధిలోని అవిడి డామ్ సెంటర్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కౌలు రైతుల సమావేశంలో ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డితో కలిసి రుణాల పంపిణీని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకుడు, విఆర్‌ఓ ధ్రువీకరణతో పంట రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన్నట్లు తెలిపారు. వాస్తవంగా కౌలు రైతులకు సంస్థాగత రుణాలు పొందే అవకాశం లేదని, దీంతో గ్రామాల్లోని సాంప్రదాయ వడ్డీ వ్యాపారులు, భూయజమానుల వద్ద నుంచి అధిక వడ్డీలకు అప్పులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ అధిక వడ్డీలతో తీసుకున్న రుణాల మూలంగా కౌలు రైతుల కుటుంబాలకి ఆదాయం తగ్గడమే కాక, పంట నష్టపోతే ఆర్థిక ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, ఇతర బ్యాంకర్లతో చర్చించిన తర్వాత భూమిలేని కౌలు రైతులను వ్యవసాయ వృత్తి దారులుగా గుర్తించి, వారి పంటను ఆస్తిగా పరిగణనలోకి తీసుకొని, భూ యజమాని నుంచి ఎటువంటి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లేకుండా సకాలంలో రుణాలు అందించడం, తిరిగి చెల్లించే విధంగా ఏర్పాట్లు చేసామన్నారు. వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తులందరూ సంస్థాగత రుణాలను పొందే అవకాశం ఉందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులే వ్యవసాయ వృత్తిదారులను (కౌలు రైతులను) గుర్తిస్తారని, వారి డేటాబేస్ ఆర్.బి.కే స్థాయిలో నిర్వహించబడుతుందని చెప్పారు. రుణం కోసం ఎంపికైన కౌలు రైతుల తుది జాబితాను మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి, తహశీల్దార్ ఆమోదిస్తారన్నారు. వ్యవసాయ కార్యకలాపాలు ప్రారంభించడానికి కనీసం ఒక నెల ముందు ఈ డేటాబేస్ ఆన్‌లైన్ మోడ్‌లో బ్యాంకులతో భాగస్వామ్యం చేయబడుతుందన్నారు. రుణ మొత్తాన్ని అంచనా వేయడం, మంజూరు చేయడం బ్యాంకర్లు నిర్ణయిస్తారన్నారు. రుణం రికవరీ అనేది పంట అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంతో ముడిపడి ఉంటుందని, పంట రుణానికి సంబంధించిన ఆస్తి, రుణం రికవరీ విషయంలో రెవెన్యూ శాఖ సహకారం అందిస్తుందన్నారు.

**కొత్తపేట మండలంలో 40 మందికి రూ.20 లక్షల రుణం :**

ఈ విధంగా కొత్తపేట మండలంలో 91.87 ఎకరాల భూమి ఉన్న 40 మంది రైతులకు రూ 20 లక్షలు మంజూరయ్యాయన్నారు. తొలి దశలో పది మండలాల్లోని 10 గ్రామాలను ఎంపిక చేయగా, ఈ పది గ్రామాల్లోని 540 మంది కౌలు రైతుల్లో ఇప్పటివరకు 459 మందిని గుర్తించామన్నారు. వారిలో 323 మంది కౌలు రైతులకు బ్యాంకు ఖాతాలు తెరచి, వారు సాగు చేపట్టిన 544 ఎకరాల విస్తీర్ణం ఆధారంగా రూ. 1,40,58,100 రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలను అధ్యయనం చేసి పంట రుణ అర్హత కార్డులు మంజూరు చేసినప్పటికీ బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి అంతగా ఆసక్తి చూపకపోవడం వల్ల సకాలంలో రుణాలు అందక కౌలుదారులు మధ్య దళారీలను ఆశ్రయించి అధిక వడ్డీల వల్ల ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయేవారన్నారు. అలాగే భూ యజమానులు తమ పొలాల్లో సాగు చేసే కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడానికి తమకు ఏ విధమైన అభ్యంతరాలు లేవని ధ్రువపత్రాలు ఇవ్వడంలో వెనుకాడుతున్న సందర్భాలను గుర్తించి ఆయా సమస్యలకు స్వస్తి పలికే దిశగా ఈ పైలెట్ ప్రాజెక్టుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. కౌలు రైతుల పాలిట అండగా, భరోసాగా నిలిచే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సహకారంతో రుణాలు మంజూరు చేసేందుకు జిల్లా యంత్రాంగం ముందుకు వచ్చిందని ఆయన స్పష్టం చేసారు. తొలుత అవిడి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. గ్రామంలో గతంలో జగనన్న ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన 700 మంది లబ్ధిదారులైన మహిళలకు వారి స్థలాలను సరిహద్దులతో సహా చూపించి అనంతరం ఎమ్మెల్యే వారికి స్వయంగా పసుపు కుంకుమ గాజులు జాకెట్టు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, అడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎం సీఈవో నరసింహారావు, కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏ. బోసు బాబు, తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో మహేష్ జి.రమాదేవి, ఎంపీపీ మార్గన గంగాధర్, వైసీపీ మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, రవిరాజు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా ఐటి అధ్యక్షులుగా గౌతమ్



**అమలాపురం, జూన్ 27, (ప్రభాతవార్త):** ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం అధ్యక్షుడుగా తోరం గౌతమ్ రాజా నియమితులైయ్యారు. గౌతమ్ రాజా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావం నుండి అమలాపురం, పి.గన్నవరం నియోజకవర్గాల్లో పార్టీకి సేవలందిస్తున్నారు. గతంలో కూడా వాణిజ్య విభాగంలో సమర్ధంగా సేవలందించారు. జిల్లాలోని ఐటి విభాగాల్లో పార్టీ పటిష్టతకోసం కృషి చేస్తానని, 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ఏకైక లక్ష్యంగా పాటుపడతానని గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్,మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితోపాటు జిల్లా బీసీ సెల్ అద్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, మిండగుదిటి శిరీష్, గనిశెట్టి రమణ లాల్, దంగేటి సాయి తదితరులు గౌతమ్‌ను అభినందించారు.

# శానిటేషన్ సక్రమంగా నిర్వహించరా

## నగర పంచాయతీ సమావేశంలో కౌన్సిలర్లు ఆగ్రహం

**ముమ్మిడివరం, జూన్ 27, (ప్రభాతవార్త):** శానిటేషన్ సక్రమంగా నిర్వహించడం లేదని శానిటేషన్ సెక్రటరీ విధుల నిర్వహణలో అలసత్వంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల వార్డులో సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు కౌన్సిలర్లు నగర పంచాయతీ సమావేశంలో ధ్వజ మెత్తారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. వార్డులో శానిటేషన్ సక్రమంగా నిర్వహించడం లేదని టిడిపి కౌన్సిలర్ అడపాల సతీష్ కుమార్ వైసీపీ కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ గంజా శ్రీనివాసరావు సానిటరీ ఇన్స్పెక్టర్ జె సత్యనారాయణ రాజును నిలదీశారు. గతంలో సానిటరీ కార్యదర్శులు బాధ్యతలు నిర్వహించడంలో ఎంతో చక్కగా పనిచేసే వారిని ఇటీవల విధులు సక్రమంగా నిర్వహించడం లేదని విధులు నిర్వహణ సమయాల్లో మార్పు వచ్చిందా ప్రభుత్వం విధి విధానాల్లో వారికి ఏ విధమైన మార్పులు వచ్చాయని ప్రశ్నించారు. డ్రైవ్ లో తొలగించిన పూడికలు ఎక్కడికి అక్కడే వదిలేసారని వర్షాలు ప్రారంభం అయితే మళ్లీ మట్టి ఆ డ్రైవ్ లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని దీనిపై సచివాలయ కార్యదర్శులు సంజాయిషీ ఇవ్వాలని కౌన్సిలర్ సత్య శ్రీనివాస్ నిలదీయగా సానిటరీ సిబ్బంది దగ్గర ఉండి పని చేయిస్తుంటే తమను వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారని వారు ఫిర్యాదులు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే కమిషనర్ దృష్టికి తీసుకురావాలని శానిటేషన్ నిర్వహించడంలో అలసత్వం వహిస్తే క్షమించేది లేదని చైర్మన్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఎన్ హెచ్ నుండి మార్కెట్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లే పుంత రోడ్డు ఆధునీకరణకు మార్కెటింగ్ కమిటీ 25 లక్షలు మంజూరు చేసి నెల రోజులైనా దానికి సంబంధించి నగర పంచాయతీ ఆమోదానికి ప్రతిపాదనలు ఎందుకు తయారు చేయలేదని సత్య శ్రీనివాస్ రెవెన్యూ టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీశారు. వారి నుండి సరైన సంజాయిషీ లభించకపోవడంతో వారిపై చర్యలు తీసుకోవాలని సత్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చైర్మన్ ప్రవీణ్



కుమార్ వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముమ్మిడివరం మంచినీటి సరఫరా స్టోరేజ్ బ్యాంకులో చేపలు మృతి చెంది కంపు వస్తున్న ప్రజలు తాగటానికి ఆ నీటిని సరఫరా చేస్తున్నారని, మాగం పంట కాలువ నీటితో స్టోరేజ్ బ్యాంకు ను నింపారని ఆ కాలువలోకి నివాసగృహాల్లోని మరుగుదొడ్లు నీరు వదిలేస్తున్నారని ఆ నీటిని త్రాగితే ప్రజలు అనారోగ్యం పాలో అవుతారని సతీష్ కుమార్ నిల తీయగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నానాజీ స్టోరేజ్ బ్యాంకులో ల్యాబ్ పరీక్షలు పంపగా ఆ నీటిలో ఎటువంటి మలినాలు లేవన్నారు. క్లోరినేషన్ చేసిన తర్వాతే నీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సోమిదేవరపాలెం సురాయి చెరువు చేపల పెంపకం వేలం ఆమోదానికి ఆయా వార్డు కౌన్సిలర్లు సతీష్ కుమార్ కట్ట ఉమా దుర్గ లు అభ్యంతరం వ్యక్తం చేశారు. చేపల పెంపకానికి లీజు కు ఇస్తే నీరు కలుషితం అవుతుందని తాను సొంత ఖర్చులతో చేప పిల్ల వేశానని వాటిని వేలం వేసి ఆ సొమ్ములను తమ గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆ విధమైన ఆమోదం గత కమిషనర్ నుండి తీసుకోవడం జరిగింది అన్నారు లేకపోతే కోర్టులో ఆశ్రయించవలసి వస్తుందన్నారు.పాఠశాల ఆవరణలో స్మశానం రోడ్డు తుప్పలు తొలగించాలని కౌన్సిలర్ మాదాల నాగసత్య మంగ కుమారి కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ జి నాగరాజు వైస్ చైర్మన్ వేటుకూరి బోసురాజు వివిధ శాఖ అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విశ్రాంత ఇన్చార్జి ఎంపీడీఓ సుబ్బారావు మృతి



**అంబాజీపేట, జూన్ 27, (ప్రభాతవార్త):** మండలంలోని గంగలకుర్రు అగ్రహారంకు చెందిన విశ్రాంత ఇన్చార్జి ఎంపీడీఓ విత్తనాల వెంకట సుబ్బారావు (68) సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండు రోజుల క్రితం బెయిన్ స్ట్రోక్ రావడంతో అమలాపురం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారని బంధువులు తెలిపారు. ఆయనకు భార్య, కుమార్డు, కుమార్తె ఉన్నారు. కాగా కుమార్డు ఇంద్రశేఖర్ వైఎస్సార్సీపీ నాయకులు గాను, ఆయన కోడలు దుర్గాభవాని గంగలకుర్రు అగ్రహారం ఎంపీటీసీ సభ్యురాలుగా కొనసాగుతున్నారు. సుబ్బారావు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి చంద్రశేఖర్, ఎం.ఎం.శెట్టి, కుడుపూడి భరత్, వాసంశెట్టి చినబాబు, రాయుడు షన్ముఖ్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## నేడు ఆర్టీసీ గ్రీవెన్స్ ప్రత్యేక కార్యక్రమం

### - రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వెల్లడి

**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 27, (ప్రభాతవార్త):** ఆర్టీసీకి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఓ ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లోని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో 28వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ గ్రీవెన్స్ సమస్యల పరిష్కారానికి కార్యక్రమం జరుగుతుందన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమయ్యే ఆర్టీసీ రవాణా కోసం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల రవాణాకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే ఆర్టిసి కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు తీసుకు వచ్చినట్లయితే సంబంధిత అధికారుల పర్యవేక్షణలో తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజానగరం నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలే కాక ఇతర ప్రాంతాలకు సంబంధించిన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జగనన్న సురక్షకు సిద్ధంగా ఉండాలి

### - ఎంపీడీవో కే.జాన్ లింకన్, తాసిల్దార్ ఐపి.శెట్టి



**ఆలమూరు, జూన్ 27, (ప్రభాతవార్త):** 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి మండల అధికారులు వచ్చేసరికి 11 రకాల సేవలు ప్రజలకు అందించడానికి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో కే.జాన్ లింకన్, తాసిల్దార్ ఐపి.శెట్టి పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లుకు కలిపి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన వహించిగా సురక్ష కమిటీ మండల కన్వీనర్లు తమ్మన శ్రీనివాస్, నామాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేసిన జగనన్న ప్రభుత్వం అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ జగనన్న సురక్ష ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టనుందని,తద్వారా వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు వారికింకేమైనా సర్టిఫికెట్లు (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హోల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11 రకాలు ధ్రువీకరణపత్రాలు) నెలరోజులపాటు ఎటువంటి సర్వీస్ ఫీజులు లేకుండా వాటిని ఉచితంగా అందించనుందని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి,మోటుపల్లి వెంకన్న, మోటూరి సురేష్, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో భేటీ అయిన ఒమన్ విదేశాంగమంత్రి అల్బుసైది

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

≫ దరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.పాఠశాలలు తెరిచినందున అక్కడ కోవిడ్ నిబంధనలు సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య ,ఆరోగ్యశాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఏయే వ్యాధులు ప్రాణాంతకమో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించింది.వీటిని నియంత్రించేందుకు పిల్లలకు వ్యాక్సిన్‌లను క్రమ పద్ధతిలో అందజేస్తోంది.ఇందులో భాగంగా పిల్లల్లో న్యూమోనియా ప్రాణాంతక సమస్య మారుతున్నట్లు గుర్తించారు.అందుకే ఈ సమస్యను చిన్న దశలోనే నియంత్రించేందుకు 10 వ్యాక్సిన్‌గా న్యూమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్‌ను అందిస్తోంది. ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. సమర్థవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ నిర్వాహణపై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారు.పాఠశాలల్లో కరోనా నిర్ధారణ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్థవంతమైన ఔషధ నియంత్రణ కోసం,పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పభుత్వాస్పత్రుల్లో వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకతను విధానాలను అవలంభిస్తోంది.నాణ్యత కలిగిన ఔషదాలే ప్రజలకు అందుబాటులో ఉండాలనే పలు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో భాగంగానే క్షేత్ర స్థాయి నుంచి ఆస్పత్రులపై తరచూగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ విషయంలో అవినీతి,అవకతవకలకు అవకాశం లేకుండా తనిఖీ అధికారులు వ్యవహారించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆ మేరకు ఆయన విలేజ్‌క్లినిక్కులు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సీహెచ్‌సీలు.ఎహెచ్‌సీలు,జీజీహెచ్‌లు,టీచింగ్ హాస్పటిళ్ళకు ఆదేశాలు జారీ చేసారు.ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత,నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.శిశు మరణాలు నియంత్రణ ఏపీకి ఒక కీలక లక్ష్యం కావాలన్నారు.పౌష్టికాహారలోపంతో పుట్టిన బిడ్డలకు ఆ దిశలో వైద్యసేవలు,అవసరమైన విటమిన్‌లు, ఇతర మందులు అందించాలన్నారు.

# ఆలయ పాలనలో సంస్కరణలు

≫ యణ వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "వారాహి" యాత్రకు స్పందన లేదన్నారు.దీంతో పవన్ ఏం మాట్లాడాలో తెలియని స్థితిలో యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు.చంద్రబాబు డైరెక్షన్‌లో నటిస్తున్న పవన్ ఆయన రాసిన డైలాగులు చదువుతున్నాయన్నారు.పవన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదన్నారు. ద్వారంపూడి తనపై పోటీ చేయాలని సవాల్ చేస్తే పవన్ తోక ముడిచారన్నారు.పవన్ కల్యాణ్ ద్వారా గోదావరి జిల్లాల్లో కాపుల ఓట్లు చీల్చాలనుకున్న చంద్రబాబు పాచికలు పారలేదన్నారు.

# రెండు చట్టాలతో ఒకదేశం నడవదు

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఉమ్మడిపౌరస్మృతిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ ఒకదేశం రెండుచట్టాలతో నడవలేదని, ఒక కుటుంబంలోని విభిన్న వ్యక్తులకు విభిన్న నిబంధనలు అమలుచేయడం వీలుకాదని ఆయన అన్నారు. అందుకే ఉమ్మడి శిక్షాస్మృతిని అమలుకు తీసుకురావాలన్న నిర్ణయంతో బిజెపి ఉందని ప్రధాని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబరులో రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారాన్ని మోడీ ప్రారంభించారు. మోడీ మాట్లాడుతూ ఎవరైతే ఉమ్మడి శిక్షాస్మృతిని వ్యతిరేకిస్తున్నారో వారే దేశంలో వారి స్వార్థ ప్రయోజనాలకోసం పోరాడుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులకోసం ప్రవచిస్తోందని, ఉమ్మడిశిక్షాస్మృతిని అమలుచేయాలని సుప్రీంకోర్టుకూడా కోరిందని ప్రధాని అన్నారు. బిజెపిపై నిందలు వేసేవారు నిజంగా ముస్లిం బాలు విద్య, ఉపాధిలో వెనుకబడి ఉండేవి కావని, కష్టాలతో జీవితాన్ని గడపాల్సిన దుస్థితి ఉండేది కాదని మోడీ ధ్వజమెత్తారు. ఇదే సమయంలో పాట్నాలో ఇటీవలజరిగిన విపక్ష పార్టీల సమావేశంపైకూడా మోడీ విరుచుకుపడ్డారు. అలాగే ట్రిపుల్ తలాక్‌పై మాట్లాడుతూ ఇస్లాం నుంచి ఈ వ్యవస్థను విడదీయలేనిది అయితే ఈజిప్టు, ఇండోనేసియా, ఖతార్ జోర్డాన్, సిరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటిముస్లిం మెజార్టీ దేశాల్లో ఎందుకు పాటించడంలేదని మోడీ ప్రశ్నించారు. ఉమ్మడి శిక్షాస్మృతికి సంబంధించి ఒకే కుటుంబంలోనిసభ్యులకు వేరువేరు నిబంధనలు అవసరమా అని ఒకదేశం రెండుచట్టాలపై నడవదని అన్నారు. 90శాతం సున్నీ ముస్లింలు ఉన్న ఈజిప్టు దాదాపు 90 ఏళ్లక్రితమే ట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసిందని ఆయన గుర్తుచేసారు.

ట్రిపుల్‌తలాక్‌ను సమర్థించేవారు ఓటుబ్యాంకు కోసం ఆకలితో ఉన్నవాళ్ళు ముస్లిం మహిళలకు తీవ్ర అన్యాయంచేస్తున్నారని ప్రధాని విమర్శించారు. ట్రిపుల్‌తలాక్‌కేవలం మహిళలకు సంబంధించినది కాదని, మొత్తం కుటుంబాలను నాశనం చేస్తుందని అన్నారు. ఒ కుటుంబంలోని వ్యక్తిని ఎన్నో ఆశలతో పెళ్లిచేసుకున్న మహిళను ట్రిపుల్ తలాక్‌చెప్పి వెనక్కిపంపించడం వల్ల ఆమె తల్లితండ్రులు,సోదరులు ఆవేదనపడుతున్నారని మోడీ అన్నారు. ట్రిపుల్ తలాక్‌తో ముస్లిం కుమార్తెల స్వేచ్ఛను అణిచివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ముస్లిం సోదరీమణులు, కుమార్తెలు తాను ఎక్కడికెళ్లినా బిజెపి, మోడీకి అండగా నిలుస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని కాబట్టి విపక్షాలు సమావేశంలో కలిసివస్తున్నారని, కాంగ్రెస్ కేవలం కోట్లరూపాయలు అవినీతిమూత్రమేచేస్తే ఆర్జేడీ, టిఎంసీ, ఎన్సీపీలు కుంభకోణాలు జాబితా చాలా ఉందని మోడీ విమర్శించారు. ఉమ్మడిశిక్షాస్మృతిపై ఇటీవలే లాకమిషన్ సంప్రదింపుల పత్రం విడుదలచేసింది. వివిధ వర్గాలనుంచి ప్రజల నుంచి గుర్తింపు పొందిన విభిన్న మత సంస్థల నుంచి అభిప్రాయాలు కోరింది. ఉమ్మడిశిక్షాస్మృతి అంటేనే దేశంలోని అన్ని కులాలు అన్ని మతాల ప్రజలకు ఒకే చట్టం ఉండేవిధంగా రూపొందించే వ్యవస్థ. మతాల ఆధారంగా కాకుండా సమాన హక్కులు కలిగిన ఒకే చట్టం ఉండాలనేసూచిస్తోంది. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు తమ ప్రాంతంలో వారి ఏకీకృత శిక్షాస్మృతిని రూపొందిస్తున్నాయి. ఉమ్మడి శిక్షాస్మృతి అంటేనే దేశ ప్రజలందరికీ ఒకే నిబంధనలు, ఒకే చట్టం అని రాజ్యాంగం సూచిస్తుందని బిజెపి మాత్రం తమ ఓటుబ్యాంకు కోసం భూతద్దంలో చూపిస్తున్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా విమర్శలు చేసారు.

# యేడాది పొడిగింపు

≫ ఐదు రోజుల పని విధానాలు వర్తిస్తాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేసారు.ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన చేసారు.ఇదే సందర్భంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెలా మూడో శుక్రవారం ఫిర్యాదుల పరిష్కారం దినం(గ్రీవెన్స్) దే నిర్వహించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసారు.జిల్లా కలెక్టర్లు,ఆయా విభాగాధినతులు(హెచ్‌వోడీలు), ఉదో ్యగులు ఇచ్చే పిర్యాదులు,వినతులను "జగనన్నకు చెబుదాం" పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

# కెసిఆర్ కుమార్తె కోసం బిఆర్ఎస్‌కు ప్రజలు బాగు కోసం బిజెపికి ఓటువేయండి

## 'మేరాబూత్ సబ్‌సే మజ్‌బూత్'లో ప్రధాని మోడీ

**భోపాల్,జూన్ 27:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె బాగుండాలంటే బిఆర్ఎస్‌కు ఓటువేయాలని, ప్రజలు బాగుండాలంటే మాత్రం బిజెపికి ఓటువేయాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లోనిర్వహించిన మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో ప్రధానిమోడీ పాల్గొన్ని దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. కుటుంబ పార్టీలపై మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. అలాగే విపక్షాల భేటీపైనా ధ్వజమెత్తారు. అవినీతిపై చర్యలు తీసుకోవడంతోపాటు 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న భయంతోనే ప్రతిపక్షాలన్నీ ఒకచోటకు చేరాయని, ఆపార్టీలన్నీ అవినీతి కుంభకోణాలకు హామీ ఇస్తాయన్నారు. తాను మాత్రం అవినీతిపరులను వదిలిపెట్టేప్రశ్నేలేదని హామీ ఇస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. బిజెపికి కార్యకర్తలే అతిపెద్ద బలమని మోడీ అన్నారు. తాము ఎసి గదుల్లో కూర్చుని ఆదేశాలు జారీచేయబోమని, ప్రజలతో మమేకం అయ్యేందుకు కఠిన వాతావరణపరిస్థితులను ఎదుర్కొంటామని తెలిపారు. బుజ్జగింపులు, ఓటుబ్యాంకు రాజకీయాలు చేయకూడదని బిజెపి నిర్ణయించిందని మోడీ అన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 527136
2nd Prize Rs.7000/- 56734
3rd Prize Rs.3500/-
08770 09659 24861 34212 36014
49542 52602 66329 71728 90822
4th Prize Rs.200/-
1072 1353 1646 1962 4623 5178 6632
7155 8460 9086
5th Prize Rs.100/-
1061 1377 1470 1638 2895 4915 5030
6021 6246 8559
6th Prize Rs.50/-
0103 2234 3272 4476 6020 7492 8432
0164 2250 3310 4642 6081 7560 8569
0246 2367 3354 4774 6203 7604 8738
0339 2430 3445 4942 6250 7614 8840
0354 2462 3482 5062 6307 7733 9319
0380 2551 3559 5064 6579 7750 9393
0716 2639 3582 5116 6641 7973 9416
0781 2875 3642 5159 6671 7991 9565
0827 2962 3645 5169 6731 8021 9569
1045 2999 3678 5200 7183 8028 9611
1099 3053 3886 5310 7198 8056
1154 3087 4057 5710 7248 8105
1349 3162 4301 5713 7266 8134
1726 3243 4321 5725 7388 8215
1920 3252 4469 5904 7403 8404

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 126245
2nd Prize Rs.7000/- 62012
3rd Prize Rs.3500/-
12838 24086 24825 32052 35183
41595 53197 77456 85556 87876
4th Prize Rs.200/-
0284 2315 3054 3283 5485 5970 7144
8328 8718 8846
5th Prize Rs.100/-
0786 2121 2345 3943 4456 5037 5432
9157 9214 9613
6th Prize Rs.50/-
0058 2529 3862 5489 6771 7931 8774
0159 2536 3923 5729 6781 7961 8921
0396 2702 4163 5747 7045 7963 9064
0417 2758 4409 5830 7145 8078 9499
0595 2773 4450 5968 7160 8081 9555
0819 2857 4547 5976 7196 8106 9773
0915 3090 4551 6000 7312 8189 9824
1004 3169 4691 6081 7404 8326 9882
1061 3260 4694 6165 7428 8424 9912
1104 3308 4967 6186 7445 8536 9990
1335 3355 5018 6273 7481 8560
1386 3404 5127 6283 7670 8568
1795 3592 5150 6442 7706 8606
1881 3744 5293 6601 7788 8661
2503 3764 5309 6622 7900 8675

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:27/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 687255
2nd Prize Rs.7000/- 45003
3rd Prize Rs.3500/-
03283 18765 21586 22614 29499
31417 55738 71397 79699 82110
4th Prize Rs.200/-
0304 2550 3483 6335 6411 6709 6976
8288 8304 9708
5th Prize Rs.100/-
0222 0246 0655 2981 4219 6341 6440
6583 8902 9773
6th Prize Rs.50/-
0034 1809 3149 4858 6616 7561 8689
0104 1845 3250 4929 6649 7602 8706
0400 1944 3373 5262 6809 7690 9029
0404 2074 3431 5274 6834 7759 9046
0566 2215 3750 5558 6919 7784 9309
0585 2329 3773 5712 6953 7853 9435
0667 2495 3910 5728 7091 7855 9492
0959 2508 3930 5780 7096 7882 9543
0992 2526 3993 5801 7153 7901 9611
1042 2576 4036 5808 7191 7923 9674
1084 2725 4078 6004 7230 7985
1640 2814 4100 6095 7266 8147
1667 2835 4184 6163 7303 8440
1732 2883 4491 6372 7310 8584
1736 2918 4685 6458 7423 8672

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 256471
2nd Prize Rs.7000/- 08667
3rd Prize Rs.3500/-
05083 06647 07326 08059 08390
30993 51877 58338 93381 95169
4th Prize Rs.200/-
0896 1544 4093 4375 4428 5191 5350
5857 6188 6753
5th Prize Rs.100/-
0205 0267 0752 1039 2996 3781 5117
5450 6041 9211
6th Prize Rs.50/-
0112 1520 2833 4538 5650 7614 9285
0258 1690 2896 4581 5784 7713 9336
0289 1710 2900 4711 5938 7745 9339
0404 1724 2990 4839 5954 7818 9505
0623 2011 3298 4889 6151 7991 9512
0657 2035 3315 4905 6268 8024 9725
0658 2089 3515 4907 6417 8105 9788
0659 2174 3621 4983 6670 8165 9795
0834 2178 3789 5011 6921 8172 9947
0886 2265 3847 5014 6933 8384 9954
1023 2276 3893 5039 6957 8489
1073 2459 4018 5172 7042 8705
1177 2644 4124 5400 7060 8915
1230 2764 4444 5465 7361 9006
1470 2824 4537 5613 7556 9089

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 764283
2nd Prize Rs.7000/- 15413
3rd Prize Rs.3500/-
03967 24749 41625 47337 54284
64122 77604 84484 97128 97988
4th Prize Rs.200/-
1339 1791 2606 3414 5028 5079 5966
7065 8624 9880
5th Prize Rs.100/-
1753 1970 2486 3106 4205 5447 7430
7702 7883 9047
6th Prize Rs.50/-
0067 1754 2978 4055 5626 7296 9337
0243 1810 3042 4061 5657 7346 9463
0413 1842 3101 4329 5952 7598 9542
0463 2102 3125 4337 5953 7650 9663
0621 2128 3181 4423 6064 7719 9786
0769 2195 3211 4540 6152 7723 9813
0774 2205 3286 4609 6185 7760 9893
0833 2227 3295 4646 6226 7930 9911
0989 2232 3393 4701 6298 7949 9959
0991 2334 3486 4707 6380 8264 9989
1253 2567 3517 4715 6508 8702
1278 2694 3523 4732 6958 8868
1536 2716 3794 5029 6997 8992
1700 2767 3915 5036 7287 9258
1711 2800 4006 5197 7291 9328

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 38337
3rd Prize Rs.3500/-
16880 34382 35624 40774 41378
57886 65121 76455 78480 83641
4th Prize Rs.200/-
1696 2066 2836 4078 4472 5310 7970
8112 8517 9849
5th Prize Rs.100/-
1159 2398 2492 3828 3935 4955 6226
7312 8428 8873
6th Prize Rs.50/-
0038 1557 2953 4337 5963 8100 9284
0244 1565 3154 4440 6078 8137 9301
0248 1613 3181 4750 6170 8271 9367
0286 1713 3204 4752 6276 8287 9435
0331 1729 3273 4791 6583 8348 9447
0442 1781 3470 4796 6629 8409 9494
0694 1953 3646 4877 6816 8438 9524
0981 2110 3724 5044 7037 8474 9629
0985 2189 3738 5161 7256 8597 9632
0993 2494 3756 5295 7405 8700 9936
1026 2678 3825 5406 7483 8775
1125 2732 3831 5424 7717 9006
1164 2786 3837 5584 7842 9012
1196 2800 4010 5663 7866 9127
1415 2917 4038 5781 7955 9237

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 638892
2nd Prize Rs.7000/- 46476
3rd Prize Rs.3500/-
12647 15349 18076 57793 60260
69177 69675 72719 73785 87862
4th Prize Rs.200/-
0857 0897 1261 1611 6941 8433 8521
8532 9221 9893
5th Prize Rs.100/-
0573 1358 2616 3070 5023 6007 7387
8602 9181 9882
6th Prize Rs.50/-
0188 1873 3174 4578 5990 7491 9099
0296 2137 3277 4596 6063 7497 9241
0362 2139 3296 4597 6224 7889 9257
0369 2151 3370 4665 6327 8139 9318
0500 2369 3500 4722 6422 8299 9479
0501 2423 3502 4755 6644 8301 9542
0630 2561 3618 5009 6650 8303 9757
0700 2646 3666 5156 6830 8548 9878
0729 2703 3672 5243 6857 8553 9909
0886 2716 3959 5334 6872 8624 9956
0946 2915 4006 5342 6878 8751
1086 3020 4047 5448 7168 8914
1267 3045 4240 5756 7305 8968
1357 3056 4530 5819 7380 9024
1463 3104 4561 5913 7456 9067

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 847645
2nd Prize Rs.7000/- 69391
3rd Prize Rs.3500/-
00260 03374 03748 03800 07153
08857 24723 26308 68900 73607
4th Prize Rs.200/-
0302 0925 4164 5338 6265 6532 7263
8008 9347 9954
5th Prize Rs.100/-
3898 4414 5738 5840 6542 6658 6941
7884 8659 8821
6th Prize Rs.50/-
0005 1836 2432 3526 4907 6871 9040
0052 1856 2442 3584 4933 7276 9045
0113 1887 2625 3726 5033 7418 9127
0303 1979 2627 3730 5059 7530 9387
0530 2064 2704 3776 5216 7589 9483
0594 2124 2717 3941 5601 7610 9506
0624 2190 2834 4054 5698 7638 9542
0961 2200 2939 4069 5822 7676 9607
0971 2219 3021 4264 6053 7703 9771
0972 2249 3116 4310 6101 7856 9924
1268 2346 3199 4383 6195 8056
1336 2358 3232 4609 6325 8161
1492 2359 3368 4709 6454 8265
1599 2370 3370 4748 6643 8507
1697 2372 3380 4848 6827 8768

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 483303
2nd Prize Rs.7000/- 77409
3rd Prize Rs.3500/-
21987 49220 50236 55917 63243
65810 68572 79782 83501 90821
4th Prize Rs.200/-
0998 1180 3508 4698 4875 5136 6031
6976 7380 9374
5th Prize Rs.100/-
0587 0785 1650 3172 3221 3621 3647
5930 6401 9248
6th Prize Rs.50/-
0036 1209 2672 4491 5692 7459 8737
0041 1485 2796 4506 5857 7566 8787
0059 1563 2876 4548 6028 7614 8863
0146 1718 2977 4669 6346 7719 9285
0200 1860 3007 4763 6416 7780 9437
0336 1926 3198 4847 6530 7904 9501
0389 2035 3257 4899 6568 8046 9607
0443 2043 3678 4914 6767 8115 9692
0453 2128 3763 5184 6861 8374 9826
0460 2221 3796 5248 7051 8384 9865
0493 2245 3880 5256 7167 8390
0779 2330 4073 5297 7272 8418
0827 2500 4133 5554 7304 8631
0918 2510 4460 5670 7342 8653
1021 2577 4486 5681 7420 8735

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 936301
2nd Prize Rs.7000/- 42465
3rd Prize Rs.3500/-
06607 14290 34128 37476 79240
83217 83256 86520 91658 91779
4th Prize Rs.200/-
0759 3184 3568 4071 4276 4805 4912
6508 6580 8152
5th Prize Rs.100/-
2626 2697 3486 4891 5311 6202 6231
6572 7177 9287
6th Prize Rs.50/-
0038 1274 2702 4272 6293 7446 8943
0056 1278 2744 4460 6389 7629 9068
0135 1375 2776 4474 6499 7670 9096
0153 1540 2790 4633 6525 7806 9198
0224 1565 2998 4649 6573 7957 9383
0238 1595 3078 4862 6581 8260 9394
0331 1765 3302 5034 6647 8295 9423
0334 1849 3376 5039 6651 8318 9525
0555 1853 3383 5211 6715 8431 9739
0739 1943 3637 5419 6757 8510 9830
0949 2073 3864 5500 6811 8555
0977 2360 3991 5636 6864 8628
1097 2482 4006 5884 6917 8727
1156 2501 4088 5976 7207 8873
1196 2616 4188 6015 7317 8932

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 546718
2nd Prize Rs.7000/- 81106
3rd Prize Rs.3500/-
13723 24135 24857 35901 46235
57688 68377 79502 81911 92496
4th Prize Rs.200/-
0625 1373 2684 3067 3688 4352 7440
7751 8072 9850
5th Prize Rs.100/-
0655 0686 1049 1172 2599 4106 5070
8564 9053 9318
6th Prize Rs.50/-
0224 1672 3354 4697 6016 7126 8912
0290 1828 3424 4809 6062 7628 8924
0363 2016 3426 5062 6068 7671 8965
0370 2025 3572 5104 6113 7842 9054
0514 2308 3715 5366 6151 7933 9215
0674 2314 3761 5392 6189 7979 9306
0680 2576 3777 5414 6232 8022 9447
0993 2658 4036 5499 6275 8062 9630
1071 2759 4221 5504 6512 8095 9795
1176 2778 4249 5571 6532 8168 9852
1224 2934 4377 5641 6562 8196
1277 2989 4562 5750 6622 8264
1354 3068 4611 5844 6956 8579
1426 3118 4648 5898 6983 8699
1612 3260 4667 5972 6985 8869

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 434531
2nd Prize Rs.7000/- 45966
3rd Prize Rs.3500/-
12249 23541 34924 45480 56448
67236 78342 89459 91521 91818
4th Prize Rs.200/-
2462 4056 4255 4641 5025 6101 6104
7554 7644 7991
5th Prize Rs.100/-
1111 1429 1532 4082 4925 5325 5752
6129 6178 6374
6th Prize Rs.50/-
0115 1746 3077 4438 5703 7655 8722
0121 1758 3097 4471 6052 7670 8797
0182 1785 3223 4532 6282 7687 8832
0361 1793 3305 4768 6290 7697 8886
0580 1822 3503 4821 6327 7715 8887
0818 1936 3601 4891 6567 7718 9027
0864 1942 3639 4941 6651 7729 9241
1038 1993 3821 4950 6747 7749 9441
1058 2247 3837 4956 6823 7802 9571
1061 2402 4049 5096 7036 8015 9781
1125 2473 4103 5287 7159 8068
1308 2639 4164 5292 7163 8104
1522 2915 4320 5338 7303 8244
1535 2941 4329 5497 7348 8464
1626 3040 4435 5561 7615 8566



మంగళవారం నోయిడాలో రైతులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించిన టికాయత్

# నల్లమల సాగర్‌కు త్వరలో నీళ్లు

≫ వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి సాధ్యమైనంత త్వరలో నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు జలాశయం నింపేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. నాలుగు లక్షల 50 ఎకరాలకు సాగునీరు అందుతుందని, అందుకే ఈ ప్రాజెక్టు ఎంతో ప్రతిష్ఠాత్మకమైందని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కల, ఆయన ఆశయం నెరవేర్చేందుకు వైకాపా ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సాధ్యమైనంత త్వరలో నల్లమల సాగర్‌కు నీళ్ల అందించుటకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. మొదటి సొరంగం పూర్తి చేసుకుందని, రెండో సొరంగం 1.3 కిలోమీటర్లు మాత్రమే మిగిలి ఉందని, రెండో సొరంగం కూడా మూడు నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. తద్వారా రెండు టన్నల్ నుంచి కృష్ణానది నుండి నిరభ్యంతరంగా నీరు నల్లమల సాగర్ జలాశయంకు నింపేందుకు అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రైతు కలలు సాకారం చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. వీలైనంత తొందరలో పూర్తి చేయుటకు సొరంగాలను తాము కూడా స్వయంగా పరిశీలించటం జరుగుతుందన్నారు. ఫీడర్ ఛానల్‌కు సంబంధించి చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉంటే వాటిని కూడా త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన కాంపెన్సేషన్ ఇచ్చాకనే నల్లమల సాగర్‌కు నీళ్లు నింపడం జరుగుతుందన్నారు. నిత్యం కరువు కాటకాలతో ఉన్న ప్రకాశం నెల్లూరు, కడప జిల్లాల దుర్భిక్ష ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రూ.4లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం ఉంటుందన్నారు. సాధ్యమైనంత త్వరలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. మంత్రి సురేష్ కొన్ని సమస్యలు తమ దృష్టికి తెచ్చారని సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరించి వెలిగొండ ప్రాజెక్టు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి అంబటి రాంబాబుతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆయన తనయుడు ఆదిమూలపు విశాల్, ఈఈ అబుతాలిం, ఇంజనీరింగ్ అదికారులు, మెగా సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# వైఎస్సార్సీ సర్కార్‌కు చరమాంకం

≫ చేసి రాష్ట్రానికి పట్టిన శనిని వదిలిద్దామని అన్నారు. యుగగళం పాదయాత్రకు జగన్ ఎన్నిఅడ్డంకులు సృష్టించినా లోకేష్ 1800 కిమ.ఈ విజయవంతంగా పూర్తిచేశారన్నారు.. దీనికి కారణం దళిత యువతే అన్నారు. జాతిలో ఎవరికి అన్యాయం జరిగినా జాతి అంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. కానీ సాటి వ్యక్తికి అన్యాయం జరిగిగే దళిత సంఘాలు, మేధావులు నోరుమెదపకపోవటం బాధాకరమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను జగన్ నిర్వీర్యం చేశారని అన్నారు. నాలుగేళ్లపై దళితులపై జరిగిన దమనకాండ గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు దళిత యువకుడికి శిరోముండనం చేశారని విమర్శించారు. మాస్క్‌లు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ని పిచ్చోడిని చేసి హతమార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ వీటిపై తెదేపా నేతలు తప్పా ఎవరైనా మాట్లాడారా? అని అన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయం మంత్రులకు కన్పించటం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏమైనా జగన్ జాగీరా? అని ప్రశ్నించారు. వైకాపా పాలన పట్ల అన్నివర్గాల్లో వ్యతిరేకత ఉందన్నారు. వైకాపాను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని మాలపల్లెలన్నీ తిరిగి మన జాతిని చైతన్యం చేయాలన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, జగన్ అధికారం చేపట్టిన తర్వాత అనిన కులాలు దగాపడ్డాయన్నారు. అందులో మాలలు ఎక్కువగా దగాపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో 80లక్షలమంది దళిత ఓటర్లు ఉన్నారని, దళితుల్లో మాలలు 58శాతం ఉన్నారని తెలిపారు. దళితుల్లో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీగా మాల సామాజిక వర్గం ఉందన్నారు.14శాతం ఎస్సీ రిజర్వేషన్లను 15శాతంకు పెంచిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. జగన్‌రెడ్డి దళిత అధికారుల భుజాలపై తుపాకీలు పెట్టి రాజకీయ ప్రత్యర్థులను అణచివేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, ఎమె ్మల్యే డోల బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంట్ పార్టీ అధ క్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, కొండ్రు మురళీ,పీతల సుజాత, పరసా రత్నం,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి గంటి హరీష్ బాలయోగి, సంతనూతలపాడు తెదేపా ఇన్‌చార్జి విజయ్‌కుమార్, పూతలపట్టు ఇన్‌చార్జి కలికిరి మురళీమోహన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, పార్టీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్, పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతంగాని నరసింహప్రసాద్, జడ్పీమాజీ చైర్మన్ జయరాజ్, క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున మాలలు, పార్టీనేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

**28-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర

దశమి రా.10-44; చిత్త మ.12-20

వర్జ్యం సా.06-06 ల 07-45

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# ఎమ్మెల్యే ఈటలకు కేంద్ర వై కేటగిరీ భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్27:** హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజెపి నేత ఈటల రాజేందర్‌కు కేంద్ర భద్రత కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు కేంద్ర హోం శాఖ వై కేటగిరీ భద్రతను కల్పించనున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనలు కేంద్రానికి చేరాయని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈటల రాజేందర్ హత్యకు కుట్ర జరుగుతోందని ఆయన భార్య జమున మంగళవారం సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ.20 కోట్లు ఇచ్చి ఈటలను చంపిస్తానంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నట్లు తెలిసిందని ఆమె మీడియాకు వెల్లడించారు.

# కావలి ఉద్రిక్తం

≫ జిల్లాలో తీవ్రసంచలనం సృష్టించిన ఈ దాడుల వివరాలు ఇలా ఉన్నాయి. కావలి మున్సిపాలిటి పరిధిలోని వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపులు అమ్మకాలకు అభ్యంతరాలు చెప్పిన టిడిపి అనుయాయులపై వైసిపి నేతలు కళ్లల్లో కారంకొట్టి కత్తులు, రాడ్లు, సుత్తులతో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఎక్కువ మందికి తలకాయలు పగిలాయి. బాధితుల కథనం మేరకు అధికారపార్టీకి చెందిన మాతిన నాగరాజు, ఆయన కుమారుడు మల్లికార్జున్ ప్రతి నిత్యం అర్ధరాత్రి వరకు వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపులు నిర్వహించడంతో ఈ ప్రాంతంలో ప్రశాంతత కరువైందన్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు వెంగయ్యగారిపాలెంలో రాములోరి తిరునాళ్ల జరిగింది. తిరునాళ్లలో మద్యం అమ్మకాలు చేస్తామని, ఆలయానికి డబ్బులు ఇస్తామని అధికారపార్టీకి చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకులు చెప్పడం, టిడిపి అనుయాయులు అందుకు ఒప్పుకోకపోవడం జరిగింది. దీంతో బెల్ట్‌షాపు నిర్వాహకులు మండిపడుతూ దాడులకు పథకం పన్నారు. సోమవారం రాత్రి పోలేరమ్మ అరుగువద్దకు టిడిపి అనుయాయులను పిలిపించారు. దీంతో మాతిన పెద్దవెంకయ్య, జంపాని ముసలయ్య, మాతిన సుజాత, జంపాని అరుణ మరికొంతమంది పోలేరమ్మ అరుగువద్దకు వెళ్లారు. పథకం ప్రకారం మాతిన నాగరాజు తదితరులు టిడిపి అనుయాయులపై ఉన్నపళంగా కళ్లల్లో కారంచల్లారు. ఈ ఆకస్మిక పరిణామానికి టిడిపి అనుయాయులు ఖంగుతిన్నారు. వైసిపికి చెందిన మాతిన నాగరాజు ఆయన కుమారుడు మల్లికార్జున్, శీనయ్య, శ్రీహరి, రామసుబ్బయ్య తదితరులు రాడ్లు, సుత్తులు, కత్తులతో దాడులు చేసినట్లు బాధితులు తెలిపారు. గాయపడ్డవారం దరిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ జంపాని ముసలయ్య, మాతిన సుజాతలను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఈ దాడుల్లో వైసిపికి చెందిన నాగరాజు, శీనయ్య, రామసుబ్బయ్యలు కూడా గాయపడ్డారు. అయితే వారే తప్పుడు కేసులు పెట్టేందుకు వారికి వారే గాయపర్చుకున్నారని టిడిపి అనుయాయులు ఆరోపించారు. కావలి ఏరియా వైద్యశాలలో గాయపడ్డ వారిని కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో హుటాహుటిన కావలి ఏరియా వైద్యశాలు వెళ్లారు. ఒక్కసారిగా ఇంతమంది తీవ్రంగా గాయపడడంతో మాలేపాటి స్పందించారు. బాధితులకు అండగా ఉంటూ మెరుగైన వైద్యసహాయాన్ని అందించారు. ఈ దాడుల సంఘటనకు కావలి ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు శుభ యోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు.

**తుల:** ప్రయత్నాలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** వృత్తి వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు యథాతథం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




# ఐసిసి వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల!

**దుబాయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ప్రపంచకప్ వన్డే షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. అక్టోబరు ఐదవ తేదీనుంచి 19వరకూ ఈ మ్యాచ్‌లు జరగుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో భారత్ తన తొలిమ్యాచ్ ఆడుతుంది. దేశంలోని పది స్టేడియాల్లో ఈమ్యాచ్‌లు జరుగుతాయి.
మొత్తం 46 రోజులుపాటు మెగా టోర్నీ క్రికెట్ ఫ్యాన్స్‌కు మజా ఇస్తుంది. టోర్నీ మొత్తంభారత్‌లోనే జరుగుతుంది. ప్రపంచకప్‌కు తొలిసారి భారత్ పూర్తిస్థాయిలో ఆతిథ్యం ఇస్తోంది. వరల్డ్‌కప్ షెడ్యూలును బిసిసిఐ తొలుత ఐసిసితో పంచుకుంది. తర్వాత మిగిలిన దేశాలకు పంపించి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాక ప్రపంచకప్ ఫైనల్ షెడ్యూలును ఐసిసి ప్రకటించింది.ఇ మొత్తం పదిజట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 8జట్లు నేరుగా అర్హత సాధించాయి. ప్రస్తుతం జింబాబ్వే వేదికగాజరుగుతున్న క్వాలిఫయర్స్ లో తొలిరెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఐసిసి విడుదలచేసిన షెడ్యూలుప్రకారం వన్డే వరల్డ్‌కప్ 2019ఫైనల్‌లో ఆడినజట్లమధ్య మ్యాచ్‌తో అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంది.
అక్టోబరు ఐదున డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్ రన్నరప్ జట్టు న్యూజిలాండ్ ఈమ్యాచ్‌లో ఆడతాయి. ఈమ్యాచ్తోపాటు నవంబరు 19న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కు కూడా అహ్మదాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. సెమిఫైనల్ మ్యాచ్‌లు ముంబై కోల్‌కత్తా వేదికగాజరుగుతాయి.
టోర్నీ మొత్తంరౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఉంటుంది. ఒకజట్టు మిగతా తొమ్మిది టీమ్‌లతో లీగ్‌దశలో తలపడుతుంది.లీగ్‌దశ మ ఉగిసేసరికి టాప్ ఫోర్‌లోనిఇచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌దశలో చివరిమ్యాచ్‌నవంబరు 12న ఇంగ్లండ్, పాకిస్థాన్‌జట్లమధ్య ఉంటుంది. ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్లకు హైదరాబాద్ ఉప్పల్‌స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా తొలిమ్యాచ్ ద్వారా భారత జట్టు కప్ వేటను ప్రారంభించనుది. చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో అక్టోబరు 15న టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగానే ఈమ్యాచ్‌జరుగుతుంది.




## స్పెషల్ ఒలింపిక్స్‌లో భారత్‌కు 202 పతకాలు

**బెర్లిన్:** స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్‌గేమ్స్‌లో భారత్‌జట్టు ఏకంగా 202 పతకాలతో ముగించింది. వీటిలో 76 స్వర్ణపతకాలు, 75 రజత పతకాలు, 51 కాంస్యపతకాలున్నాయి. బుద్దిమాంద్యంతోబాధపడుతున్నవారిని ప్రోత్సహించేందుకు స్పెషల్ ఒలింపిక్స్ పేరిట క్రీడలు నిర్వహిస్తారు. ఓవరాల్‌గా భారత్ నుంచి 198 మంది క్రీడాకారులు బరిలోకి దిగారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి గుజ్జల అలివేలమ్మ, మహిళల టేబుల్‌టెన్నిస్ డి3 కేటగిరీ సింగిలన్సలోను, డి02 డబుల్స్‌లో స్వర్ణపతకాలుసాధించింది. బ్యాడ్మింటన్ సింగిల్స్ డబ్ల్యు-7కేగిరీలో దూదేకుల షమీలా కాంస్యపతకం సాధించింది.

## ధోనీని కలవడమే నాకు మధురక్షణాలు: యశస్విజైస్వాల్

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీకి ఉన్న క్రేజ్ ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. కుదిరితే జీవితంలో ఆతడితో ఒక్కసారయినా ఫోటో దిగాలని ఎంతోమంది అభిమానులు కోరుకుంటారు. అభిమానులేకాకుండా చాలామంది యువక్రికెటర్లుకూడా ఇలాగే అనుకుంటారని అన్నాడు. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున యశస్విజైస్వాల్‌కూడా ఈ కోవకే చెందుతాడు. ధోనీని తొలిసారి కలిసినపుడు ప్రత్యేక అనుభూతిని పొందానని, ఆయనను కలవడం తన జీవితంలో ఒక మధుర క్షణమని యశస్విజైస్వాల్ అన్నారు. ధోనీని కలవడం నాజీవితంలో ఒక గొప్ప మధురక్షణమని ఆయనను అంత దగ్గరనుంచి చూడటం అదే తొలిసారి అన్నాడు. క్రికెట్ షాట్లు ఆడుతూనే ఉండాలని,మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పాడని, మనపై మనకు నమ్మకం ఉండాలన్నాడు. ఇవిసాధారణ విషయాలే అయితే నిజజీవితంలో అమలుచేయడం చాలా కష్టం. చాలా ఓపిక కావాలి. ఏంచేయాలో దానిగురించి మాత్రమే ఆలోచిస్తానని ఇతర విషయాలగురించి పెద్దగా ఆలోచించనని అన్నాడు.

# భారత్ ఆడే వన్డేమ్యాచ్‌లు ఇవే!



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్ అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ భారత్ వేదికగాజరగనున్న వన్డే వరల్డ్‌కప్‌షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. ఈమేరకు అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ మెగా టోర్నీ జరగనుంది. పదిజట్లు పాల్గొనే ఈ టోర్నీలో ఒక్కోజట్టు తొమ్మిది టీమ్‌లతో తలపడుతుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా ప్రపంచకప్ వేటనుప్రారంభించనుంది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియం వేదికగా మ్యాచ్ జరగనుంది. ఇక భారత్ చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో మ్యాచ్ అక్టోబరు 15న జరుగుతుంది. భారత్ ఆడే అన్ని మ్యాచ్లఉ మధ్యాహ్నం రెండు గంటలకుప్రారంభం అవుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చేపాక్ స్టేడియంలోను11న ఆఫ్ఘనిస్థాన్‌తో ఢిల్లీ అరుణ్‌జైట్లీ స్టేడియంలోను, 15న భారత్ పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోను జరుగుతుంది. ఇక 19న బంగ్లాదేశ్‌తో పూణెలోను, 22న న్యూజిలాండ్‌తో ధర్మశాలతోను, 29న ఇంగ్లండ్‌తో లక్నోలోని ఏకనా క్రికెట్‌స్టేడియంలోను, నవంబరు2న క్వాలిఫయర్2 జట్టుతో ముంబయి వాంఖడే స్టేడియంలోను జరుగుతాయి. నవంబరు ఐదున భారత్ దక్షిణాఫ్రికాతో కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌లో మ్యాచ్ ఆడుతుంది. అలాగే క్వాలిఫయర్‌వన్ టీమ్‌తో చిన్నస్వామిస్టేడియం బెంగళూరులోను జరుగుతుందని బిసిసిఐ వెల్లడించింది.

## పాక్ కెప్టెన్ పుట్టినరోజునే భారత్‌పాక్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో భారత్ ఆడే మ్యాచ్‌కు ఒక ప్రత్యేకత కూడా ఉంది. అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో దాయాదిని ఢీకొట్టేందకు టీమిండియా సిద్ధం అవుతోంది. అక్టోబరు 15వ తేదీ ఈమ్యాచ్‌జరుగుతుంది. అదేరోజు పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు. ఆరోజుజరిగే మ్యాచ్ ఎలాగైనా గెలిచి తమ కెప్టెన్‌కు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలని పాకిస్థాన్ టీమ్ మొత్తం భావిస్తుందనడంలో సందేహంలేదు. దానికితోడు మోడీ స్టేడియం ఎక్కువగా బ్యాటర్లకు పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. పాక్‌పేస్ బ్యాటర్‌గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. షాహీన్ ఆఫ్రిది, నసీమ్‌షా, హారీస్ రవూఫ్ వంటి పేసర్లతో పాక్‌బౌలింగ్‌యూనిట్ బలంగా ఉంది. అహ్మదాబాద్‌లో ఎదుర్కొనడం అంత సులువేమీ కాదు. అహ్మదాబాద్‌లో పాక్‌రికార్డుకూడా మెరుగ్గా ఉంది. ఇక్కడ పాక్‌జట్టు కేవలం ఒకే ఒక్కమ్యాచ్ ఆడింది. 2005 ఏప్రిల్ 12న ఈ మ్యాచ్లఓభారత జట్టు భారీ స్కోరుచేసినా గెలవలేకపోయింది. ఈమ్యాచ్‌ను 48ఓవర్లకు కుదిస్తే భారత్‌తొలుత బ్యాటింగ్ చేసింది. సచిన్ టెండూల్కర్ 123పరుగులుచేసాడు. దీనితో భారత్ జట్టు 315 పరుగులు చేసింది. అయితే పాక్‌జట్టులో టాపార్డర్‌తోపాటు కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్ అద్భుతంగా రాణించాడు. అందరూ సమిష్టిగా బ్యాటింగ్‌చేయడంతో ఈ మ్యాచ్‌పాక్ మూడు వికెట్ల తేడాతో గెలిచింది.

# క్వాలిఫయర్ మ్యాచ్‌లకే ఉప్పల్ పరిమితం!

## టీమిండియా మ్యాచ్‌లేకపోవడంపై ఫ్యాన్స్ ఆగ్రహం




**హైదరాబాద్:** ఐసిసివన్డే వరల్డ్‌కప్ పోటీలు పది స్టేడియంలు ఎంపిక చేసినా హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్‌ను కూడా ఆడించకపోవడంపై స్థానిక ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. హైదరాబాద్ మినహాయించి దేశంలోని అన్ని స్టేడియాల్లో టీమిండియా మ్యాచ్లకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ ఉప్పల్‌స్టేడియాన్ని మాత్రం విస్మరించిందిజ. మొత్తం పది స్టేడియాలు ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. అహ్మదాబాద్, ధర్మశాల, ఢిల్లీ, చెన్నై, లక్నో, పూణె, బెంగళూరు, ముంబయి, కోల్‌కత్తాలుంటే వీటిలో హైదరాబాద్‌మినహా ప్రతిస్టేడియంలో టీమిండియా మ్యాచ్ ఉంది. ఒక్కోస్టేడియంలో నాలుగుమ్యాచ్‌లు జరగుతాయి. కొన్నింటిలో అంతకంటే ఎక్కువే జరగనున్నాయి. హైదరాబాద్‌లోమాత్రంమూడు మ్యాచ్లఏ నిర్వహిస్తారు. అవికూడా క్వాలిఫయర్స్ టీమ్‌తోనే. అక్టోబరు ఐదునుంచి 19వరకూ టోర్నీ జరుగుతున్నది. హైదరాబాద్‌లో అక్టోబరు ఆరున పాకిస్థాన్‌టీమ్ క్వాలిఫయర్‌వన్‌తో తలపుడుతుంది. 12న పాకిస్థాన్ క్వాలిఫయర్2తోను, తొమ్మిదిన న్యూజిలాండ్ జట్టు క్వాలిఫయర్‌వన్‌తోను జరుగుతాయి. ఉప్పల్‌స్టేడియంలోజరిగే మ్యాచ్‌లు కేవలం క్వాలిఫయర్ టీమ్స్‌వే. అనామక మ్యాచ్‌లన్నింటినీ ఉప్పల్‌కు తరలించి కీలకమ్యాచ్‌లు ఇతరస్టేడియంలో ఆడించడంపై బిసిసిఐపై హైదరాబాద్ ఫ్యాన్స్ ధ్వజమెత్తుతున్నారు. మొత్తం 45 లీగ్‌మ్యాచ్‌లు, రెండు సెమీఫైనల్, ఒక ఫైనల్‌మ్యాచ్ ఉంటే హైదరాబాద్‌కుకేవలం మూడు క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఇవ్వడంపై ఫ్యాన్స్ ఆగ్రహంతోఉన్నారు. టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఉప్పల్‌కు కేటాయించకపోవడంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అటు మొహాలిస్టేడియంలోమ్యాచ్‌లు లేకపోవడంపై పంజాబ్‌క్రీడామంత్రి గుర్మీత్‌సింగ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజకీయంగానే మొహాలిస్టేడియంను విస్మరించారని ఆయన ఆరోపించారు.


# స్వార్థ ప్రయోజనాల కోసమే హిండెన్‌బర్గ్ నివేదిక: అదానీ

**న్యూఢిల్లీ, జూన్ 27:** అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్ బర్గ్ ఐదు నెలల కిందట వెలువరించిన నివేదిక సంచలనం సృష్టించిన విషయం విదితమే. మోసపూరిత లావాదేవీలు, స్టాక్ ధరల తారుమారు వంటి అవకతవకలకు అదానీ గ్రూప్ సంస్థలు పాల్పడ్డాయంటూ అందులో ఆ సంస్థ ఆరోపించింది. దీంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అవ్వడమే కాకుండా రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ నివేదికపై గౌతమ్ అదానీ తాజాగా స్పందించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంస్థ ప్రతిష్టను దెబ్బ తీయడానికి తప్పుడు సమాచారాన్ని హిండెన్‌బర్గ్ నివేదించిందని దుయ్యబట్టారు. ఈ మేరకు వాటాదారులకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. 'దేశంలోనే అతిపెద్ద ఫాలో ఆన్ పబ్లిక్ (ఎఫ్‌పిఒ)కు వెళుతున్న వేళ అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ నివేదిక వెలువరించింది. సంస్థను అప్రతిష్ట పాల్జేసేందుకు తప్పుడు, చౌకబారు ఆరోపణలు చేసింది. ఈ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ధరలు ప్రభావితం అయ్యాయి. ఎఫ్‌పిఒను అర్థాంతరంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇన్వెస్టర్లకు సొమ్మును తిరిగిచ్చేశాం. షార్ట్ సెల్లర్ నివేదికతో కంపెనీ అనేక ప్రతికూల పరిణామాలూ ఎదుర్కోవాల్సి వచ్చింది' అని వార్షిక నివేదికలో అదానీ పేర్కొన్నారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం షార్ట్ సెల్లర్ చేసిన ఆరోపణలను కంపెనీ సమర్థంగా తిప్పికొట్టింది. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ కూడా గ్రూప్ కంపెనీలు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని తేల్చింది. కమిటీ సమర్పించిన నివేదిక ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడానికి దోహదపడింది. కంపెనీ వెల్లడించిన వివరాల్లోగానీ, నియంత్రణ పరమైన లోపాలు గానీ లేవని వెల్లడించిందని అదానీ పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో సెబి నివేదికను సమర్పించబోతోందని, ఈ విషయంలోనూ పూర్తి విశ్వాసంతో ఉన్నామని పేర్కొన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్ కంపెనీలు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న విషయం విదితమే. ఆతర్వాత కోలుకున్నప్పటికీ, మునుపటి మార్కెట్ విలువను ఇప్పటికీ అందుకోలేకపోయాయి. తాజాగా అదానీ గ్రూప్‌లో భారీగా పెట్టుబడులు పెట్టిన అమెరికాకు చెందిన సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి ఆ దేశ నియంత్రణ సంస్థలు సమాచారాన్ని కోరాయన్న వార్తలతో గత వారం అదానీ గ్రూప్ స్టాక్స్ మరోసారి నష్టాలు చవి చూశాయి.




# జులై 1న హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్ విలీనం

**న్యూఢిల్లీ, జూన్ 27:** ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మార్టిగేజ్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి తేదీ ఖరారైంది. జులై 1 నుంచి ఈ విలీనం అమల్లోకి రానుందని హెచ్‌డిఎఫ్‌సి చైర్మన్ దీపక్ పరేఖ్ తెలిపారు. జూన్ 30న ఇరు సంస్థల బోర్డులు సమావేశమై విలీనానికి ఆమోదం తెలపనున్నట్లు పరేఖ్ తెలిపారు. అలాగే హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ డీలిస్టింగ్ ప్రక్రియ జులై 13 నుంచి ప్రారంభమవుతుందని హెచ్‌డిఎఫ్‌సి వైస్ చైర్మన్, సిఇఒ కెకె మిస్త్రీ విలేకరులకు వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి గతేడాది ఏప్రిల్ 4న బీజం పడింది. తర్వాత ఈ విలీనానికి సెబి, సిసిఐ, ఆర్‌బిఐ సహా ఇతర నియంత్రణ సంస్థలు ఆమోదం తెలిపాయి. కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద విలీనం అయిన దీని విలువ 40 బిలియన్ డాలర్లు. విలీన అనంతరం ఇరు సంస్థల ఆస్తుల విలువ రూ.18 లక్షల కోట్లకు చేరనుంది. విలీనం అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సికి 41 శాతం వాటా ఉంటుంది. హెచ్‌డి ఎఫ్‌సికి చెందిన ప్రతి 25 షేర్లకు గానూ హెచ్‌డి ఎఫ్‌సి షేర్‌హోల్డర్లకు 42 షేర్లు చొప్పున లభిస్తాయి. విలీన సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుగా కొనసాగుతుంది.




# యాక్సిస్ నుంచి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్

**ముంబై, జూన్ 27:** యాక్సిస్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇది జూన్ 27న ప్రారంభమై జులై 11తో ముగుస్తుంది. కనీసం రూ.5వేలు నుంచి ఇందులో ఇన్వెస్ట్ చేయొచ్చని సంస్థ సిఇఒ బి.గోప్‌కుమార్ తెలిపారు. నిఫ్టీ ఐటి టిఆర్‌ఐ దీనికి ప్రామాణికంగా ఉంటుందని వివరించారు. ఈ ఫండ్ ద్వారా సేకరించే నిధులను ఐటి సూచీలోని స్టాక్స్‌లో దాదాపు అదే నిష్పత్తి కింద ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు. తదనుగుణంగా ఇందులో సిప్, ఎస్‌టిపి, ఏక మొత్తంగా ఇన్వెస్ట్ చేయొచ్చని చెప్పారు. అన్ని వ్యాపారాల్లోనూ టెక్నాలజీ కీలకంగా మారుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఐటి రంగానికి మరింత డిమాండ్ ఉండగలదని, తదనుగుణంగా మరింత మెరుగైన రాబడులు అందుకోవడానికి ఆస్కారం ఉందని గోప్‌కుమార్ తెలిపారు.




# చిన్న సంస్థల కోసం వినూత్న బీమా పథకాలు

**ముంబై, జూన్ 27:** జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ లాంబార్డ్ తాజాగా చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఇ) కోసం మూడు వినూత్న బీమా పథకాలను ప్రవేశపెట్టింది. ఎంఎస్‌ఎంఇ సురక్షా కవచ్ పాలసీ, ప్రాపర్టీ ఆల్ రిస్క్ (పిఎఆర్) పాలసీ, ఐ-సెలెక్ట్ లయబిలిటీ పాలసీ వీటిలో ఉన్నాయి. అంత ర్జాతీయ ఎంఎస్‌ఎంఇ దినోత్సవం సందర్భంగా వీటిని ప్రవేశ పెట్టినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ మంత్రి తెలిపారు. సురక్షా కవచ్ పాలసీ, విపత్తుల నుంచి వాటిల్లే ఆస్తి నష్టాన్ని భర్తీ చేస్తుందని, ప్రమాదాల వల్ల జరిగే ఆస్తి నష్టాల కోసం పిఎఆర్ కవరేజీ ఉపయోగపడు తుందని వివరించారు. ఆభరణాల వంటి విలువైన వాటికి ఐ-సెలెక్ట్ లయబిలిటీతో అదనపు కవరేజీ పొందవచ్చని పేర్కొన్నారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరి వరకు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంకు స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. హెచ్‌డిఎఫ్‌సి విలీనం జులై 1 నుంచి అమల్లోకి వస్తుందన్న ప్రకటన దీనికి కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 446.03 పాయింట్లు పుంజుకొని 63,416.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 126.20 పాయింట్లు పెరిగి 18,817.40 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

# టాటా టెక్నాలజీస్ ఐపిఒకు లైన్ క్లియర్..

**ముంబై, జూన్ 27:** దాదాపు 20యేళ్ల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లోకి టాటా గ్రూప్ తన కంపెనీని ఐపిఒ ఫ్లోటింగ్ కోసం తీసుకొస్తోంది. దీంతో ఈ కంపెనీ షేర్ల కోసం అనేక మంది ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆమోదం తెలపడంతో ఇన్వెస్టర్ల ఎదురుచూపులకు బ్రేక్ పడింది. రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి వస్తున్న మొదటి పబ్లిక్ ఇష్యూ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లుగా ఉన్న టాటా మోటార్స్ తన 81.13 మిలియన్ షేర్లను, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ తన 9.72 మిలియన్ల షేర్లతో పాటు టాటా కేపిటల్‌కు చెందిన 4.86 మిలియన్ల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐపిఒ ద్వారా మొత్తం 95.71 మిలియన్ షేర్ల విక్రయం ఒఎఫ్ఎస్ రూపంలో జరుగుతోంది. ఇందులో మెజారిటీ వాటా అంటే 74.69 శాతాన్ని టాటా మోటార్స్ హోల్డ్ చేస్తోంది. ఈ ఐపిఒకు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో సెబి మరో రెండు కంపెనీల ఐపిఒలకు కూడా ఆమోదం తెలిపింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ లిమిటెడ్ కూడా తమ ఐపిఒలను మార్కెట్లోకి ప్రవేశపెట్టడానికి అనుమతి లభించింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ మార్చిలో సెబీకి డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను రీఫైల్ చేసింది. ఈ క్రమంలో తన ఐపిఒ నిధుల సమీకరణ లక్ష్యాన్ని రూ.1,600 కోట్ల నుంచి రూ.1,200 కోట్లకు తగ్గించింది. ఇందులో రూ.750 కోట్ల తాజా ఇష్యూ ఉంటుండగా, 450 కోట్ల రూపాయలు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుందని వెల్లడించింది.




# అధిక పెన్షన్ దరఖాస్తుకు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 27:** అధిక పెన్షన్ ఎంచుకునేందుకు దరఖాస్తు గడువును రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ మరోసారి పొడిగించింది. గతంలో మే 3 నుంచి జూన్ 26 వరకు సమయం ఇవ్వగా, ఇప్పుడు జులై 11 వరకు అవకాశం కల్పించింది. ఇలా జరగడం ఇది రెండోసారి కావడంతో, మరో దఫా పొడిగింపు ఉండకపోవచ్చని భావిస్తున్నారు. అర్హులైన పింఛన్ దారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని పరిష్కరించుకునేందుకు 15 రోజుల పాటు చివరి అవకాశం ఇస్తున్నట్లు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్‌గా నిర్ణయించింది. కెవైసి అప్‌డేషన్‌లో సమస్య కారణంగా ఆప్షన్-జాయింట్ ఆప్షన్ ధృవీకరణలో ఇబ్బంది తలెత్తితే ఏమి చేయాలో ఇపిఎఫ్ఒ సంస్థ వెల్లడించింది. అర్హతగల బాధిత పెన్షనర్ పరిష్కారం కోసం వెంటనే ఇపిఎఫ్ఐజిఎంలో ఫిర్యాదు చేయవచ్చుని తెలిపింది. అనంతరం కంప్లైంట్‌కు సంబంధించి రికార్డు నమోదవుతుందని ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.